UNIVERSAL LIBRARY

OU_206272

UNIVERSAL LIBRARY

OUP—23—4-4-69—5,000.

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T81 R14V   Accession No. P. G. T1332

Author రఘునాథభూపాల.

Title వాల్మీకి చరిత్రము. 1940.

This book should be returned on or before the date last marked below.

వాల్మీకిచరిత్రము

రఘునాథ భూపాలుఁడు.

ంధ్రవిజ్ఞానసమితి. నెం 3 రు.

వాల్మీకిచరిత్రము

రఘునాధభూపాల

ప్రణీతము.

ప్రకాశకులు :

ఆంధ్రవిజ్ఞానసమితి,

విజయనగరము.

ద్వితీయముద్రణము.
వెల రు. 0-12-0.

రావుసాహేబు, వేపకొమ్మ గురువేంకటసుబ్బయ్యగారు,
బి. ఇ., ఎం. వి. ఎ,

అధ్యక్షులు:—ఆంధ్రవిజ్ఞానసమితి,
విజయనగరము.

కాకినాడముద్రాక్షరశాల,
కాకినాడ.

విజ్ఞప్తి.

కం. చెప్పవలెఁ గప్పురంబులు
కుప్పలుగాఁ బోసినట్లు కుంకుమపై పై
గుప్పినక్రియ విరిపొట్లము
విప్పినగతి ఘుమ్ముమనం గవిత్వము సభలన్.

కం. చెవులకుఁ జవులై చల్లఁగ
గవులకుఁ దవులై సమస్తకావ్యకళా బం
ధువులై రస సింధువులై
యవురా యని కవిత లవని నలరఁగవలదా !

రఘునాథభూపాలప్రణీతమగు నీ వాల్మీకి చరిత్రమును మా "ఆంధ్రవిజ్ఞానసమితి" తృతీయగ్రంథముగ నాంధ్రలోకమునకు సమర్పించుచున్నారము.

భారతభూభాగమున శ్రీమద్రామాయణమును, తత్కథానాయకుఁడగు శ్రీరామచంద్రమూర్తిని, తన్మహాకావ్యకృతికర్తయగు నాదికవి వాల్మీకిమహామునిని యెఱుంగని వారుండరనియే చెప్పవచ్చును. శ్రీరఘునాథుని పావనచరిత్రము నమరభాషయందు రచియించి, తానుతరించి, భారతీయులను తరింపజేయుచున్న యాదికవి వాల్మీకిమహామునిదివ్యచారిత్రము నాంధ్రభాషయందు హృద్యపద్యప్రబంధముగ రచియించిన తంజావూరి రఘునాథ

భూపాలుడాంధ్రకవితాప్రపంచమున తరించి, మించుటయేగాక, దక్షిణాంధ్రవాఙ్మయము నుజ్జీవింపజేసి, రాజకవియై, కవిరాజై చెన్నొందెను. P. G.

ఈ రఘునాథభూపాలునిగూర్చియు, యీతని కవితా వైదుష్యమునుగూర్చియు పీఠికయందు విపులముగ వివరింపఁబడుటచే, నిచ్చట ముచ్చటించుట పునరుక్తియగును.

ఈ గ్రంథరాజమునకు, అశ్రుతపూర్వములును అభినవకవిజనహర్షప్రదములునగు విషయములనేర్చికూర్చి పీఠికను వ్రాసి యిచ్చిన నిడుదవోలు వేంకటరావు బి. ఏ. గారికి మా కృతజ్ఞతా వందనకుసుమసముచ్చయము నర్పించుచున్నారము.

ఆంధ్రవిజ్ఞానసమితి,
విజయనగరం.
28-6-40.

ఇట్లు,
వేపకొమ్మ గురువేంకటసుబ్బయ్య,
అధ్యక్షులు.

ఉపోద్ఘాతము.

ఈవాల్మీకిచరిత్రమను రసవత్ప్రబంధము తంజాపురాంధ్రవాఙ్మయమునకుఁ జెందినది. తంజాపురాంధ్రవాఙ్మయ మనఁగనే తెలుఁగువారికి విజయవిలాసకృతి, కృతికర్త చేమకూర వేంకటకవి, కృతిభర్త రఘునాథనాయకుఁడు దలఁపునకు వత్తురు. మెలిమి తెలుఁగుపలుకుబడిని వన్నెమీఱు విజయవిలాసమునుం బోని రసవత్ప్రబంధములే గాక, యాంధ్రవాఙ్మయమునకుఁ బ్రత్యేకవ్యక్తిత్వము నొసఁగూర్చిన ద్విపదలు- యక్షగాననాటకములు- గేయరచనములు- పదకవితలు- మున్నగు జాతీయవాఙ్మయశాఖ లపారముగ విలసిల్లిన తంజాపురాంధ్రవాఙ్మయ ముపలబ్ధమగునంతదనుక నాంధ్రు లెఱింగినచోఁ బ్రమోదాశ్చర్యమనస్కులు గాకమానరు. సాహితీవిషయముననే గాక చారిత్రకముగ, తంజపురాంధ్రవాఙ్మయ మధునాతనాంధ్రవాఙ్మయమున ముఖ్యఘట్టము- దక్షిణాంధ్రసారస్వతచరిత్రమునఁ దొలియధ్యాయము.

పదునాఱవశతాబ్దమధ్యమున విజయనగరసామ్రాజ్యవిచ్ఛిత్త్యనంతరమునఁజిరకాలమునుండి దాక్షిణాత్య రాజ్యములని పేరెన్నికఁగన్న పాండ్యచోళరాజ్యము లాంధ్రవాఙ్మయమునకుఁ బట్టుఁగొమ్మ లయినవి. అంధ్రసాహిత్యాభివృద్ధి కనుకూలము

లగుపరిస్థితు లేర్పడినకతన- తంజావూరు- మధుర- పుదుక్కోట- సేలము- కార్వేటినగరము- మైసూరు మున్నగురాజాస్థానము లాంధ్రవాఙ్మయరంగము లైనవి. అందు తొలిరంగ మగుతంజావూరిను క్రీ. శ. 1535 మొదలు క్రీ. శ. 1673 వఱకుఁ బరిపాలించిన నాయకరాజులకాలమున నాంధ్రవాఙ్మయ మెంతయేని యభివృద్ధినందినది.

తంజావూరిను నాయకరాజ్యసంస్థాపకుఁడగుచినచెవ్వప్ప నాయఁకుఁడును, ఆవెనుక నాతని కొమరుఁడు, అచ్యుతప్ప నాయకుఁడును క్రీ. శ. 1614 వఱకుఁ బరిపాలించిరి. అచ్యుతప్ప నాయఁకునివెనుక రాజ్యమునకు వచ్చినవాఁడు తంజాపురాంధ్రనాయకరాజశిరోమణి రఘునాథుఁడు.

రఘునాథనాయకుఁడు (1614-1633)

దక్షిణహిందూదేశసారస్వతచరిత్రమున కృష్ణదేవరాయలవెనుక రఘునాథుఁడు మిక్కిలి ప్రసిద్ధుఁడు. కృష్ణదేవరాయలవలెఁ బరాక్రమశాలియై సంగీతసాహిత్యవిద్యావిశారదుఁడై కవిపండితపోషకుఁడై, కృతికర్తయై యాంధ్రులకుఁ జిరస్మరణీయుఁడైన నాయకరాజు- రాయలకు నల్లసాని పెద్దన మనుచరిత్రము-రఘునాథనాయకునికి వేంకటకవి విజయవిలాసము[1]- రాయలకు

1. విజయవిలాసమను నీసభాభవనము పేరును బట్టియు, రఘునాథరాయలు సేపాళచోళకులయుద్ధమున విజయములఁ గాంచుటచేతను 'చేమకూర వేంకటకవి భావస్ఫోరకముగఁ దనకావ్యమునకు విజయవిలాస మని పేరును బెట్టియుండును. ఈభవనము రఘునాథనాయకునిచే విజయచిహ్నముగఁ గట్టింపఁబడినది.

భువనవిజయసభారంగము- రఘునాథనాయకునికి విజయభవనసభారంగము- రాయలకు తిమ్మరుసుమంత్రి, రఘునాథనాయకునికి గోవిందదీక్షితుఁడు. ఇరువురు వైష్ణవమతప్రవిష్టులు- ఇరువురు నశ్వకళాకోవిదులు. ఇరువురు సంగీతవిద్యారసికులు[2] చూపినకొలఁది విల్లున్నయేని బోలికలు గలవు- ఒక్కొక్కపుడు కృష్ణదేవరాయలే రఘునాథనాయకుఁడై జన్మించెనా యనుసందియము పొడముచుండును. విజయనగరమున కృష్ణరాయలనాఁటి వైభవము తంజాపురమున రఘునాథనాయకుని కాలమునఁ గొంత పునరుద్ధరణముఁ జెందినది.

కృష్ణదేవరాయల కాలముకన్న రఘునాథనాయకుని కాలమునఁ గవయిత్రులు పెంపుఁజెందుట విశేషము- తంజాపురాంధ్రవాఙ్మయ చరిత్రమునఁ గవయిత్రులకు నున్నతస్థానము గలదు. రఘునాథరాయుని కాలమున రామభద్రాంబయు, మధురవాణియు నను నిరువురు కవయిత్రులే గాక సాహిత్యవిద్యావిశారదలు పెక్కురాస్థానమున నున్నట్లు తెలియుచున్నది. రఘునాథనాయకుఁడు సంస్కృతమునఁ గేవలకవియే గాక శాస్త్రజ్ఞుఁ

2. కృష్ణదేవరాయలు సాహిత్యవిద్యావిశారదుఁడగుటయే గాక సంగీతవిద్యాప్రియుఁడు. అభినవభరతాచార్యుఁడు; బండారు లక్ష్మీనారాయణ రాయలకుఁ గృతిగా "సంగీతసూర్యోదయము" అను నైదధ్యాయముల సంగీతశాస్త్రగ్రంథము రచియించినాఁడు- అందు రాయల కాలమున సంగీతశాస్త్రజ్ఞులు పెక్కురు పేర్కొనఁబడిరి. మధ్వయతి శ్రీకృష్ణాచార్యునియొద్ద రాయలు వీణావాదనము నేర్చెను. రఘునాథనాయకుఁడు ప్రవీణుఁడనుట సార్థకమే !

డగుపండితుఁడు. రామభద్రాంబ సంస్కృతమున రఘునాథాభ్యుదయమును పండ్రెండుసర్గల మహాకావ్యమును రచియించెను. మధురవాణి యనుకవయిత్రి రఘునాథనాయకుఁడు తెలుఁగున రచియించిన రామాయణమును సంస్కృతీకరించెను.[3] ఈమె తొలిపేరు శుకవాణి యనియు, నీమెకు మధురకవిత్వము వలన మధురవాణి యనుపేరు వచ్చెననియు నామె రామాయణమునఁ జెప్పుకొన్నది.

సంస్కృతమందు రఘునాథనాయకుఁ డపారపాండితీప్రకర్ష కలిగినవాఁడనుటకు, సాహిత్యరత్నాకరకృతికర్తయగు యజ్ఞనారాయణదీక్షితుఁ డీతనిశిష్యుఁ డగుటయే చాలును. సంగీతశాస్త్రమున నూతనదృక్పథమును గల్పించి రఘునాథనాయకుఁడు సంగీతసుధ యనియు భరతసుధ యనియు రెండు గ్రంథములు వ్రాసెను. ఇందు, తొలిదానియం దపూర్వగ్రంథము లుద్ధరింపఁబడినవి. రెండవది కానవచ్చుటలేదు. మహాభారతతాత్పర్యసంగ్రహ మను నింకొక సంస్కృతగ్రంథము నీతని రచనమే. పదవాక్యప్రమాణజ్ఞుఁడై, సర్వతోముఖయాజియైన గోవిందదీక్షితుఁడును నలంకారరత్నాకరము సాహిత్యరత్నాక

3. "తంజాపురాంధ్రనాయక రాజచరిత్రమున నిజములకు వ్యత్యస్తముగా రఘునాథరాయలు సంస్కృతమున రామాయణము రచింప మధురవాణి దానిని తెనుఁగునకుఁ బరివర్తన మొనర్చెనని చెప్పఁబడెను" అని యున్నది. చూ. పుట. 237. ఇది పొరపాటు. రఘునాథనాయకుఁడు తొలి తెలుఁగున రచియింప మధురవాణి యా వెనుక దానిని సంస్కృతీకరించెను.

రము, రఘునాథభూపాలీయము మొదలగు గ్రంథములు రచియించిన గోవిందదీక్షితుని కొమారుఁడు యజ్ఞనారాయణదీక్షితుఁడును, గోవిందదీక్షితుని రెండవకుమారుఁడు వేంకటమఖియు, కమలినీకలహంసనాటిక, రుక్మిణీపరిణయము, ఆనందరాఘవము, కావ్యదర్పణము, తంత్రశిఖామణి మున్నగు పదునాఱుగ్రంథములు రచియించిన రాజచూడామణియు, పారిజాతాపహరణ నాటకకర్త కుమారతాతాచార్యులును నీతని యాస్థానము నలంకరించిన సంస్కృతకవులు.

రఘునాథనాయకుఁ డాంధ్రమున రచియించిన గ్రంథములలోఁ గొన్ని వినఁబడుచున్నవి. కొన్ని కనఁబడుచున్నవి.

(1) పారిజాతాపహరణము. (2) గజేంద్రమోక్షణము. (3) రుక్మిణీకృష్ణవివాహయక్షగానము. (4) జానకీపరిణయము. (5) అచ్యుతాభ్యుదయము. ఇవి వినఁబడుచున్నవి.

(1) వాల్మీకిచరిత్రము. (2) సావిత్రి. (3) నలచరిత్రము. (4) రఘునాథరామాయణము. ఇవి కనఁబడుచున్నవి.

పారిజాతాపహరణప్రబంధమును యామద్వయమున నత్యాశువుగ రచియించినట్లు యజ్ఞనారాయణరాజచూడామణి దీక్షితులు చెప్పుచున్నారు. ఈరచనకు మెచ్చి రఘునాథనాయకుని కాతనితండ్రి కనకాభిషేక మొనరించినాఁడు. మనదురదృష్టమున నిది యలభ్యమగుచున్నది. అచ్యుతాభ్యుదయమునఁ దన తండ్రిచరిత్రమును రఘునాథుఁడు తెలిపియుండవచ్చును. తానీ

గ్రంథము రచియించినట్లు రఘునాథనాయకుఁ డతని రామాయణమునను, నలచరిత్రమునను గూడఁ జెప్పికొనినాఁడు. ఇదియు నలభ్యమే.

కనఁబడిన గ్రంథము లన్నియు ముద్రణభాగ్యము నందినవి. వాల్మీకిచరిత్రము, తొల్లి సరస్వతీపత్రికయందుఁ జాలభాగము నావెనుక చిత్రాడ యముద్రితాంధ్రగ్రంథసర్వస్వమున మిగిలినభాగమును ముద్రింపఁబడినది. ఇది మూఁడాశ్వాసముల ప్రబంధము. దీనినే సర్వాంగసుందరముగ నాంధ్రవిజ్ఞానసమితి వారు యిపుడు ముద్రింపించిరి. సావిత్రి, శృంగారసావిత్రి యను పేర శృంగారగ్రంథమాలలో ముద్రింపఁబడినది. ఇదియుఁబద్య కావ్యమే. నలచరిత్రము- చిత్రాడ శ్రీరామవిలాసగ్రంథమాలలో ముద్రితము. ఇది ద్విపదకావ్యము, ఏడాశ్వాసములు, ఎనిమిదవయాశ్వాసములోఁ గొంతభాగము గలదు. రామాయణ మిపుడాంధ్రసాహిత్యపరిషత్పత్రికలోఁ బ్రకటింపఁబడినది. ఇది పద్యకావ్యము. నాల్గవయాశ్వాసము కొంతభాగముమాత్రమే గలదు. ఉన్నంతవఱకీగ్రంథముద్రణమునకుఁ బరిషత్తువారు పూనుకొనుట మిక్కిలి శ్లాఘాపాత్రము. కప్పురములు కుప్పలుగాఁ బోసినట్లు, కుంకుమ పైపై గుప్పినగతి విరిపొట్లము విప్పినరీతి కవితఁజెప్పిన యీకవిరాజు కవితావైశద్యమును వేఱొకచో వివరించినాఁడను. రఘునాథునియాస్థానమున నున్న తెలుఁగుకవులలోఁ దొలివాఁడు.

—: చేమకూర వేంకటరాజకవి :—

వేంకటరాజకవి కృతులు రెండు, విజయవిలాసము-సారంగధరచరిత్రము-తెలుఁగుపలుకుల యొడికమును, ప్రతిపద్యచమత్కృతియుఁ దెలుపు విజయవిలాసము నెఱుఁగనివా రుండరు- ఇందలి జాతీయములకు నిప్పటికిఁ బుస్తకసహాయము క్కఱ లేకుండ నర్థస్వారస్యమునుఁ దెలుపఁగలవారు పల్లెలలో నచ్చటచ్చటఁ గలరు-దీనికి క్రీ. శ 1831 వ సంవత్సరమున నాంధ్రభాషోద్ధారకులు బ్రౌనుదొరవారు బ్రహ్మశ్రీ జూలూరు అప్పయపండితులచే టీక వ్రాయించినారు.[4] కృతిరచనాకాలము క్రీ. శ. 1615-1620 ప్రాంతమధ్యము కావచ్చును.

—: కృష్ణాధ్వరి :—

ఈతఁడు నైషధపారిజాతీయమను శ్లేషప్రబంధమును రచియించి రఘునాథునకుఁ గృతిగా నొసంగినాఁడు. ఇదియైదాశ్వాసములకావ్యము. రఘునాథనాయకుఁ డీకృతికి[5] ముందు, పెక్కుకృతు లందినట్లు కృష్ణాధ్వరి యిట్లు తెలుపుచున్నాఁడు.

---

4. దీనికి తరువాత వేదము వేంకటరాయ శాస్త్రివారును నాంధ్రవిశారద తాపి ధర్మారావునాయఁడుగారు వ్యాఖ్యలు వ్రాసియాంధ్రుల కృతజ్ఞతకుఁ బాత్రులైనారు.

5. తంజాపురాంధ్రనాయక రాజచరిత్రమున పుట 287 లో కృష్ణయజ్వకూడా తెనుఁగున శృంగారనైషధపారిజాత మనుద్వ్యర్థి కావ్యము రచియించెను. అని వ్రాయఁబడియున్నది. గ్రంథ నామమునందెక్కడను ముందు శృంగారపదము గన్పట్టుటలేదు. ఇది శ్లేష కావ్యము, ద్వ్యర్థి కావ్యము గాదు-దాని గద్య యిది-"ఇది శ్రీమద్రఘునాథపాలనానుభవనిష్ణాత కృష్ణాధ్వరివిరచితంబైన నైషధపారిజాతీయం బనుపుణ్యశ్లేషప్రబంధమునందు...ఆశ్వాసము"

సీ. నవరస శ్రీరఘునాథభూపాలీయ
నామభామాభీష్ట నాయకుండు
పారిజాతకథావతారికాహృదయ
కావ్యస్వయంవర వరవల్లభుండు
కల్యాణకౌముదీ కందర్పనాటక
కన్యోద్వహాన బద్ధకంకణుండు
యమరుకాహంకార! హారభంగిక
శృంగారసంజీవినీ కాముకుండు
తాళచింతామణీ వధూతల్పగుండు
మంచి జామాత రఘునాథ మనుజనేత
తెలియ నైషధ పారిజాతీయకృతియు
నేవురక్కల చెల్లెలై హెచ్చుననుచు

—: కవి చౌడప్ప :—

ఆంధ్రవాఙ్మయమున హాస్యరసము వెల్వరించిన కవి చౌడప్ప. రఘునాథనాయకుని యాస్థానమున నున్నట్లీక్రింది పద్యమువలనఁ దెలియుచున్నది.

క. నేరుతునని మాటాడఁగ
వారిజభవునంత వానివశమా! తంజా
వూరిరఘునాథరాయని
గా రెఱుఁగఁగఁ గుందవరపు కవిచౌడప్పా!

ఈతఁడు తెలుఁగుదేశమం దంతట ప్రఖ్యాతిఁ జెందిన చొడప్ప శతకమే గాక, చోడప్పసీసములను పేర ముప్పదిసీసములలోఁ జిన్న తెలుఁగు నిఘంటువును రచించినవాఁడు. ఈతఁడు కకుత్స్థవిజయమును రచించిన మట్ల అనంతరాజాస్థానమున నున్నవాఁ డగుటచేతను, అనంతరాజును, రఘునాథనాయకుఁడును సమకాలికు లగుటచే నీతఁడు రఘునాథరాయని యాస్థానములో నుండుట సమంజసముగనే యున్నది.

ఆంధ్రవాఙ్మయమునఁ గవిరాజశిఖామణి నన్నిచోడదేవుండును, సాహితీసమరాంగ సార్వభౌముఁడు శ్రీకృష్ణదేవరాయలును, సంగీతసాహిత్య విద్యారసజ్ఞుఁడు రఘునాథనాయకుఁడును రాజకవిత్రయముగాఁ గీర్తింపదగినవారు. ఆంధ్రవాఙ్మయ చరిత్రమున ప్రత్యేకవిశిష్టత గలిగిన తంజాపురాంధ్రవాఙ్మయమునకు మూలపురుషుఁ డీరఘునాథనాయకుఁడే.

ఈప్రబంధమున కథావస్తువు కవితావతార ప్రథమతీర్థంబగు వాల్మీకి చరిత్రము. పరమపవిత్రమగు నారఘునాథుని చరిత్రము జగదాదిమకావ్యముగ సంస్కృతభారతిని వాల్మీకి రచియించి కవియై కీర్తినందగ, నావాల్మీకిచరిత్రమును నీరఘునాథుఁడు సహజమాధురీధురీణమగు నాంధ్రభాషలో బ్రబంధరూపమున రచియించి, రఘునాథునికే యంకితమొసంగి, కవిరాజై కవితాచరితార్థత గాంచినాఁడు. రఘునాథనాయకుఁ డీ ప్రబంధ

మును రచియించినట్లు గోవిందదీక్షితులవారు తమసాహిత్యసుధయం దిట్లు చెప్పియున్నారు.

శ్రీపారిజాతాహరణప్రబంధ। చిత్రంచ వాల్మీకి చరిత్రకావ్యం।
తథాచ్యుతేంద్రాభ్యుదయం గజేంద్ర।మోక్షంచరిత్రంచ నలస్య
చిత్రమ్
శ్రీరుక్మిణీ కృష్ణవివాహయక్ష। గానంప్రబంధానటనైకభేదాన్
నిర్మాయ వాగ్భర్త్సి పుణార్థభాగ్భి।ర్విద్వత్కవీనాంవిదధాసిహర్షమ్.

గ్రంథమున నాశ్వాసాంతగద్యలో రఘునాథునిపేరేయుండుటచేత నిది రఘునాథకృతమనియే నిస్సంశయముగఁ జెప్పనొప్పును.

వాల్మీకిచరిత్రమూలము సంస్కృతమున ధర్మఖండమున నున్నది. మఱియు వాసిష్ఠరామాయణము, భక్తవిజయము మున్నగు గ్రంథములలో నీకథయున్నట్లు తెలియుచున్నది. ఈరెండింటియందును కథలుకొంచెము భిన్నముగ నున్నవి. ధర్మఖండమున వాల్మీకి కిరాతకులుఁడనియు, దోపిడివృత్తిచే జీవించుచుండెననియు, సప్తర్షి దర్శనముచే రామమంత్రోపదేశమును బొంది మహర్షియై విలసిల్లెననియు కలదు. వాసిష్ఠరామాయణభక్తవిజయములలో నీతఁడు తొలుత నుత్తమబ్రాహ్మణుఁడై, యౌవనమునఁ గిరాతవనితాలోలుఁడై సాధుపురుషసందర్శనసాంగత్యములచే మహాపురుషుఁ డయ్యెననియుఁ జెప్పఁబడియున్నది.

పై రెండింటిలో [6]ధర్మఖండములోనికథనే వాల్మీకి చరిత్రమునఁ బ్రపంచితమై యున్నది. రమారమి మూఁడుపంక్తులలోఁ జెప్పదగిన యీకథను మూఁడాశ్వాసముల మహాప్రబంధముగా రచియించుటయే రఘునాథరాయని కవితాప్రతిభను చాటుచున్నది. వాల్మీకి చరిత్రకథాసూత్రము గమనించిన నీవిషయము మఱియు స్పష్టమగును.

ముక్తిసుందరీ యావాసమగు బదరీవనమున శౌనకాదిమహర్షులు హరిస్మరణచిత్తులైయుండ నారదుఁడచటికి వచ్చెను మునులు నారదుని విష్ణుకథలనుఁ దెలుపఁగోరిరి. నారదుఁడు వైకుంఠమునకుఁ బోదలంచి తనసఖుఁడగు పర్వతమునిని వారికిఁ జూపి యాతనివలన విష్ణుకథలెఱుంగుఁడని చెప్పి వెడలిపోయెను. పర్వతుఁడు వారల కిట్లు జెప్పెను.

తెలిదీవియందు శ్రీమహావిష్ణువును సేవించి సప్తఋషులు తిరిగి వచ్చుచు సప్తద్వీపములు సప్తకులపర్వతములు గడచి తామ్రపర్ణిఁ జేరిరి ఆతామ్రపర్ణి చెంగటఁగల [7]గజతీర్థమునీక్షించి,

6. ధర్మఖండము క్రీ. శ. 1700 సంవత్సరప్రాంతమున గోదావరీమండల ప్రాంతవాస్తవ్యుఁడు డీమురుపల్లి భవానీశంకరకవి యాంధ్రమునఁ బదియాశ్వాసముల మహాప్రబంధముగా రచియించి యున్నారు. ఈగ్రంథమును నభినవాంధ్రభోజులు శ్రీపీఠికాపురాధీశ్వరులు క్రీ. శ. 1931 లో నచ్చువేయించి ప్రకటించిరి.

7. గజతీర్థమనఁగా గజేంద్రమోక్షణస్థలము. భాగవతగజేంద్రమోక్షణ కథ సంగ్రహింపఁ బడినది.

తన్మాహాత్మ్యమెఱింగి సేతువునుఁ జూచుటకుఁ బయలువెడలిరి. సేతువునొద్ద ధనుష్కోటియందుఁ గ్రుంకి, రామలింగేశ్వరుదర్శించి మధురకేతెంచిరి. అచ్చట సోమసుందరు సేవించి యాపై శ్రీరంగపతికిఁ గైంకర్యముగావించి, తంజావూరు జేరి, దక్షిణద్వారక యగుమన్నారుగుడి వీక్షించి, కుంభకోణము, శ్రీముష్ణము, చిదంబరము దర్శించి, శ్రీతిరుపతిక్షేత్రమున శ్రీవేంకటేశుని సపర్యలొనర్చి శ్రీశైలముఁ జేరిరి. అచ్చట మల్లికార్జును సేవించి, వింధ్యదాటి శ్రీవారాణసీక్షేత్రమున విశ్వనాథు సంభావించు నంతలో గ్రీష్మమువచ్చెను. ఆగ్రీష్మబాధకోర్చి వారు తమసా నిమ్నగఁ జేరఁగనే యొక కిరాతుఁ డడ్డపడి వారిని హింసించెను. వారును వానికి తత్త్వబోధ చేసి రామమంత్ర ముపదేశించిరి. కిరాతుఁడు బహుదీక్షతో తపమునల్ప, నా తపోభంగముసేయ నింద్రుఁడు రంభోర్వశులఁ బంపిన వారువిఫలమనోరథులై, తిరిగి పోయిరి. అప్పుడు మహర్షులరుదెంచి యాతని తపోనిష్ఠకాశ్చర్య మనస్కులైరి. ఆతఁడు వాల్మీకమువోలె నైయందుండి వెడలుటచే వాల్మీకియయ్యెను. అప్పుడు శ్రీరాముడు ప్రత్యక్షమై తన కథను కావ్యముగాఁ జేయుమని యానతిచ్చెను. వాల్మీకియట్లే రామాయణము రచించి యశశ్శరీరుఁడయ్యెను.

ఇందు మొదటి రెండాశ్వాసములలో క్షేత్రవర్ణనము, తృతీయాశ్వాసమున రంభోర్వశి వివాదఘట్టమున నాట్యవర్ణనము కవికల్పితములు ఈక్షేత్రములన్నింటిని రఘునాథరాయలు

దర్శించినవాఁడు. రామసేతు శ్రీరంగకుంభఘోణాది దివ్యక్షేత్రముల శ్రీరామభద్రుని ప్రతిష్ఠించినవాఁడు. తంజావూరు తనరాజధాని. దానిని వర్ణించి తన స్వదేశాభిమానము కనపరచియున్నాఁడు. ఇట్టి నాట్యకళ రఘునాథరాయునికాలమున నత్యున్నతస్థితిలో నుండెడిది. కావున కథాభాగమున నీనికిఁ బ్రసక్తికల్పించి రఘునాథుఁడు తన కవితాచాతుర్యముఁ జూపినాఁడు. కథయందిట్టిపట్టులు మొత్తమునీఁద మనోహరములై యున్నవి.

ఈరాజకవి కవిత్వము మృదుమధురపదఘటితమై, ధారాశుద్ధిగలిగి ప్రసన్నగంభీరమై యొప్పుచున్నది. కావ్యమంతయు స్వతంత్రముగ రచయింపఁబడినదయ్యు నచ్చటచ్చట కొన్ని ప్రాచీనశ్లోకముల కనువాదములును, ప్రాచీనకవికృత పద్యముల కనుస్మృతులు లేకపోలేదు. మచ్చునకు.

హనుమంతుని వర్ణన కృత్యాది.

ఉ. ఎక్కడ రామకీర్తన మొకించుక యేవినవైన వేడ్కదా
నక్కడ వచ్చి రంజిలి కృతాంజలి యై ప్రమదాశ్రుపూరముల్
పిక్కటిలంగ మైఁబులకబృందము జాదుకొనంగఁ బాడుచున్
జొక్కుచు నాడు నయ్యనిలసూను ప్రభానతభానుగొల్చెదన్.

ఇది "యత్ర యత్ర రఘునాదకీర్తనం తత్ర తత్ర కృత మస్తకాంజలిమ్.
బాష్పవారిపరిపూర్ణలోచనం మారుతిం నమత రాక్షసాంతకమ్.

అనుశ్లోకమునకుఁ దెలుఁగుచేఁత.

సీ. పంకజబంధు బింబస్థాయి త్రైలోక్య
మంగళదాయి శ్రీరంగశాయి
సకలజనానంద సంధాయి గరుడ తు
రంగమయాయి శ్రీరంగశాయి
సహ్యకన్యాతటాంచలకులాయి ప్రపంచ
రక్షణోపాయి శ్రీరంగశాయి
అఖిలదైవత సంపదతిశాయి యగణిత
బ్రహ్మాండకాయి శ్రీరంగశాయి

నిఖిల జగదింద్ర జాలంబు నెఱపుమాయి
అచ్చులకునెల్ల మొదల నచ్చెన్నవ్రాయి
కొలుచువారల పాలిటి తలఁపురాయి
రావణానుజదాయి శ్రీరంగశాయి. ద్వి. ఆ.

పై పద్యమనుప్రాసఘటితమైయున్నను నిది చదివినతో డనే సంకుసాల నృసింహాకవి కవికర్ణరసాయనమున నీక్రింది పద్యము స్మరణకు రాకమానదు.

సీ. అపవర్గకాంతచే నాకొన్నవారికి
దంగేటిజున్ను శ్రీరంగశాయి
నిర్వాణదారిద్ర్య నిర్విణ్ణుఁడగువాని
ముంగిటి శేవధి రంగశాయి

సంసార మలవిమోచనము నాకాంక్షించు
పంగువు పై గంగ రంగశాయి
పరమార్థలాభతత్పరుఁడైనవానికి
ముంగొంగు పసిఁడి శ్రీరంగశాయి
బెదరకాఁకటి యమృతంబుఁ చిదికికొనఁగ
శృంగములు లేని మొదవు శ్రీరంగశాయి
కోరువారలకోర్కు లీఁగోరివచ్చు
జంగమామర తరువు శ్రీరంగశాయి.

అచ్చటచ్చట శబ్దాలంకారములు హృదయంగమమై కవితకుఁ గణన కూర్చుచున్నవి.

క. లోపలఁ జని చని హాఁసీ
లోపలకురువిందకందళోజ్జ్వల కనకా
లోపల సద్రచనాజా
లోపలలితమైన యొక్క యున్నతవేదిన్.

మ. తమసానిమ్నగదాఁటి తజ్జలసముద్యద్వాల శైవాలజా
తమసారద్యుతి పీరభూరుహ విభాధట్టంబుతోఁ గూడి సం
తమసానీకముఁబోలె నద్దెసలు నిండంజూచి యాహాహోమహా
తమసానీరము నిండెఁ జెల్లదని చింతంజాల బల్కింపుచున్.

ద్వి. ఆ.

వాల్మీకిచరిత్రము స్వతంత్రప్రబంధముగా నెన్నఁదగినది. కవితాప్రౌఢిమయందేమి, కావ్యనిర్మాణమునందేమి, కళాప్రద

ర్ణనమునందేమి, ఆంధ్రప్రబంధములో నున్నతస్థానమాక్రమించు చున్నది. రసౌచిత్యవిషయమున దక్షిణాంధ్రవాఙ్మయమున నీ కావ్యమునకుఁ బ్రత్యేకవిశిష్టతకలదు. రఘునాథభూపాలుఁ డుప యోగించిన శబ్దజాలమాతనికి నన్నిచోడని కుమారసంభవము తోడను శ్రీకృష్ణరాయలవారి యాముక్తముతోడను పరిచయ మున్నట్లు తెలుపుచున్నది. తృణజ్యోతి ఓహరిసాహరిమున్నగు పదములిందులకుఁ బ్రమాణము. 'షగము' మున్నగు నపూ ర్వపద ప్రయోగము లిందు కానఁబడుచున్నవి. రఘునాథభూ పాలుఁడు వైష్ణవుఁడగు శ్రీరామభక్తుఁడయ్యును, పరమతసహిష్ణు తకలవాఁడు. వాల్మీకిచరిత్రమున క్షేత్రవర్ణనమున శైవక్షేత్ర ములఁ గూర్చి చేసినప్రశంస లాతనికిఁ బ్రాచీన శైవవాఙ్మయము నఁగల పాండితిని సూచించుచున్నవి. చూడుఁడు. మధురయందలి సోమసుందరుని వర్ణనము.

సీ. మునులకందగరాని మోక్షంబు పక్షికి
దయచేసె నెవ్వాఁడు నయమునర్ప
వివిధార్థములుగ ద్రావిడసూత్రములు సల
క్షణముగా నెవ్వాఁడు సంగ్రహించె
జంబుకంబులు తురంగంబులుగాఁ జేసి
యమ్మె నెవ్వాఁడు పాండ్యాధిపతికి
శ్రుతినిందలకుఁ దామసుల శూలవిద్ధులఁ
గావించె నెవ్వాఁడు ఘనతమెఱయఁ

దట్టఁదలఁబెట్టపట్టెఁడు పిట్టొసంగు
ముసలియవ్వకునై మన్ను మోసె నవ్వఁ
దట్టి లింగస్వరూపున కఖిలపతికి
సోమసుందరునకు నీకు జోడు గలదె.

ద్వి. ఆ.

జంబుకంబులు తురంగములుగా చేయుట, పిట్టవ్వకుఁ దట్టలు మోయుట మున్నగుకథలు దాక్షిణాత్యశైవవాఙ్మయముతోఁ బరిచయమున్నగాని సాధారణముగఁ దెలియనట్టివి. ఇట్లే తంజావూరు, అరుణాచలము, శ్రీశైలవర్ణనము రఘునాథుని పరమతసహనముఁ దెలుపుచున్నవి. మాధ్వయతియగు సుధీంద్రుఁ డీతనిచే కనకాభిషేకసత్కారముఁ గాంచినవాఁడు. ఇట్లు పరమతసహనముగలిగినవాఁడయ్యు, తనరామభక్తిని గ్రంథమునందుఁ బ్రస్ఫుటముఁ గావించినాఁడు గజతీర్థమును వర్ణించుపట్టున భాగవతగజేంద్రమోక్షణకథను సంక్షేపముగఁ భావగర్భితముగఁ జెప్పియున్నాఁడు. కథయందు ప్రసక్తిలేకపోయినను, తనకాలమున తానత్యున్నత స్థితికిఁదెచ్చిన నాట్యకళా, సంగీతకళావిశేషముల నీగ్రంథమునఁ దృతీయాశ్వాసమున వివరించినాఁడు. పుట్టతేనియపోలిక నిట్టలంపుఁ దీయఁదనముఁగలిగిన తెలుఁగు బాసయందు బుట్టఁబుట్టువు మనుగడను నిరాచకయుసరి వ్రాసి, తను గొల్చువేల్పునకు నీకబ్బపుఁగన్ననిచ్చి యెల్లకడల నెల్లవేళలఁ దెలుఁగువారిలో నెలకొనిన పేరుగడించినాఁడు. మహాదాతయై,

శత్రుజేతయై, కృతిప్రణేతయై, శరణాగతత్రాతయై, గాంధర్వవిద్యాధిష్ఠాతయై కవిపండిత హృదయసంస్థాతయగు నీరఘునాథ భూనేతచరిత్రము బంగారునీట లిఖింపఁదగినది. రాజకవీంద్ర కృతమై కవిరాజసమ్మానితమగు నీకృతిని యాంధ్రమహాజను లాదరింతురుగాత !

పీఠికాపురము,
విక్రమజ్యైషి.

నిడుదవోలు వేంకటరావు, బి. ఏ.

శ్రీరస్తు.

వాల్మీకిచరిత్రము.

ప్రథమాశ్వాసము.

శ్రీవైదేహియురోజపూర్ణకలశీ
శృంగంబులం బల్లవ
శ్రీవిన్యాసముఁ జూపు హస్తములచేఁ
బ్రేమం బ్రకాశింబుగా
శ్రీవిద్యల్ నతకోటి కిచ్చు నలరాజీవాక్షుఁ డిక్ష్వాకువం
శావిఖ్యాతమహార్ఘరత్నము మదీయాభీష్టముల్ సేయుతన్.

సీ. కమలగర్భాండభాండము లఖండజ్యోతి
నెనయు బంగరుబొమ్మరిండ్లు గాఁగ
నీరేడులోకంబు లెడనెడఁ జెన్నారు
పన్నారుదొంతులబాగు గాఁగ
బ్రహ్మాదిసర్వగీర్వాణసంఘములెల్ల
నాడించు బొమ్మలజాడ గాఁగఁ
బార్వతీభారతీప్రముఖాదిశక్తులు
ప్రియమిచ్చు చెలిమికత్తియలు గాఁగ
దలఁపున జనకునింట నుదారమహిమ
బాలలీలలు సలిపె నేభామ యట్టి
రత్నగర్భయనుంగు గారాపుఁబట్టి
మమ్ముఁ జేపట్టి సుఖలీల మనుచుఁగాత.

ఉ. ఎక్కడ రామకీర్తన మొకించుకయే వినవైన వేడ్కఁ దా
నక్కడ వచ్చి రంజిలి కృతాంజలియై ప్రమదాశ్రుపూరముల్
పిక్కటిలంగ మైఁబులకబృందము జాదుకొనంగఁ బాడుచున్
జొక్కుచు నాడు నయ్యనిలసూనుఁ బ్రభానతభానుఁ గొల్చెదన్

*ఉ. మోదకహస్త హస్తిముఖ మూషకవాహన యేకదంత లం
బోదర తప్తకాంచనసముజ్జ్వలవిగ్రహ బాలచంద్రరే
ఖాద్భుతమౌళి యంచుఁ దమునన్సుభక్తిఁ దలంచువారలన్
మోదము మీఱఁ బ్రోచు గణముఖ్యుని విఘ్నపతిం దలంచెదన్.

చ. హరిణవిలోచనా గిరిజ యాడుద మోయని మోవిపందెమున్
గిరిజకు నిచ్చి యచ్చెలియ కేల్దమలించుచుఁ జంద్రజూట నీ
వరయఁగ నెంతజూటవని యల్లన పన్నిదమీ ముదంబునన్
సరసము లాడుశంకరుఁడు శబ్దవిశేషము లిచ్చుఁ గావుతన్.

చ. పరిణయవేళ వాధునికపర్దము పై దెలిమించుముత్తెముల్
కరముల నించినించి యొకికంబు దగం దలఁ బ్రాలువోసి యా
హరుమెయి జాఱుచో నలి సురాపగ సిగ్గున డిగ్గెనంచు లోఁ
బరిహసనం బొనర్చు నలపార్వతి మాకు శుభంబులీవుతన్.

ఉ. పంచినలీల రాగము ప్రపంచితమై చెలఁగన్ విపంచి వా
యించి, తను న్నగించి యెలయించనప్రేయసి నల్లదించి మో
దించి ప్రవీణవౌ దని నుతించి కవుంగిట నుంచి ప్రేమ యా
రించి వరించి మించినవిరించి మముం గరుణించి ప్రోవుతన్.

---

* ఈ పద్యము ప్రబంధమణిభూషణములో నుదాహరింపఁబడినది.

క. రాణించు నెపుడు నంత
ర్వాణిమనోజ్ఞముల వివిధవాణీకృతి నా
వీణాపుస్తకపాణిని
వాణిని ద్రుహిణముఖరంగవాణిని దలఁతున్.

క. ఆదికవుల వాల్మీకుల
వేదవ్యాసులఁ దలంచి వివిధాగమసం
వేదితఁ గట్టెఁడియుఁగు కవి
తాదక్షవిలాసుఁ గాళిదాసు నుతింతున్.

క. భామహానీయుల రుద్రట
భామహభవభూతిబాణభాసముఖకవి
గ్రామణులం గవితాబ్జన
భోమణులం దలఁచి మ్రొక్కి పూజింతు మదిన్.

ఉ. లక్షణలక్ష్యకోటి పదిలంబుగ మేటికవుల్ నుతింప క్షో
దక్షమసంస్కృతాంధ్రకవితాపదవిన్ వహి కెక్కె, శబ్దవై
చక్షణి మించునన్నని విశారదుఁడై తగుతిక్కయజ్వ ఫా
లేక్షణభక్తిశీలుఁ డగు నెఱ్ఱయప్రెగ్గడ నేఁ దలంచెదన్.

శా. సందర్భంబు నవార్థగర్భముగుచుం జాటుక్రియన్ మించగాఁ
జిందుల్ ద్రొక్కుచు నిండి యంతటరసశ్రీ మెచ్చుగొల్పంగ నా
నందాంభోధితరంగముల్ వలెఁ బ్రబంధంబుల్ భువిన్నిల్పిదా
సుం దెల్లంబుగఁ గీర్తిగాంచి మనుశ్రీనాథున్ మదింగొల్చెదన్.

చ. తెనుఁగుతెలుంగుసంస్కృతముతీరునుగానియపప్రయోగముల్
పెనచినకబ్బముల్ సభలఁ బెద్దటికంబుగఁ దెచ్చి పెద్దలన్
విను మనవారు నేరుపున వింతలు వింటిమి నేఁ డటంచు న
వ్వినఁ నుతియించు నెంచు కుకవిప్రకరంబుల మెచ్చ నర్హమే?

గీ. యతియుఁ బ్రాసంబు దప్పనియంతమాత్ర
మునకె తన్నును దా మెచ్చికొనెడువానిఁ
బాటి సేతురె? రసపరిపాటిఁ దేట
మాటలఁ గవిత్వము ఘటించు మేటికవులు.

*క. చెప్పవలెఁ గప్పురంబులు
కుప్పలుగాఁ బోసినట్లు, కుంకుమ పైపై
గుప్పినక్రియ, విరిపొట్లము
విప్పినగతి ఘుమ్మనం గవిత్వము సభలన్.

క. చెవులకుఁ జవులై, చల్లఁగఁ
గవులకుఁ దవులై, సమస్త కావ్యకళాబం
ధువులై, రససింధువులై
యవురా! యనఁ గవిత లవని నలరఁగ వలదా?

వ. అని యిష్టదేవతాభివాదనంబును బురాతనాధునాతనసుకవి గుణానుమోదనంబును గుకవిమదహంకృతిభేదనంబును సదసత్కవిత్వతత్త్వానువాదనంబును గావించి, యేనొక్కకావ్యంబు నవోద్యమనవ్యార్థచమత్కారభవ్యంబును సకలవిద్వత్కవిశ్రావ్యంబునుంగాఁ జేయనూహించియున్నచో నొక్కనాఁడు,

* ఈ పద్యము లక్షణదీపికలో నుదాహరింపఁబడినది.

సీ. మెఱుపుపచ్చనిదట్టి యొఱపుగాఁ గటిఁ గట్టి
యపరంజిపిడి పిడియంబుఁ జెక్కి
గట్టివిల్లొక చేతఁ బట్టి వేఱొక చేతఁ
గోలిమించిలకోరికోలఁబూని
రాణించు గొప్పసుప్పాణియొంటులఁ దాల్చి
తరమైనబలుకెంపు తాళి వైచి
మణికిరీటముడంబు మెఱపించునొకవింత
లాగి యూలోని కుళ్ళాయి పెట్టి
యొక్కచక్కనిజవరాలు నొక్కపిన్న
వయసు రాకొమరుఁడు నిరువంకఁ గొలువ
వెడఁదకన్నులవాఁడొక పుడమిఱేఁడు
నేఁడు నినుఁ బ్రోతు నని చాల నిలిచె బ్రోల.

క. నిలిచిన నేనును సంగము
పులకించుచు నుండ నాత్మఁ బొంగుచు నతనిం
గలలోఁగన కనుఁగొని నా
కులదైవం బైన యరఘుపతియె యనుచున్.

గీ. మేను పులకింపఁగాఁ బ్రణమిల్లి నిలిచి
యున్న ననుఁ జూచి య పురుషోత్తముండు
మందహాసాంచితముఖారవిందుఁ డగుచు
వత్స ! రమ్మని వత్సలత్వమునఁ బలికె.

ఉ. నీకవితావిలాసము గణింప సుధారసధారకంటె నిం
పైకనిపించు, దానఁ గృతిమైనను మిక్కిలిసొంపు నింపదే
*నాకథఁ దొల్లియర్థరచనారుచి మించఁగఁ జెప్పి; తద్వివా
ల్మీకిచరిత్రముం నొడువు మెచ్చుగ నీ విపు డచ్యుతాత్మజా!

క. పావన రమణీయంబగు
నా వాల్మీకులచరిత్ర మది కృపసేయన్
ఠీవి మెఱయు నీపుణ్య
ప్రావీణ్యమ యచ్యుతేంద్రరఘునాథనృపా!

క. అని యానతిచ్చి చనన్మే
ల్కని యే నెంతటి యనంతకరుణాఢ్యుఁడవే
యని యా రఘువల్లభునిం
వినుతించి ప్రభాతవేళ వేడుక మెఱయన్.

వ. కొలువు కూటంబున కేతెంచి విబుధోత్తములకుం జెప్పిన వారు నిది శోభనస్వప్నంబపారకరుణాసముద్రుండగు రామభద్రుండు నీనిజభక్తికి మెచ్చి కృతిసేయు మని యానతిచ్చెం గావున నీకవితావిశేషంబు సకలలోకప్రసిద్ధం బగునని సంతసించి పలికిన నేను నవ్వాల్మీకిచరిత్రంబు సేయసమకట్టి తత్ప్ర

(*) ఇతఁడు రామాయణ మనుకృతి నతిమనోహరముగా నవార్థగర్భముగా రచించియున్నాఁడు. దానినే మధురవాణి యను వేశ్యాతిలకము సంస్కృతమున ననువాదముచేసెను. దీనిలో బాలకాండమునందే 8000 పద్యములు గలవు.

పాదలబ్ధం బగు కవిత్వంబు తదధీనంబుగాఁ జేయుట యుచితం
బని విచారించి యద్దేవతాసార్వభౌమునకును.

క. బర్హిణకంఠచ్ఛాయా
గర్హణచణకాయునకు, జగద్గేయునకున్,
బర్హిర్ముఖముకుటీ ఘటి
తార్హణచరణునకు, ఘనకృపాభరణునకున్.

క. రక్షోవక్షోఽసృగ్రస
కుక్షింభర నిశితసాయకునకున్, మిథిలా
ధ్యక్షసుతానాయకునకుఁ,
త్ర్యక్షస్తుతనామునకు, దయాధామునకున్.

క. భీషణ ఘోషణ జలనిధి
శోషణశరధారునకు, నసూయామాయా
ద్వేషణ భాషణ ఖరఖర
దూషణ పేషణపటిష్ఠదోస్సారునకున్.

క. వైదేహీ మిత్రునకున్,
సాధిత శత్రునకు, సప్తసాలమహీరు
డ్భేదనపటుశరునకు, హర
కోదండవిఖండనావికుంఠకరునకున్.

క. మార్తాండవంశపావన
మూర్తికి, నవహారచంద్రమోహీరలస
త్కీర్తికి, మానిమనోంత
ర్వర్తి శుభాకారునకును, రఘువీరునకున్.

వ. సమర్పితంబుగా నాయొనర్పం బూనిన వాల్మీకిచరిత్రం బను ప్రబంధరత్నంబునకుం గథాసూత్రం బెట్టెదనినఁ.

క. శ్రీవరచరణాంభోజ ర
జోవాసితమగుచు నలరు సుకృతి నికర సం
జీవనము పావనము బద
రీవనము విముక్తి సుందరీయావనమై.

మ. నరుఁడుం దానును గ్రీడసల్పు నెపుడున్ నారాయణుం డవ్వనిన్
వరమౌని వ్రజయాగభాగముల నాస్వాదించుచున్ మంత్రవా
క్పరిపూతాహుతిధూమగంధముల నాఘ్రాణించుచుం శ్రోత్రభా
సురదిగ్గ్రామగసామగానములు వించున్ నిత్యసంతుష్టుఁడై.

సీ. ఒక్కనాఁడైనను జక్కఁగాఁ గనువిచ్చి
బెళుకుఁ జూపులఁ జూచు ప్రేమ లేక
వేడుకకైనను వెకలినవ్వులు మీఱ
నటనఁ జూపట్టఁ బల్కుటయు లేక
యుబుసుఁ బోకకు నైన నుల్లంబు చల్లఁగా
గందం బలందెడు పొందు లేక
నలకైనఁ గొంతయాఁకలి దీఱఁ గలమాన్న
కబళ మొక్కటి జిహ్వకమ్మియు లేక

గీ. నలఁగి యెండల నెండి, వానలను దడిసి,
మోహ మనుత్రోవ యెఱుఁగక దేహమాత్ర
ధారులై నట్టి యచ్చటి తపసు లెపుడు
వలవ జేయుదు రల ముక్తి లలనఁ గోరి.

చ. శమదము లైన యమ్మునుల, శాసన మెట్టిదొ గాని, శాద్వలం
దమతమ ముచ్చఁ బచ్చికలు ద్రచ్చి వెసంజను హోమధేను సం
ఘములకు గోపబాలకుల కైవడి నేరిమి వాలవాలదం
డముల నదల్చి తెచ్చుమృగషండములు లచ్చటనిల్చి మెచ్చికన్.

ఉ. బాలరసాలసాలముఖపాదపరాజికిఁ బూని మానిరా
డ్బాలికలందు సైకతఘటంబులచే సలిలంబు వోయఁగాఁ
గాలువ దీర్చుఁ దిన్నఁగ నఖంబుల మన్నులు గీరిగీరి యా
వాలములందు నెక్కఁగఁ బ్లవంగమసంఘము లేమి చెప్పఁగన్.

మ. తుహినాహార్యగుహాగృహామరసరిత్పూరంబు లుద్యత్పళిం
దహాత్క్రోడవిభిన్నఘోణాభవముక్తాపాలికల్ దెచ్చి త
న్మహి నిండించఁగ మౌనికన్యకలు ప్రేమన్ రేఁగుఁబండ్లేఱుచున్
రహిమైఁ గూడఁగ నేఁటి తారొడుల నిండంనింతు రెంతేతమిన్.

గీ. గజములు లుటజాంగణంబులఁ గరములఁ గొని
దినము నివ్వరి*యన్నులు దెచ్చి నైవ
నవి కపులు గోళ్ళ నొలిచి బియ్యంబు సేయు
మునుల హవిరన్నవేళకు ననువుగాఁగ.

క. గంభీరహ్రదములలో
నంభస్సులు ముంచి యుచ్చహస్తంబులచేఁ
గుంభీంద్రమ్ములు మునికుల
కుంభిగమన లొసఁగు నీరు కుండలనిండన్.

---

*"అన్ను" అనుటకు "అనియఁదోఁచిఁ యట్టియన్నుతోడ" క్రీడాభిరామము.

క. నారాయణుండు సాక్షా
త్కారంబున నతిథివోలెఁ గ్రతుభాగంబుల్
కోరికిఁ గయికొనునఁట యడ
నారయఁ దన్మునులభాగ్య మలవియె పొగడన్.

గీ. అవ్వనంబున శౌనకాద్యఖిల మునులు
మునులఁ బుణ్యవివర్తాపఘునులఁ గూడి
హరికథామృతలహరి నందంద చాల
నోలలాడుచు నుండెడు వేళయందు.

సీ. నారాయణునిదివ్య నామావళులు పల్కు
మహతిఁ దామూఁపున రహివహింపఁ
బవడంపు నునుగెంపుఁబగటు కెంజెడగుంపు
జిగియాకసపుఁ జెట్టుఁ జిగురుగోలుపఁ
గేల్దమ్మిఁ బొడమువార్త్తికపంక్తియన నవ
స్ఫటికాక్షసరము సంభ్రమము చూపఁ
బ్రతిదినస్నానసంగతమైనగంగాంబు
పాండిమం బనఁ దనుప్రభ సెలంగ

గీ. విష్ణుభక్తులె ఘనులు భావింప ననుచు
బిరుదుపూనెనో యనఁ గుంచె కరమునందు
నమరఁగా నంత నంతరిక్షమున వచ్చె
నారదుఁడు తత్త్వబోధకశారదుండు.

క. వచ్చిన నమ్మునులెల్లను
హెచ్చినతమితోడ నతని కెదురేగి వెసం
దెచ్చి యతి కర్ఘ్యపాద్యము
లిచ్చి యుచితపీఠి నుంచ నెలమి నతండున్.

సీ. శౌనకా సుఖమె, విశ్వామిత్ర లెస్సలా,
కణ్వ మంచిదియె, భార్గవ శుభంబె,
సుతపరిణామంబె, సుతప సంతోషంబె,
చ్యవన సేమమె, పరాశర శివంబె,
కపిల మంగళమె, మార్కండేయ కుశలమే,
వత్స సౌఖ్యమె, కాత్య యుత్సవంబె,
మాండవ్య భవ్యమే, మైత్రేయ భద్రంబె,
సుబల మేలే, వశిష్ఠ శోభనంబె,
గీ. క్రతు, భరద్వాజ, గౌతమ, కశ్య, పాత్రి
కలశసంభవ, కౌండిన్య, గర్గ, మంద
పాల, జాబాలి, రోమశప్రముఖులార !
యార లానందముగ నున్నవారె యిచట ?

క. అనుచుం గుశలప్రశ్నం
బొనరించిన మౌను లెల్ల నుల్లము లలరం
వినుతు లొనరించి సురముని
కని రిట్టులు వినయమున్ నయంబును బెరయన్.

క. నారద ! బ్రహ్మజ్ఞానవి
శారద ! శారదపయోదసన్నిభదేహా !
సారదయా ! నిజతేజో
దూరదళితదురితభయ ! చతుర్ముఖతనయా !

క. బహుళబ్రహ్మాండంబుల
బహిరంతర్గతము లగు ప్రపంచంబుల యం
దహరహము విశృంఖలగతి
మహిమఁ జరింపుదువుగాదె మహితవిచారా !

క. కావున నీ విశ్వమునం
దీ వెఱుఁగనికథలు లేవు; ఋషికులతిలకా
భావించి చెప్పు లుచల్లఁగ
శ్రీవిష్ణుస్మరణకథ వచింపుము మాకున్.

చ. అని యిటు లామునిప్రవరులందఱు మోదము నిక్కనొక్కతీ
రున మురఘస్మరస్మరణరూపకథాశ్రవణానుషంగులై
వినుతి యొనర్ప, నాతఁ డతివిస్మయవిస్మయమానవక్త్రుఁడై
వనజదళాక్షు భక్తజనవత్సలు నెమ్మదిలోఁ దలంచుచున్.

చ. పులకలు మేనజాదుకొనఁ బొంగుచుమాటికిహర్ష బాష్పముల్
జలజలఁ జిందఁగా హరితలంపునఁ జిందులుద్రొక్కఁ గొంత సే
పలయికవోలె మైమఱచి యంతటఁ గన్నులువిచ్చిచూచెమా
ను లడిగినట్ల యర్థము మనోగతమాటకు నిచ్చమెచ్చుచున్.

క. మునులార! మీర లొనరిం
చిన యీప్రశ్నము పురాణసిద్ధము శుద్ధం
బనఘ మమోఘంబు శుభం
బ నితరజనసులభ మైతిహాసిక మరయన్. 50

వ. అని పలికి తత్సమీపంబునఁ బర్వతుం జూపి యితండు మత్స
ఖుం డితనికి విష్ణుకథారహస్యంబులు కరతలామలకంబుగాఁ
దెలియు వినుండు నే నిదే రమావల్లభుసేవకుం బోయి వచ్చెద
నని వారల వీడుకొని నారదుం డరిగిన యనంతరంబ, శౌన
కాదు లత్యంతహర్షంబున నప్పర్వతమహర్షిం జూచి నారా
యణస్మరణమహిమానుభావంబు వివరింపుమని యడుగు
టయు నప్పర్వతుం డిట్లని చెప్పందొడంగె.

గీ. మానులార! నారాయణస్మరణమహిమ
హిమకరకళాధరుం డొకయించుకంత
యెఱుఁగు నని విందుమదియును నెఱుఁగలేరు
బ్రహ్మాదిక్పాలసురమునిప్రవరులెందు.

గీ. పరమమునులార! శ్రీహరిస్మరణరూప
కథ యనఁగ నామకీర్తన కథయు నామ
కీర్తనము సేయఁ జేయఁ దన్మూర్తియెల్ల
యుల్లమునఁ జూడఁజూడ రంజిల్లుఁగాన.

ఉ. శ్రీహరినామకీర్తన మశేషభవప్రభవాతిమోహ సం
దోహవికర్తనం బనిశ్రుతుల్ మొఱవెట్టఁగ వించు వెండి సం
దేహముపోఁక మూఢులగతిం బెడఁబాతురు కర్మవార్ధులం
దోహరిసాహరిీ మునిఁగి యొల్లరు దీని ప్రచింత యేమనన్.

లయగ్రాహి.

క్షేమము శ్రుతిప్రకర సీమము పసస్తగుణ
ధామము నిశాటకుల భీమము మునీంద్ర
ప్రేమము మహాముని లలామము తమోభరవి
రామము నతాళికర హేమము సదర్థి
స్తోమము ముఖాభినవ ధూమము విశిష్టతర
హోమము కృతప్రమద భూమము శుభార్థో
ద్దామము లసద్గతికి దీమము శివాదృతవి
నామము రమాధిపతి నామము దలంపన్.

క. ఈహరినామరహస్యం
బూహింపఁగ నర్థవాదయుక్తులచే సం
దేహించు విష్ణుమార్గ
ద్రోహులకుం దెలుపవలవదు పర్యాకైనన్.

క. పరనిందకుల, కసూయా
పరుఁకు, శ్రుతివిహితకర్మపరిహారులకున్,
హరిచరణభక్తిరహితాం
తరంగులకు, నిది వచింపఁదగ దండ్రు బుధుల్.

క. పాషండుల, కాగమపర
దూషకులకు, నాస్తికులకు, దుష్కృతమార్గా
న్వేషకులకు, నిది చెప్పిన
దోషము గల దనుచుఁ జెప్పుదురు బుధులెల్లన్.

క. ఎవ్వరు విశుద్ధమానసు,
లెవ్వ రఖిలజీవభావహితమతి మనువా
రెవ్వరు సత్యవ్రతపరు
లవ్వారపుణ్యులకు దీని నర్హము వినఁగన్.

వ మునులార మీర లందఱు గోవిందచరణారవిందవందనపరాయణులు నతినిశితధీకుఠారధారాఖండితగ్రంథులు నూర్ధ్వమంథులు సాత్త్వికులుం దాత్త్వికులుం గావున మీకు నీ హరినామకీర్తన మహత్త్వం బెఱింగిన మాత్రంబ వివరించెద నేతత్ప్రకాశకంబైన యొక్క యితిహాసంబు గలదు, సావధానమతులై వినుం డని యిట్లని చెప్పందొడంగె.

సీ. శ్రీకిఁ బుట్టినయిల్లు చింతామణికి గని
యంబుజాక్షునకు శయ్యాగృహంబు
కల్పకవనవాటికలకు నావాలంబు
పాకారిముఖ్యులకుఁ బాకభూమి
కామధేనువులకు గాష్ఠీవ మంబుద
నివహంబునకునుఁ బానీయశాల
విశ్వంభరాదేవి వెలిపట్టుపుట్టంబు
నెలతాల్పు వేల్పున కలరుఁదోఁట

గీ. సలిలపతిబొక్కసము నదీసతులకెల్ల
నర్మసీమంబు గిరులకు వర్మ మనీల
తాండవితపాండుడిండీరఖండధాళ
ధళ్యసాంద్రంబు పాలసంద్రంబు మించు.

క. ధళధళన మించు నందుం
గలితసుధాఫేనపిండఖండంబులు శ్రీ
లలనామణి యాటల కై
యొలమి నునుచు వెండిబొమ్మరిండ్లనంగన్.

శా. ఏమేచోటుల నిచ్చయా నచట నేయీనామమైపాన్పుపై
శ్రీమోషాపతి యుండుఁగాక యనుచున్ శేషాహిదానంతటం
గాయవ్యూహము వన్నెనో యనఁగ శంఖశ్రేణి పాణింధమ
చ్ఛాయాచ్ఛాయతరీతివం దలరుఁ జంచల్లోలకల్లోలముల్.

ఉ. ప్రాలి జలంబుఁ గ్రోలుఘనవారిదపంక్తులలోఁ దళుక్కనం
గ్రాలుమెఱుంగుఁ దీగియలుగన్గొన నొప్పుచునుండునందు నె
క్కాలము వీచిగర్భములఁ గ్రమ్మఱఁ గ్రమ్మఱఁ బట్టునప్సరస్
స్త్రీలన నెల్లచో నన ధరీణధురీణవిలాసమూర్తులై.

చ. ఘనబడబాగ్నికీలములఁ గ్రాఁగి యభంగతరంగకైతవం
బున వెసనింగి వెన్నొరయఁ బొంగి చెలంగుఁ బయఃప్రపూరముల్
దినదినమున్ సమాగతనదీజలయుక్తి నడంగు నంద కా
క నిమిషమట్టు లున్నను జగంబుల నొక్కట నాక్రమింపదే?

ఉ. పన్నగశాయి నాభిసిత పంకరుహోపరిభాగపీఠి మై
నున్న చతుర్ముఖుండు బలెనుండుదమంచుఁ దలంచియందు దా
రున్నతఫేనకూటముల నోహరి సాహరి నెక్కి తేలుచుం
జన్నపయోధరార్భకుల సారె నగుఁ వరుణావరోధముల్.

క. ఆపాలకడలినడుమం
దీపించుం జగదఖండదీపముఁ దేజో
రూపంబు నగుచు శ్వేత
ద్వీపము నానావిధోపధిదురాపంబై.

క. జ్వలదౌర్వానలశిఖలం
గలశపయోరాశి గ్రాఁగఁగా నట నడుమం
దలముగఁ బట్టిన మీఁగడ
వలెఁ దెల్లనిదీవి కీవిఁ బరఁగుచునుండున్.

సీ. తరిఁగొండ చేఁ ద్రచ్చుదటిఁ దేలి యొక్కెడి
కుక్కెనఁ జేరు నవనీతకూట మనఁగ
మథనపరిశ్రాంతి మైఁ జుట్టచుట్టిన
వాసుకి ఘనభోగవలయ మనఁగఁ
దరఁగల నానాటఁ దడచుగానొక్కెడఁ
దెట్టిన ముత్తెంపుఁ దెట్టువనఁగ
జలనిధిరాజు వక్షస్థలంబునఁ జాలఁ
బసమీఁజు వజ్రంపుఁ బతక మనఁగ

నీరనిధికన్యకామణి నీడచూడ
నచట నిల్చిన నిద్దంపుటద్ద మనఁగ
ధవళకాంతిప్రలిప్తదిగ్దశకమగుచుఁ
దేజరిలుచుండుఁ దగుతీవిఁ దెల్లదీవి.

ఉ. ఆతెలిదీవి తీవిమెఱయన్ రయమొప్పఁ దరంగమాలికా
నీతములైన ముత్తెములు నిచ్చలుఁ బైపయి నాడు ముక్తికం
జాతదళాయతాక్షి ఘనసంభ్రమ మొప్ప ముముక్షుమౌళిపైఁ
*జేతనఁబ్రాలు వోయుగతి శీతసమీరసమీరితంబులై.

వ. అందు.

సీ. భూమినీళావిచిత్రపాదన్యాస
ధన్యాసమానసౌధవ్రజంబు
సప్తసమస్వరోచ్చారణజ్ఞ మనోజ్ఞ
కీరశారీశాలి కేలివనము
రథ్యాసహస్రతోరణబద్ధకల్పక
ప్రసవజాలసుగంధబంధురంబు
రవిసుధాంశూపాధిరహితనిత్యోజ్జ్వల
న్నైజతేజోభరభ్రాజితంబుఁ

---

* "చేతనఁబ్రాలు" అనుటకు:—

కలయం గాడ్పునఁ దూలి పుప్పొడి దివిం గప్పారు మారుండు వే
డ్కల నారామరమావసంతులఁ గడంకం బెండ్లి సేయించుచో
తలయంబట్టిన యుల్లభంబు పగిదిన్ వేమాఱుఁ దద్భూమిపై
చెలువొందించుచు రాలుఁ బుష్పవితతుల్ చేతన్నఁబ్రాలోయనన్.

విన్నకోట పెద్దన ప్రద్యుమ్నచరిత్రము.

జటులకరచక్రచండప్రచండశక్ర
కుముదకుముదాక్షగణపతిప్రముఖ బాహు
దండపాలితమణిగణదండరుచిర
గోపురము మీఱుచుండు వైకుంఠపురము.

క. శ్రీరమణనాభికుహర స
రోరుహసద్గంధలహరి గ్రోసి చరించున్
సారెకు నచ్చట శిశిర స
మీరము లఖిలైకసుఖము మీఱఁగ నెప్పుడున్.

సీ. శ్రీవత్సకౌస్తుభశ్రీలఁ బూననివారుఁ
గుడుసుఁగైదువలు సేకొననివారు
ఘనఘనాఘననిభాంగముల మించనివారు
పసిఁడిదుప్పటులఁ జొప్పడనివారు
జలజ నందక శార్ఙ్గముల ధరింపనివారు
నడుగుల మిన్నేఱు నిడనివారుఁ
గమనీయభుజచతుష్కంబుఁ దాల్పనివారుఁ
బులుఁగుగొల్లని నెక్కిపోనివారు
వెడఁదకన్నులఁ గృపం దొట్టిపడఁగ నెపుడు
భక్తసంతతిఁ బ్రోవఁ బాల్పడనివారు
లేరు వెదకిన నప్పురి సారసాక్షు
సారసారూప్యములుగన్నవార కాని.

క. అందు ముకుందుఁడు మణిమయ
మందిరమున నుండుఁ గోటిమన్మథశోభా
కందళితరూపరేఖా
సుందరుఁడై, రమయుఁ దాను సుఖతరలీలన్.

క. శ్రీతరుణీపతిఁ జూడఁగ
నా తెలిదీవికిని దీర్ఘయాత్రాపరులై
యేతెంచిరి సత్పురుషులు
నాతతహర్షులయి లీల నట యొకవేళన్. 77.

క. ఏతెంచి యచటి మహిమలు
చేతోమోదంబు లుల్లసిలఁ గనుఁగొనుచున్
నూతనమణిఘృణిజాత
ప్రోతం బగు హరిహజారముం జొచ్చితగన్.

మ. సరసీజాసనవాసవాదిసుమనస్సంఘుంబు సన్మౌనులుఁ
బొరిదిక్కుమీఱుడు చావడు ల్గడచి మెచ్చుల్ వచ్చు గంధర్వకి
న్నరగానంబుల తానమానముల నానందంబు నొందించుచుం
దిరమౌ నొక్కవిలాసమందిరము గాన్పించంగ నీక్షించుచున్.

క. లోపలఁ జనిచని హరి నీ
లోపలకురువిందకందళోజ్జ్వల *కనకా
లోపలసద్రచనాజా
లోపలలిత మైన యొక్కయున్నతవేదిన్.

---

* కనకాలోపఁబంధంగారులోపము లేనిది.

సీ. కౌస్తుభమణి గన్న కనకంపుబొమ్మనా
వనధికన్యక యురంబునఁ జెలంగ
విమలాదికాంతలు వెన్కఁ గంకణనిక్వ
ణము మించ వింజామరములు వీవ
నిలయు నీళయుఁ బాదనళినముల్ గుబ్బచ
న్బటువులఁ జేర్చి యందముగ నొత్తఁ
దెలిదమ్మిరేకుల తేటఁజూపఁగఁజాలు
వాలుగన్నులఁ గృపవ్రేలుచుండ

మాఁటికిని శేషనిశ్వాసమారుతములఁ
గుందనపుఁ జేలచెఱఁగు లందందకలయ
మృదులతరభోగభాగంబుమీఁదఁ బవ్వ
ళించి, చిఱునవ్వు చెక్కుల నించువాని.

సీ. మకరతశ్యామకోమలవిగ్రహమువాని
మకరకుండలదీప్తిమహిమవాని
మకరాంకకోటిజిన్మధురరూపమువాని
మకరాకరోరుసద్మంబువాని
మకరభిచ్చక్రభీమకరాంబుజమువాని
మకరార్కదుస్సహమహమువాని
మకరందనిష్యందమానితోక్తులవాని
మకరాదివేయినామములవాని .

మకరతోరణరుచిహారనికరసంభ్ర
మకరభుజసుధ్యగృహారమామహితముఖ హి
మకరసదృగుద్భటజ్వలత్ప్రకృతివాని
నిందిరాపతిఁ జూచి యానంద మొంది.

గీ. మేనులెంతయుఁ బులకింప మాను లపుడు
వినయ భయ భక్తి సంభ్రమాన్వితమనస్క-
లగుచు, దండప్రణామంబు లాచరించి
నిలిచి యిట్లని పొగడి రన్నిలవర్ణు.

దండకము.

శ్రీభామినీ భూమి నీళా కుచాభోగభాగాతి భాస్వద్భుజామధ్యమధ్యందినార్కార్చి రాధఃకృతిస్ఫార్య వేలప్రభాజాల జాలంధరోడ్యాణ బంధానుసంధాన సంభేదనానందికర్మందిహృన్మందిరోద్యన్నిధిధ్యానసనావాస నామూలకందా నమద్భక్తపాళీ ముకుందా ముకుందా సదానంద గోవింద బృందారకశ్రేణి మాణిక్యకోటీర కోటీ రుచిస్నిగ్ధముగ్ధాంఘ్రిపంకేరుహాభ్యాస మానా సమానాధికత్వస్థితిం బాయు నీమాయచందంబు డెందం బునన్ యోగిబృందంబు గానంగలే రన్న చోద్యంబు లింకేటికిం బుజ్జవం బొప్పఁగా బొజ్జలోనొక్కపజ్జం జగజ్జాలముల్ మాటి యొక్కొక్క మాఱుబ్బు మున్నీటిలోఁ జిన్నపాపండవై యుండి యున్ వెండియున్ హేమగర్భాండభాండంబు లొండొండ నీరోమకూపంబులం దండతండంబులై కందుకంబుల్ వలె న్నిండి

యూఢన్ విరాడ్రూపముం జుట్టియుం జోటవై వారిరాశిం ద్రయీచోరకుం జీరియున్, మేటితామేటివై మూఁపునన్మందరగ్రావమున్ మోచియున్, ఘోణివై కొమ్మునం బూని యీక్షోణి రక్షించి, మాయాతిదక్షున్ హిరణ్యాక్షు శిక్షించియున్ స్వామి హర్యక్షమై నీపదాపేక్షమై యున్న ప్రహ్లాదు నాహ్లాదముం బాపు దుష్ప్రాపు నానాసురాలాపు ముష్టాపు దగ్రాయసోగ్రాతిజాగ్రన్నఖాగ్రంబులం జించియుం బొట్టివై, మెట్టివై రోచనిం గిట్టియుం, భార్గవాకారముం బూని దోర్గర్వఖ్యాతి సద్వర్గణోద్దండశక్రాచతండంబులం గండ్రగొడ్డంట ముయ్యేడుమారుల్ వడిం జెండియున్ రామరూపంబునన్ నిల్చి, నీపాదసేవల్ ప్రసాదింపుమో దేవతాసార్వభౌమా! పవిత్రైకనామా! ఘనశ్యామ! శ్రీరామ! హస్తీకృతశ్రీ విహస్తేంద్రవైరీ నమస్తే హితార్థప్రదానా! నమస్తే నమస్తే నమస్తే యటంచున్ నుతింపన్.

క. అమ్మునుల నుతిరవమ్ముల
నెమ్మన మలరంగ నప్పుడు నీరజనాభుం
డమ్మణిమయమందిరము
ధ్యమ్మున నున్నట్లయుండి యాశ్చర్యముగన్.

సీ. బాలాతపము నింగిపైఁ బర్వగతిఁ గటి
విలుగట్టు వన్నియవలువ వెలయ
దృక్కోణకరుణాబ్ధి కెనురెక్కమకరయు
గళమన మకరకుండలము లలర

గళశంఖమునను జొక్కపుముత్తియంబుల
లీల నక్షత్రమాలిక చెలంగఁ
బాణిపద్మంబుల రాణించు నాళంబు
లనఁగఁ గోదండసాయకము లుండ
మదివెడలి నిల్చుచంద్రబింబం బనంగ
నారమునందునఁ గౌస్తుభ మొఱపు నెఱపఁ
బచ్చరామానికపుజిగిపగ టనంగ
సమరవారకల్ప్రమోలఁ బ్రత్యక్షమయ్యె.

క. ప్రత్యక్షంబై కనుఁగొని
ప్రత్యక్షరవిలసదమృతరసయుక్తములౌ
నత్యంతసుమధురోక్తుల
నృత్యన్మణికుండలుండయి దయం బలికెన్.

గీ. పరమపావనమైన యీ పారమార్థి
కస్తుతికి నిచ్చ మెచ్చితిఁ గలశజలధి
యందుబలె నేను నీమానసాంతరమున
నెపుడు వసియుంతుఁ జనుఁడు మునీంద్రులార!

గీ. అనుచు హరి పల్కుటయు విని మునివతంసు
లద్భుతోత్కర్ష హర్షాబ్ధియందుఁ దేలి
యింతకరుణాంతరంగుఁడవే యటంచు
మఱియుమఱియును మ్రొక్కి రమ్మాధవునకు.

వ. ఇవ్విధంబున నమ్మహర్షులు సహాస హర్షు లగుచు నకారణ కరుణాపరాయణుం డగు నారాయణు సేవించి తన్మూర్తి భావించుచు నప్పాలకడలి వెడలి తత్పయోనిధానసుధాతరంగ ఘుటఘుటాయితవర్ధిష్ణు గగనతరుస్పర్ధి వేలావనవమాలాప్రసవ జాల లోలంబక ప్రాలంబానుబంధ మందరగంధవహాడింభ సంభ్రమవిలాసపచేళిమ సస్యాలోకంబగు శాకద్వీపంబునకు వచ్చి యచ్చట, నిశాట నోరుశృంగ బలభద్ర శతకేసర దేవపాలంబు లనుపుణ్యశైలంబులు మెట్టి, యందులం బుట్టిప్రవహించు ననఘయు నాయుర్దయు సకోంతయుఁ బంచపదియు సహస్రస్మృతియు నిర్జరద్యుతియు ననునిమ్నగలఁ దానంబులు గావించి, దధిమండల సముద్దండగండశైలావళిహిండనోచ్చాలితఖండ శీకరషండ తాండవ గగనపుండరీకభ్రాంతిసంబోధి యగు దధిమహాంభోధి యుత్తరించి, పంచాశుగప్రపంచిత పంచవదనసాక్షాత్కార నిర్వాంచన పంచజనోదంచితం బగు క్రౌంచద్వీపంబునకు డిగి, తదభ్యంతరంబున వర్ధమానోపబర్హణ నందోపనందన సర్వతోభద్రాది సీమభూమీధరంబులు దర్శించుచుఁ, దత్పార్శ్వంబుల నభయయు నమృతాగయు నార్యకయుఁ దీర్ఘపతియు నను నదులనాడి యనంతరంబ నిరంతరాజ్యరసచ్ఛురణ పిచ్ఛిలకుక్షిగత కులక్షితిధరాగ్రలగ్నమహీరుహ ఫలగ్రహణ మోహాహోహి ముహుర్ముహుశ్చ్యవమాన జలమానవడింభ సంరంభావలోకన

కుతూహల పరిహాస ద్వారుణపుర తరుణీవారపూరితశోభయ పారంబగుఘృతాకూపారంబు దాఁటి, యంబరచుంబి కుశస్తంభాగ్ర జాగ్రత్పత్ర కరపత్రనిర్భిన్న జలధరగర్భగళిత నిస్తుల స్థూలముక్తాఫలకలిత నిజాండసందోహ సందేహ కృతానుధావన వనతామ్రచూడ కమ్రతర నమ్రకంఠస్వరామ్రేడిత వివిధపత్రరథజాల కోలాహల కాంతప్రాంతకాంతార దురాపంబగు కుశద్వీపంబునకేతెంచి, తదంతరంబున మందర గిరికందరామందిరుండగు నిందుశేఖరు సేవించి, యాచెంగటం జతుశ్శృంగ కపిలచిత్రకూట ద్రవిణాదిధరణీధరంబు లవలోకించుచు, రసకుల్యయు మిత్రవిందయు శ్రుతివిందయు వేదగర్భయు ఘృతాచ్యుతయు మంత్రమాలయు నాదిగాఁగల మహానదులం గ్రుంకి, ముదంబుగదుర మదిరాస్పందోన్మత్త చిత్తపరస్పరస్పర్ధారంభ శుంభ దంభోమహిషనిష్ఠురశిరోఘట్టనత్రుటితపరుషపాషాణకఠినవిషమవిషాణకోణ శకలశ్రేణి పాణింధమసమయసముత్పత దుల్లుఠజ్జరఠజరఠపాఠీనపటల చటులప్రభాధగద్ధగితదిశానారంబగు సురాపారావారంబు నుల్లంఘించి, పల్లటుంబోగడుచు, శాల్మలీగుల్మలీన పరిణతఫలవిశీర్ణపలాయమాన స్థూలతరతూల ఖండపాండరాభ్ర విభ్రమాపాదిత శరత్సమయోత్సవాలోకన విజయయాత్రారంభి తత్రత్యకుంభినీధవబంధుర దుందుభిధ్వాన సంబోధిత ద్రోణక్షోణీధర గుహాకుహరనిద్రాణకంఠీరవ కంఠరవస్తంభి

తారికుంభికోపంబగు శాల్మలీద్వీపంబున కవతరించి, యా సరస స్వరసశతశృంగవామదేవ కుంద ముకుంద పుష్పవర్షాది మేదినీధరంబులు దర్శించుచు, నావండ నుద్దండ పాపచ్ఛటా చ్ఛేదనంబులు సేయుననుమతియు సినీవాలియు సరస్వతియు రజనియు రాకయు నందయు నను తరంగిణుల మునింగి యుప్పొంగి నుతియించుచు, నిరంతర మధురమధురసాసార సమృద్ధి వివృద్ధతర భోగజడభావసంపర్కాపనోదన శర్కరా పరిపూత సంతతి వ్యావర్తన చరజ్జరదజగర నికరభూరి ఫూత్కారజాతి వాతోద్ధూత భూధరవారిత కందలితకందు కఖేలనా చరిత ఖేచరాక్షి మోదంబగు నిక్షూదంబుఁగడచి నడచి, బంధురస్కంధపటలనటజ్జటాచ్ఛటాచ్ఛాది దిఙ్మండలా ఖండితాఖండ తాండవఖండపరశురేఖావిడంబనడంబరాభ్రం లిహ మహాలక్షిత హిరణ్మయ ప్లక్షం బగు ప్లక్షద్వీపంబు నకువచ్చి, యచ్ఛోట మణికూట వజ్రకూట జ్యోతిష్మ తీంద్రసేన సువర్ణ హిరణ్యష్ఠీవ మేఘమాలంబు లను సేతు శైలంబులుఁజూచి, యరుణోదయు, నాంగిరసయు సుప్రభా తయు సత్యంభరయు ననునదులం దీర్థంబులాడి, యవ్వలం గదలి, మదమత్తతిమితిమింగల ఘులీగాధసలిలో పరిపరి ఘాత మాన జరఠగూఢపాత్రప్రకల్పితాపూర్వ మధ్యస్థల స్థూలతర తరంగసంగనిర్నిద్రం బగు లవణసముద్రం బతిక్రమించి, మహామేరు క్షోణీధర దక్షిణతటలక్షిత జంబూవృక్షగళద

సద్వృక్షఫల ప్రవాహామరుత్తరంగిణీ పంకాయమానా కలంక జాంబూనద సంపాదితాగణ్య పుణ్యస్వరూపం బగు జంబూ ద్వీపంబుఁ బ్రవేశించి, యంత.

సీ. మలయశైలనితంబవలయ చందనలతా
నిలయవైభవము వర్ణించుకొనుచు
మంగళప్రస్థాభ్రభరంగలగ్నమనోజ్ఞ
శృంగలక్షణము లీక్షించుకొనుచు
మైనాకవివిధప్రసూనవారానూన
నానాకటకకాననములు గనుచుఁ
హల్లకాచలసరోహల్లకామోద సం
వేల్లితానిలము సేవించుకొనుచుఁ
గుతుక ముప్పొంగ మఱియుఁ ద్రికూట చిత్ర
కూట మణికూట వృషభ కాకుభ మహేంద్ర
వారిధారేంద్రకీలపర్వతములెల్ల
మెట్టి తత్పుణ్యభూములు చుట్టిచూచి.

క. చనిచని కాంచిరి విద్రుమ
వనరాగద్విగుణితాంబువర్ణముచేతం
గననొప్పు తామ్రపర్ణిఁ
వననిధివరవర్ణినిఁ నవశ్రీపర్ణిన్.

గీ. కాంచి యిది పాండ్యభూపాలకాంచిత మగు
కేళిదీర్ఘిక యిది మంచికెంపురాలు

కలుగుచుండెను గని యిది కలశభవుఁడు
నిత్యసంధ్యావిధులు తీర్చు నెల వటంచు.

వ. అందు నందఱుఁ దీర్థంబులాడి,

క. ఆ తామ్రపర్ణి చెంగట
నా తామ్రప్రచురకిసలయద్యుతి నవ సం
జాతామ్రవరణముల వి
ఖ్యాతంబై మించునట్టి గజతీర్థంబున్.

వ. కనుంగొని తత్తటంబుననిల్చి, యందఱు నానందంబుతోడ.

సీ. లాలితబాలశైవాలజాలచ్ఛాయ
నిల కాయంబు వన్నియఁ బొసంగఁ
బైనిండఁ బర్విన పద్మపరాగముల్
మాళఁదితాపిత చాయ ననుకరింప
నగ్రజాగ్రద్విసీలాంబుజాత శ్రేణి
చాఁపిన తొండంపు జాడ నమరఁ
బార్శ్వతటోద్దీప పక్షినాదంబులు
ఘంటాఘణాత్కార గరిమఁ బెనుప
మారుతోద్ధూతశీకరమండలంబు
ఘనమధుపవిభ్రమము దెల్ప ననవరతముఁ
దనరు గజతీర్థ మనుట సార్థముగఁ జూపె
నద్భుతంబుగ నీసరోజాకరంబు.

క. అని పొగడుచు నా చెంగట
ననుపమతపమునఁ జెలంగు నాత్రేయుండౕ

మునిఁగని, యూతీర్థ గరిమ
మనఘా! వివరింపు మనుడు నతఁ డిట్లనియెన్.

చ. కరిణులు గొల్వనొక్క కరి, గాటపు వేడుకఁ దొల్లి భూధరాం
తరఘనకందరాటవుల దాపుల మేఁపులు మేసి మేసి మై
బిరుసుగ నెండ వేఁడిమిఁ దపింపఁగ దెప్పరమైన దప్పిచే
దిరుగుచు నెందు నీరు గల తెంకులు గానక దీనకంఠమై.

క. మన్నులు రేఁగఁగ నేనుఁగు
మన్నిఁడడవిఁబడి యెండమ్రాకులు ద్రావం
గన్నఱఁ బఱచుచు నడియా
స న్నొగులుచు వ్రాత పోలి జాలింబడుచున్.

గీ. కొన్ని పెంటియేనుఁగులుఁ దానుజోకమై
మూఁకదప్పి, దప్పిమోము లెండఁ
జల్లగాలిజాడ మెల్లన యరసి, యా
సరసి దరిని నింపు బెరసి యంత.

క. కడుపులునిండఁగ జలముల్
వడిగ్రోలెం దొండములను వారక సరసిం
బుడబుడ ముంచుచుఁ బ్రక్కలఁ
గుడియెడమకుఁ జల్లికొనుచుఁ గుంభీంద్రంబుల్.

క నిండార జలముద్రావియు
వెండియు వెండియును గడుపు వెలితిగఁ బైపై
నొండొండ గ్రోలి జలరుహ
షండంబులతోడ గ్రీడ సల్పుచునుండన్.

క. మకరంబొక్కటి యక్కరిఁ
గికురించుచు వాఁడికోఱగిఱకలఁ బదముల్
వెకలించిన, నించుక కద
లకయుండంబట్టి బిట్టు లావడరంగన్.

ఉ. పట్టిన నగ్గజేంద్రమును బాదములం బెకలించిచూచి, యి
ట్టట్టు చలింపరాకతిభయంబున మస్తకముం దటంబులం
గొట్టుచుఁ, గూఁతవెట్టుచును గుంభయుగాంతరసీమహస్తమున్
బెట్టుచు నార్తిహారి హరిఁ బేర్కొని యుచ్చతరస్వనంబునన్.

ఉ. ఓహరి యోదయాంబునిధి యోభవబంధరుజాపహా మహా
దాహముచేత నంబువులు ద్రావఁగ నిచ్చటఁ జేరి, యీజల
గ్రాహముచేతఁ జిక్కువడి గాసిలితి న్ననుఁ గావవే యసం
దేహముగాఁగ నీవ యిట దిక్కుసుమీ ఖగరాజవాహనా!

క. అనిపల్కెడు కరిమొఱఁదా
వినియెనో వినలేదో యింత విస్మయముగ నం
తన దీనభక్తరక్షణ
ఘనుఁడు మురాంతకుఁ డనంతకరుణ దలిర్పన్.

సీ. తనుబిల్చినప్పుడ వినిలోనుపడెనంచు
మకరంబు కరి రేకుమడఁచునో కొ
విభుఁడు గల్గిన మొఱవినఁడె లేఁడని దంతి
జడిసి ప్రాణము లేడ విడుచునో కొ

యార్తులరక్షింతు ననిపల్కు చుండెదు
బిరుదు నేఁటికి లేక జరగునొక్కొ
యుంకించి వైచిన యురువడి నేనియుఁ
జక్రంబు నక్రంబుఁ జఱచదొక్కొ
యనుచుఁ దార్క్ష్యుండు మదిమీఱి చనఁగ వాఁగ
నిఱికియొత్తుచు నచ్యుతుఁ డేగుదెంచెఁ
దనదు దర్శనమును సుదర్శనము నపుడు
చక్రపదనక్రముల నొక్కసారెఁ బొదువ.

క. హరి గరుడుల రుచు లత్తఱి
సరిగా నొండొండ తీవ చాలుగఁ దగ నం
బరమున గన మెపుడును గం
ధరమణిధనువులని యాత్మఁ దలఁచిరి వేల్పుల్.

క. కరి తలఁచుట మునుపో హరి
కరితలఁ గరమిడుట మునుపొ కాదగు నని యొం
డొరులం బలుకుచుఁ దలఁచిరి
యరుదుగ సురలలికరంజితాంజలు లగుచున్.

క. చక్రపదసార్వభౌముని
యాక్రందన రవమునందు నైక్యము నొందెం
జక్రికరచక్రవిదళిత
నక్రార్తరవంబు వెఱఁగునన్ సురలుండన్.

క. హరిహస్త స్పర్శనమునఁ
గరియును గరిభావ మెడలి గంధర్వుండై
సురమార్గంబున నాయం
బురుహాక్షుం భక్తరక్షుఁ బొగడుచుఁ జనియెన్.

గీ. నాఁటఁగోలెను గజతీర్థనామ మొదవె
నీసరోవరమునకు మునీంద్రులార!
యిందుఁ గ్రుంకిన జనులకు నిందుధరుని
కంటె మిక్కిలి సంపద గలుగుచుండు.

వ. అనిన విని యక్కరివరదుని మహత్త్వంబు చిత్తంబుల హత్తి
నృత్తంబులాడుచుండ.

సీ. వందె మిమ్మని లక్ష్మి ప్రపంతంబుతోనన
నెద కౌస్తుభ మెడల్చి యదర వైచి
పడఁతి పాదములందుఁ బావలు గదియింపఁ
దొడిగియుఁ దొడుగక తొలఁగఁద్రోచి
కదిసి విష్వక్సేను కైదండ యొడిసియుఁ
గడువేగ మడరంగఁ గడకు నూఁకి
బరిమేని గరుడుని నురువడిమై నెక్కి
పదపదమని సారె పన్నె నొఁకి
సురలు గని మ్రొక్క యసురులు సురిగి స్రుక్కఁ
జక్రమున నక్రశిరమును జక్కఁజేసి
హస్తమున హస్తి మస్తంబు మస్తరించి
వెలయు శ్రీహరి శుభము గావించు మాకు.

క. అని పొగడుచు నాతీర్థం
బునఁ దానములాడి వెడలి మునిశేఖరు ల
వ్వనజాక్షుభక్తరక్షణ
ఘనకథలు నుతించికొనుచుఁ గౌతుకమెసఁగన్.

మ. ఇభతీర్థంబటు దాఁటి యవ్వలమునుల్ హిండత్త్విషాసాంద్రచం
ద్రభటాభంగఘటీనటాయితము లానందంబునొందింపఁగా
శుభవారింవనువుల్ దొలంచి యవలన్ సొంపొందునింద్రోపల
ప్రభలన్ వెల్గెడు బాలకృష్ణు విభవభ్రాజిష్ణు సేవించుచున్.

క. సీతాపతిదోర్వైభవ
కేతువు దశవదనమదనఖేలైకకథా
హేతువు తాపసజనజీ
వాతువు సేతువును జూచు వాంఛలు వెలయన్.

వ. అవ్వలనం జని రనిన విని యమ్మహర్షు లత్యంతహర్షంబునం
దరువాతివృత్తాంతంబు వివరింపు మని యడుగుటయు.

మ. భువనాపూర్ణపిచండచండదనుజాంభోజాతవేదండదం
డవినమ్రామృతకుండకుండలిపఖటావైభవాఖండఖం
డవిధూత్తంసకకాండకాండకుహకాండద్ధామమార్తాండతాం
డవిత్రోద్దండశిఖండిమండలవిభాడంబాంబునోజ్జృంభణా !

క. బంహిష్ఠనిష్ఠురాశుగ
సంహతి సంహృతనిశాటఘాటమహీభృ
త్సింహా సతతోపనిషదుప
బృంహితవేదైకమూర్తి భేదనకీర్తీ.

పంచ. ఘనాఘనాభ తారక ప్రకాశ భక్తరంజనా
జనావనా భుజాగ్ర చక్రజర్జరత్ఖలాశనా
దినాధినాథయూథ తేజ దిక్ప్రసిద్ధశాసనా
సనాతనాసుధామృగేంద్ర చంద్రజిద్యశోఘనా.

గద్య. ఇది శ్రీరామ చంద్ర సాంద్రకరుణాకటాక్షలబ్ధ సిద్ధసారస్వతవిశేషనిరర్గళవాగ్వైభవాశేషసరససాహిత్యకళాభోజ సత్యసంభాషితముఖాంభోజ సకలసామ్రాజ్యధౌరేయ నిరతావారితాన్నసత్రసంతోషిత ప్రతిదివసపంచాశత్సహస్రభూసుర బహువారావర్తిత మహాదానవైభవానర్తిత భాసుర నిజనామాంకితాకళంక వస్తుసమగ్ర బహుళాగ్రహారభూషిత చోళధరామండల నిఖిలభోగనిర్జితాఖండలసాధిత సముద్రాంతరద్వీపపరనృపాలసంస్తుత ప్రతాప నేపాళభూపాలస్థాపనాచార్య కర్ణాటరాజపూజనీయ ధౌరంధర్య రామసేతుశ్రీరంగవిజయరాఘవపుర కుంభకోణాది దివ్యస్థలప్రతిష్ఠాపితరామభద్ర సర్వజనసంభావిత గాంభీర్యముద్రావినిర్జితసముద్రసదాశ్రితభరణదీక్షాదక్షదక్షిణసింహాసనాధ్యక్ష రాజాధిరాజసన్నుతాసాధారణ శౌర్యదిగంతప్రసిద్ధతరౌదార్యసుజ్ఞానజనకసతతసంసేవితజనక పోషితవిద్వత్కవియూథ భువనశోభితగుణసనాథ బలవత్పరిగృహీత సామంతమహీకాంత విమోచనశ్లాఘనీయబాహాబల మూర్తిమాంబాగర్భశుక్తిముక్తాఫల చినచెవ్వయాచ్యుతనృపాలపుత్ర సజ్జనస్తోత్రపాత్ర రూపరేఖావిజిత కుసుమసాయక శ్రీరఘునాథనాయక ప్రణీతంబైన వాల్మీకిచరిత్రం బను మహాప్రబంధంబు నందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

వాల్మీకి చరిత్రము.

ద్వితీయాశ్వాసము.

శ్రీకాంతాకుచభద్ర
శ్రీకాంతభుజాంతరాళ శీతలకరుణా
లోకప్లావితనత యత
సీకుసుమసమానధామ శ్రీరఘురామా!

వ. అవధరింపు మప్పర్వతుం డమ్మునుల కిట్లనియె నవ్విధంబున
నమ్మునీంద్రు లానందంబున.

క. దక్షిణదిగ్భాగమునఁ బ్ర
దక్షిణగతి నరిగి యరిగి దర్భశయనమున్
వీక్షించి సేతుమూలా
ధ్యక్షున్ శ్రీరాముఁ గొలిచి తద్దయు వేడ్కన్.

సీ. చక్రతీర్థంబున స్నానంబు గావించి
భేతాళవారిధి స్నాతులగుచుఁ
బాపవినాశినీ ప్లావనం బొనరించి
సీతాసరస్సునఁ జెలఁగియాడ

మంగళతీర్థసంపర్క మానందించి
యమృతవాటికను దేహములు దొలఁచి
లక్ష్మణాతీర్థఖేలనమున నలరుచు
రామ తీర్థంబు పూరములఁ గ్రుంకి

శంఖచక్రజటాతీర్థ జలములందుఁ
దానములు చేసి గంధమాదనసుగంధ
మందరసుగంధవనమందమందగంధ
వాహముల దేహముల శ్రమ వ్రాల్చి మ్రోల.

గీ. వెండియును వారలు హనుమత్కుండమునను
బ్రహ్మకుండంబునను దీర్ఘరాజమైన
కోటితీర్థంబునను ధనుష్కోటియందుఁ
గ్రుంకులిడి రామలింగంబుఁ గొలిచినిలిచి.

మహాస్రగ్ధర.

చని వారాసుల్ కాంచిరంతన్, సరభసవిసరత్సాంద్రవీచీమరీచీ
జనితోద్గాఢాంధకారస్థగిత దళదిశాచక్రకద్యోతివిద్యో
తనకృత్ప్రాతీసరఝాటోత్తరళతరదృగంతప్రభా......

క. ... ...
... లా

కాంచితపాఠీనఘటా
చంచల్లురనములు పారిసారెకుఁ గనుచున్.

క. ఆలంకాపాథో మ
ధ్యాలంకారప్రకారదాకారమునం
గ్రాలు నల రామసేతువు
నాలోకించుచు మునీంద్రు లతిహర్షమునన్.

చ. పరిసరవిద్రుమద్రుమవిభాపటలంబుల డంబు నల్లడం
బొరిఁబొరిఁగప్పనొప్పె రఘుపుంగవుసేతువుచూడుమో మునీ
శ్వరకులచంద్ర! యీ జలధి శైవలినీతతి యిచ్చు గెంపురా
సరిపెణ మేన నీటుగన జందెపువాటుగ వైచనో యనన్.

క. బిట్టురువడి నూటేనుఁగు
లిట్టలముగఁ బోరవరుణుఁ డెప్పుడు నడుమం
గట్టించిన కెట్టన నీ
కట్ట సెలంగెడును పారికాంక్షిప్రవరా!

క. వారిధిరంగస్థలమున
జేరి తరంగమ్ములనెడు జెట్టులు పైపైఁ
బోరంగ నడుమ బలుఁపిరి
సారించిన సరణి సేతుసరణి చెలంగెన్.

క. ధరణీతరుణీమణికం
బరమగు నీయంబురాశి మధ్యంబున న
బ్బురపునెరిక యన సేతువు
గర మలరెడు వివిధతరునికరదంతురమై.

క. ఆలోకించితె సేతువు
నాలోకాలోకమహీధరా క్రోంచలమా
పౌలస్త్యజయస్తంభము
ప్రాలి జలధిఁ దేలియాడు వగఁ గనుపట్టున్.

గీ. భోగికులపతిసంతతి భూమివలయ
వహనజాతపరిశ్రాంతి వదల నుదధి
పైకిఁ దేలుచుఁ దనసంధిభారమెడల
నిగడెనో యన సేతువు దగె నరేంద్ర!

ఉ. ఈవనరాశి మీఁదట శయించిన మాధవు గౌరవించి యిం
పావహిలన్ మహీమహిళ యాదటఁ జాఁచినహస్తమో యనం
గా విలసిల్లెడున్ గలితకంకణనాదము లించ రాఘవ
క్ష్మావరుసేతు వెంతయును గౌతుకమిచ్చు మునీంద్రచంద్రమా!

క. అనియిటులు వివిధగతులను
వననిధిఘనసేతుమహిమ వర్ణించుచు న
మ్మును లచటఁ గదలి బహుపు
ణ్యనదులు వనములును గాన నరయుచునుండన్.

మ. కనకవ్యోంబురరత్నమొక్కటి, వియద్గంగాతరంగానుషం
గన దన్మందరగంధవాహవిధుతాంగశ్రాంతి నృత్యద్వధూ
జనమంజీరఝుణంఝుణస్వనితచంచచ్ఛీధశాలావిలా
సనవేందూపలసౌధయూథరుచి సంఛన్నాగ్రదిగ్భాగమై.

క. అదిగని మధురానగరం
బిదిగోఁ దడవులకుఁ గంటి మీకృతమాలా
నదిఁ గ్రుంకి సోమసుందరుఁ
బదరక సేవింపవలయుఁ బదపదఁ డనుచున్.

గీ. అరిగి వారలు హేమపుష్కరిణి చెంతఁ
గాంతతరమైన నీ పవనాంతరమునఁ
దనరు కర్పూరసుందరుఁ దరుణ శీత
కిరణ శేఖరుఁ గని, నమస్కృతులు సేసి.

గీ. పంచశరభంగ కర్పూరపాండురాంగ,
మేరుకోదండ ధృతరమామిత్రకాండ
నాగవరహారకలధౌతనగవిహార,
నీకు మ్రొక్కెద మభవ యనింద్యవిభవ !

వ. అని సన్నుతించి వెండియుం జతుష్షష్టిలీలావినోది యగు హాలాస్యనాథుని మహిమ భావించి.

సీ. మానులకందఁగరాని మోక్షంబు పక్షికి
దయచేసె నెవ్వాఁడు నయమొలర్ప
వివిధార్థములుగ ద్రావిడసూత్రములు సల
క్షణముగా నెవ్వాఁడు సంగ్రహించె
జంబుకంబుల దురంగంబులుగాఁ జేసి
యమ్మె నెవ్వాఁడు పాండ్యాధిపతికి

శ్రుతినిందకులఁ దామసుల శూలవిద్ధులఁ
గావించె నెవ్వాఁడు ఘనత మెఱయఁ
దట్టఁదలఁ బెట్టి పట్టెఁడు పిట్టొసంగు
ముసలియవ్వకు నై మన్ను మోచె నెవ్వఁ
డట్టిలింగస్వరూపున కఖిలపతికి
సోమసుందరునకు నీడు జోడుఁగలరె.

వ. అని వర్ణించుచు నవ్వలం జనిచని.

శా. అంతంగాంచిరి వారిచూడ్కి కనవద్యప్రోద్యదుద్యానముల్
వింత ల్సేయుచు నుండఁగా నుభయకావేర్యంతరీపాంతరా
క్రాంతాశాంతవిచిత్రగోపురఘనప్రాకారసౌధావళీ
ప్రాంతప్రోతమణిప్రభోజ్జ్వలనభోరంగంబు శ్రీరంగమున్.

క. కనుఁగొని కావేరీజల
మునఁ గ్రుంకుచు వేదశృంగమును బ్రణవమయం
బును నగు రంగవిమాన
మ్మునకు నమస్కృతులు సేసి మునికులచంద్రుల్.

సీ. మంచితెమ్మెరదూది నించిన గోదుమ
వన్నెపానుపుమీఁద నున్నవాని
వలచేదలాడగా నిలిపి వామకరంబుఁ
జెఱుతొడపైఁ జాఁచి మెఱయువాని
దృక్కోణఘనఘృణామృతము మీఱెడులీల
నెలనవ్వుచెక్కుల దొలఁకువానిఁ

దనపాదపద్మముల్ దప్పక సేవించు
నలవిభీషణుఁజూచి యలరువాని
సరస వాయక జయజయశబ్దములను
మించుపంచాయుధములను నించువాని
రంగతరళితమణిభూషణాంగవిభుని
రంగవిభుఁగాంచి చిత్త ముప్పొంగుచుండ.

క. దండము లిడి నిలిచి సము
ద్దండఘనశ్యాము రంగధాముం *బాశో
ద్దండజనకు నానాజగ
దండధురంధరు నుతించి రంచితఫణితిన్.

శా. కావేరీహ్రదయాభిరామపులినాకల్పాహితల్పంబునన్
శ్రీవామాక్షియు నీవు లోకములు రక్షింపంగనున్నాఁడవే
యోవిశ్వంభర యోకృపాజలనిధీ యోరంగ గేహాంచితా
శ్రీవత్సస్తుతవత్స వత్సలత రంజిల్లన్ మముం బ్రోవవే.

వ. అనిమఱియు మునిపుంగవు లాభుజంగశయనునిం గని యంతరం
గంబుల భక్తి యుప్పొంగుచుండ.

---

* పాశోద్దండుఁడు=బ్రహ్మ. బ్రహ్మకుఁ బాశముఁ జెప్పినందులకు, "కమలజు పాశంబు గాలాపుఁద్రాడుగాఁ గాలోగ్రదండంబు గడయుఁగాఁగ." కుమార. ఆశ్వా ౧౦-౧౫౨ వ పద్యము. మఱియు "వదనచతుష్క మిల్లద, రజోగుణమిల్లద పద్మపీఠమిల్లద, కలహంసమిల్లద, కమండలువిల్లద, పాశరజ్జువిల్లద." జగన్నాథవిజయము. ఆ ౫౬౧.

చ. తలఁగడ బాముఁ జేర్చుకొని దయ్యము నెయ్యము నమ్మి యేటిలో
నెలవుగ నిల్లుగట్టుకొని నీవిటులుండఁగ నోర్చు టెట్లు మా
వలనగు మానసాబ్జముల వాసము సేయు; కొఱంత లేదు నీ
యలమట దీఱెఁ జక్క వినువిహంగమవాహనరంగమోహనా.

క. అన వారి ముగ్ధభక్తికి
ననయంబును నలరి రంగహరి నవ్వుచు మీ
మనసులలోనన యున్నాఁ
డను జనుఁ డని పలుక నజ్జటాధరవరులున్.

సీ. పంకజబంధుబింబస్థాయి త్రైలోక్య
మంగళదాయి శ్రీరంగశాయి
సకలజనానందసంధాయి గరుడతు
రంగమయాయి శ్రీరంగశాయి
సహ్యకన్యాతటాంచలకులాయి ప్రపంచ
రక్షణోపాయి శ్రీరంగశాయి
యఖిలదైవతసంసదతిశాయి యగణిత
బ్రహ్మాండకాయి శ్రీరంగశాయి

గీ. నిఖిలజగదింద్రజాలంబు నెఱపుమాయి
యచ్చులకునెల్ల మొదలనచ్చైనవ్రాయి
కొలుచువారలపాలిటి తలఁపురాయి
రావణానుజదాయి శ్రీరంగశాయి.

గీ. రంగనిలయోపవాసంబు రంగనాథ
చరణపంకేరుహద్వంద్వసంభజనముఁ
జంద్రపుష్కరిణీస్నానసంగతియును
గలిగె మనలకు భాగ్యంబుకతననేఁడు.

వ. అని పొగడుచు నవ్వలం గడచియంత.

సీ. ఏవీటనిరవొందు నిందుశేఖరుఁ డెప్డు
బృహదీశ్వరుం డనుపేరుఁ గాంచి
యేపట్టనమునకు నేలికయౌ నృసిం
హస్వామి జనకామితార్థభూమి
యేప్రోలికెలన నెప్డెలరారు నీలమే
ఘశ్యాముఁ డిందిరాకాముకుండు
నేనగరమున విశ్వైతుకదయఁబ్రోచు
నతకల్పవల్లి యానందవల్లి

గీ. యెచట విలసిల్లుఁదగ సుందరేశ్వరుండు
ప్రాంతకాంత కవేరకన్యాంబుధన్య
వివిధసస్యప్రశస్యమై వెలయుచుండు
నట్టి తంజాపురంబున కరిగి వేడ్క.

ఉ. అందలి సౌధయూథములయందము నచ్చటికేళికావనీ
బృందము చంద మాకెలన బింకపుఁజూపులకోపులించఁగా
నిందుముఖుల్ నటించువగ లెల్లఁగనుంగొనిపొంగి యౌర! పౌ
రందరపట్టణంబె యిదిరా మదిరాజిలె నంచు నెంచుచున్.

మ. చని రమ్యాన్నములు నంతఁ గొంతదవులన్ సాంద్రద్రుమాకీర్ణ కా
ననముల్ కొన్నిటి దాఁటి, ప్రాగ్దిశరమానాథప్రభారమ్యహ
ర్మ్యనికాయంబులఁ జూడఁజూడఁ గుతుకంబాదక్షిణద్వారకం
దనరన్ నిల్చిన మన్ననారువసుధాధారు న్నిరీక్షించుచున్.

క. సేవించి తదాకృతి మది
భావించి కరాబ్జయుగళిఫాలస్థలికిన్
రావించి మిగుల సన్నుతి
గావించి ముదశ్రుపూరకలిత నయనుఁడై.

సీ. పసిబిడ్డమై యుండి బండిరాకాసి కీ
లెడలఁదన్నినయాతఁ డితఁడకాఁడె
కాళియభోగరంగస్థలంబునయందు
నృత్తమాడినయాతఁ డితఁడకాఁడె
గొల్లయిల్లాండ్ర మక్కువ లెల్లఁ గొల్లాడి
యేనుగానను నాతఁ డితఁడకాఁడె
గోధనంబులకెల్ల గొడుగుగా గిరివ్రేల
నెత్తిపట్టినయాతఁ డితఁడకాఁడె

గీ. యిచట సంపంగిమొగ్గ తాయెతులసిగయుఁ
జేతబెత్తంబు మొలను బసిండిపిడియ
మును నమర రాజవేషముఁ బూనియున్న
వాఁడితనిమాయఁ దెలియంగవశమె యెందు.

గీ. అనుచు నారాజగోపాలు నభినుతించి
మించి కమలాపురంబును గాంచి యచట
భోగరాగంబులను జాలఁబొలుపుమీఱు
త్యాగరాజుల సేవించి హర్ష మెసఁగ.

చ. అనఘరతుల్ మునీంద్రులును నావల నావలమూనశీతపా
వనపవమానముల్ శ్రమజవాఃహరింపఁగ వేరజాతటీ
ఘనవివిధాగ్రహారములు కౌతుకముం బచరించుచుండఁగాఁ
గని రటఁ గుంభకోణము ధగద్ధగితేంద్రమణిప్రఘాణమున్.

వ. కనుంగొని యచ్చట.

సీ. చక్రపాణికి నమస్కారంబు గావించి
శార్ఙ్గపాణికిఁ గరాంజలి ఘటించి
కుంభేశ్వరునకు మ్రొక్కులు గూర్చి యఁసోమ
నాథుల కభివందనములు సేసి
నాగనాథునకుఁ బ్రణామంబు నవరించి
విశ్వనాథునకును వినతిసలిపి
అవిముక్తశివునకు సాష్టాంగదండంబు
లాచరించి మఱియు నచటఁగలుగు

గీ. దేవతాతతి కెల్లను భావశుద్ధి
చెలఁగుచుండ నమోవాక మలవరించి
యభ్రసభఁ జూచుకుతుక మదభ్రలీల
నలర నమ్మౌనిపుంగవులవల దాఁటి.

క. శ్రీమున్నమును గాంచి తప
శ్రీమించఁగ నిత్యపుష్కరిణిఁ గ్రుంకి దయా
భూమిన్ శ్వేతవరాహ
స్వామిన్ సేవించి యవలఁ జనిచని యంతన్.
ఉ. సాంజలియై పతంజలిమహాముని రంజిలిచూడఁగా దెసల్
మంజుల పాదనూపురఝుళంఝుళనధ్వని మ్రోయుచుండఁగాఁ
గెంజడ లాకసంబడరఁ గేవలతాండవమాడెఁ జిత్రభూ
భంజనుఁ డెందు వేడ్కఁ గలభర్మసభం గని విస్మితాత్ములై.
గీ. ఇందుశేఖరు సేవించి యెందుమాకు
భేద మెక్కడి దంచుఁ గాన్పించులీల
నందుఘనభోగవిభవంబు లందుచుండఁ
దిల్లగోవిందరాజులఁ దేటభక్తి.
వ. కొలిచి మఱియు నాభద్రసభాపతి విభవంబులు పరీక్షించి.
సీ. నొసలికన్ బెనుమంట మసలునో పైకన
నిడుద కెంజడగుంపు గడలుకొనఁగ
నిలమోఁదుపాదము వలగొన్న నూపురం
బొండొండశబ్దంబు లుగ్గడింప
భక్తులఁ బిలిచి సంపదలిత్తు ననుభంగి
ఢమఢమధ్వనితోడి ఢక్క మొరయ
మౌళిచందురుఁడు డాకాలియందియఁదోఁచి
నిర్ద్వంద్వభావంబు నెరయఁజేయ

గీ. హత్తి మై యొప్పు గెంటెంబు గుత్తముగను
గదిసి రింగులువాఱంగఁ గట్టి యసుర
మట్టి నాట్యంబుసలుపు నుమాధవుండు
మాకువిభవంబు లొసఁగుచు మనుచుఁగాత.

వ. అని సన్నుతించుచు నిలింపబాలికాకేళికాభవనాయమాన మాణిక్యఖచిత చకచకిత సౌధయూథప్రభాడంబరంబగుచి దంబరంబుఁ గడచి యంత.

క. అరుణాచలవిభుఁ గరుణా
వరుణాలయుఁ గాంచి కాంచివరమునిఁ దేజ
స్స్ఫురణారుణమణినానా
భరణాంచితు నేకచూత్రపతిఁ గనుగొనుచున్.

చ. చనిచని కాంచి రంత హరిచందనభూరుహచారువాటికా
వని వనితాసహాయ సురవైణికతల్లజ పాణివల్లకీ
ఘననినదానుకారి మణికందరజాలముఁ బంచవర్ణ కాం
చనకలవింకచక్రవిలసద్ధ్వనిశీలము శేషశైలమున్.

వ. కనుంగొనియవ్వేంకటమహీధరంబునవిశంకటమణితటంబులం దముకుమ్రోసినగతి ఘుముకు నాకాశగంగాతరంగిణి నంగంబులు దోలంచి, యభంగభంగతాండవంబులం బెరయు, పాండవతీర్థంబునం దానంబులుగావించి, తటమహీరుహకదంబక ప్రసవడంబరంబులం గదంబించు తుంబురుతీర్థంబునం గ్రుంకులిడి, మఱియు నఘాపనోదసమర్థంబు లగు ననేక

తీర్థంబులాడుచు వచ్చి వచ్చి, మజ్జనపరమజ్జన పుష్కలా
యుష్కలావిష్కారిణియుఁ బాపిజనపాపకళంకదుష్కృతాపం
కజకరణియునగు స్వామిపుష్కరిణిఁ దీర్థంబులాడి,

గీ. కువలయంబున నిదియపై కుంఠమనుచుఁ
గరముఁ జూపుచు భక్తిని గరము ప్రోవ
స్వామిపుష్కరిణీ తీరభూమి నలరు
వేంకటాచలనాథు సేవించి నిలిచి.

సీ. మణికిరీటంబు సంపద లేమి యనవచ్చు
నమ్మ ముత్తియపునామమ్ము శంబు
మందహాసంబుల యందంబు హైసరే
సరిలేదు మెడకంటసరికి నింక
నుదరబంధము నొప్పుఁ గోహాహాహా యెచ్చుల
మెచ్చువో బంగారు పచ్చడంబు
కటిఁ బసిండి కటారి కాంతి యెంతటివింత
మంజీరముల మంజిమంబు మేలు
ఉచితశృంగార మితనికి నొప్పుజూడఁ
డిట్టి చక్కనితండ్రి యెందేని గలఁడె
వలతు రీ వేంకటాచలవల్లభునకు
యోగిపురుషులు మదియందయునిచి చాల.

వ. ఇక్కరణి నక్కంజాక్షుని చక్కఁదనంబునకు మిక్కిలి చొక్కి
మఱియును.

లయగ్రాహి.

పంకజకరాంకుచ విశంకటతటీరచిత
కుంకుమపటీరరుచి సంకలితవక్షో
లంకరణకౌస్తుభశశాంకరవిలోచన ప్రి
యంకరగుణప్రకర కింకరదమర్త్యా
శంకర నుతానతశివంకర సురాహిత భ
యంకర శరణ్యాగతకళంక భువనక్షే
మంకర మునీంద్రగణ సంకథిత పావన ని
రంకుశమహామహిమ వేంకటగిరీశా !

క. సంకటము లెల్లఁ దొలఁగె వి
శంకట భవదీయవితతసతతఘనఘృణా
కంకటము గలుగమాకున్
వేంకటగిరినిలయ ! కాంతివిజిత కువలయా !

గీ. అనుచు నవ్వేంకటాద్రీశు నభినుతించి
మించి యవ్వలఁ జని మునుల్ గాంచిరంత
నంచితానందతీర్థసమర్థన సుమ
హాబలంబగునట్టి యహోబిలంబు.

క. కాంచి మునిచంద్రుఁ డచ్చటఁ
జెంచుల దొరయనఁ జెలంగి చెంచెతలకటా
క్షాంచలముల మరగిన నర
పంచాననుఁ భక్తవరదు భజియించి తగన్.

సీ. హరి యిక్కడను సామిహరియై హిరణ్యక
  శిపుఁ జీరె ఖరనఖశిఖరములను
బక్షీంద్రుఁ డిటమునస్సాక్షికంబుఁగ దపం
  బొనరించి విష్ణువాహనతఁ జెందె
గంగ నిర్జరులు డిగ్గంగఁజేయఁగ నిందు
  భవనాశినీధునీప్రథ వహించె
నబ్జాక్షుఁ డిచ్చటఁ గుబ్జామ్రభూజమై
  యమృతఫలములు దీనాళికిచ్చె

ననుచు నచ్చటి మహిమంబు నభినుతించు
కొనుచు నక్కొండఁగల తీర్థకుండలములను
దానములు చేసి మీఁది నెత్తంబు వెంట
నరిగి, యవ్వల నమ్మునుల్ హర్ష మెసఁగ.

సీ. రవణిల్లు నెచటఁగాష్ఠజ్యోతి విద్యోతి
  తారణ్యానివహమై యహరహంబు
నొనరు నెచ్చట ద్రుమజ్యోతి ఖద్యోతిత
  కీటమై ఘనగుహాగేహములను
గ్రాలు నెచ్చటఁ వాలుకాజ్యోతి సద్యోతి
  మోహితశబరసమూహమగుచు
నుండు నెచ్చట శిలాజ్యోతి యుద్యోతిత
  శృంగంబులను రత్నభంగి నెపుడు

నలరు నెచట బరంజ్యోతి యతివిశుద్ధ
తరణి మణిశబ్దబిలధగద్ధగితభాగ
యోగసన్నద్ధ బహుసిద్ధ యోగిమతుల
నట్టి శ్రీపర్వతమునకు నరిగి రంత.

క. గంగాది తీర్థజలముల
నంగంబులఁ దోలఁచి మల్లికార్జునునకు నా
రంగగిరిమల్లికార్జున
రంగత్కుసుమములఁ బూజ రచియించి తగన్.

మ. కనిరంతన్ భ్రమరాంబికన్ హరిమణీకాదంబకాదంబినీ
జనిశోభానికురుంబ నంబరచరీచంచత్కరాంభోజ భా
జనవాలవ్యజనానిలాంకుర చలాంచత్కుంతలం గాంతలం
ఘనజంఘాలమృగేంద్రవాహన నహాగ్రైవేయ శాతోదరన్

క. కనుఁగొని సాంబశివస్తవ
మున నమ్మకుటావబద్ధముగ్ధసుధాంశున్
వినుతించిన నాత్రిభువన
జనకుండును నద్భుతంబు సంఘటిలంగన్.

సీ. చుక్కల దొరమొకించుక నిక్కు శిరసునఁ
బిగినూఱు చెంగులపాగఁ జుట్టి
తఱచు వెన్నెలలీను దళుకునెమ్మోముపైఁ
దొలుపల్కులీనెడు తోడవువెట్టి

ముంగ్దులజింక ముమ్మోన పోటుముట్టును
సరవితో రెండుహస్తములఁ బట్టి
పెళపెళమను చెలుంగులరంగు లడరెడు
మూఁడువన్నెలపట్టు మొలను గట్టి

కేళ్లుఱుకు ముత్తియఁపుజాయ గిబ్బనెక్కి
చారుతరహారశృంగారహారి యగుచు
ధారుణీధరరాజనందనయుఁ దాను
నమ్మునీంద్రులప్రోలఁ బ్రత్యక్షమయ్యె.

గీ. ఇట్లు సాక్షాత్కరించి యా ఋషులఁ గాంచి
దాంతిఘనులార! మీకు వరాంతికనుతి
మెచ్చివచ్చితి నిచ్చలు నిచ్చ హెచ్చు
కోర్కెలెల్లను మీకుఁ జేకూరుఁ గాక!

గీ. ఇదియుగా దెన్న నిచ్చటనెందు నెవరు
నెంతమాత్రంబు నుతియింతు రంతలోన
నేను వారి కభీష్టంబు లిత్తు వేగ
మానివరులార యీగిరిమహిమవలన.

వ. అని పలికి భుజంగకంకణుం డాలింగమధ్యంబునం బ్రవేశించె;
నంత నక్కాంచనాచలచాపస్వరూపావలోకంబున నానం
దంబు నొందుచున్న యమ్మునిచంద్రులుం గుటజప్రసూన
వాసితంబు లగు నుటజప్రఘాణంబుల నేణీడింభంబులుసంభ్ర

మంబున నక్కడక్కడ జాతి పరికొను కామధేనూధన్యధా రాసారంబులు చవిఁగొని త్రుళ్ళగింతలిడు వానివెంబడిం బరువులిడు మునిబాలికల కేళికలు విలోకించి, తదంగణంబుల మునిగణంబుల పవిత్రధవిత్రంబుల హోమధూమంబులనతి శ్యామాభిరామంబు లగు దరుస్తోమంబు లంబుదకదంబంబు లని మనంబులం బ్రేమయూర నాడు మయూరార్భకంబుల లోఁగొను నశ్మగర్భరశ్మిచ్ఛటాచ్ఛురితంబులగు భూములం గనుంగొనియుం గవకపత్రస్థానంబులం గానన సీధుకానన లగు భిల్లపల్లవాధరులు భల్లంబులం ద్రెళ్ళనేసిన తమనిసు ఘృలం జూచి సంజీవకరణిందిరుగఁ బ్రదికించి వానితోఁగూడి సంచరించు కాంచనగరుల్లక్షితంబులగు పక్షులనీక్షించియు, దత్ప్రాంతంబుల నతిశాంతంబులగు శశికాంతశిలాంతరంబుల క్రేవలం గుంభకప్రభావంబున శిలాంతరబంధులుంబోలె నిశ్చలత్వంబు నెనసిఁ భస్మితభసితోద్ధూళితాంగులగు మహాయోగుల బాగులు వర్ణించియుం దత్ప్రవర్తనమహత్త్వంబునకు నందంద డెందంబున నానందించుచు.

గీ. వింధ్యభూధరమును బయల్ వెడలి యచట
నఖిల లోకైకశర్మద మైనయట్టి
నర్మదను గ్రుంకి మునిశరణ్యంబు లగుచుఁ
బొదలెడు నరణ్యములుఁ బుణ్యనదులుఁగడచి.

సీ. ప్రతివీథిసంచరత్పార్వతీచరణాంబు
జాతనూపురఝుళంఝుళరవంబు
విశ్వనాథవిహార వృషభరాజాకుంఠ
కంఠఘంటా ఘణంఘణ నినదము
పటహారవ దభంగ భాగీరథీభంగ
సంఘుఘుమంఘుమ స్వనభరంబు
రక్షాధికార భైరవభుజాస్తంభగం
భీర ఢక్కా-ఢంఢమారవంబు
సరవి నెచ్చోటమోక్షంబుజాటు సిరుల
కాపురంబగు నా కాసికాపురంబుఁ
దఱిసి మణికర్ణికాదితీర్థముల నాడి,
యుభవుసేవించి యచ్చట నలరుచుండ.

క. ఆ కాశీశ్వరు తార్తీ[1]
యొక విలోచనమువంటు నెసఁగెడు సెగలే
పై కొనియె ననఁగ లోకం
బాకులపడఁ దోఁచె గ్రీష్మ మతిభీష్మంబై.

క. పటపటఁబగిలెం గుంభిని
తటతటఁబధికులమనంబు తల్లడపడియెన్
జటచిట నెగసెన్ దవశిఖ
కటకట గ్రీష్మం బాకింత కనఁబడునంతన్.

[1] తార్తీయాకం విలో చనమ్:

చ. బడి చనుదెంచుచాయ ధరఁ బాంథులతాపముతీర నక్కడ
క్కడఁ దరుజాలమూలములఁ గ్రమ్ముచునిల్వఁగ దానిఁ గుచ్చుకో
వడిఁ గరపాళి యొత్తి దినవల్లభుఁ డల్లన సాఁగె నాఁగ న
య్యెడనతిదీర్ఘభావమువహించెనహంబులహోమహోగతిన్

గీ. అట్టివేసవి బెడిదంపు వెట్టకతన
నేల నందంద విరిసిన నెఱియలందుఁ
దరణిపాదంబు లెడనెడఁ దవుల మెల్లఁ
దివిచికొనిపోవ దివసంబు దీర్ఘమయ్యె.

చ. ఘనతరకీచకోత్కరముఖంబులఁ దగ్గతభోగిఫూత్కృతుల్
దనరఁగ నూఁది యోషధికదంబకచూర్ణముఁ గూర్చి కొండలం
*గనకము సేసెఁ దత్సమయకైతవసిద్ధుఁడనంగ నెల్లెడం
గనగన మించె నెంతయు నఖండదవాగ్నిశిఖాప్రకాండముల్

చ. ఖరకిరణోగ్రతాపమునఁ గ్రాఁగి రసాతలభూమి డాఁగి సా
గరములు నింకెనో యనుచుఁ గ్రైకొనిచూడఁగ వచ్చిపోవుచుం
దిరుగు సవిస్మ్య దంబుదతతిం దలపించఁగఁ జేసె నయ్యెడన్
ధరణిధరాగ్ర జాగ్ర దురుదావ ముఖోద్ధత కీలిధూమముల్.

---

* ఈధూమవేధిశబ్దవేధులను:—

ధూమవేధీరసం పిష్ట్వా తేన వస్త్రం ప్రలేపయేత్ తతోజ్యోతిష్మతీ తైలే తస్యావర్తిం ప్రకల్పయేత్ । జ్వలితాం తాం తామ్రశైలే యోజయేత్ప్రతాంగతే । తద్ధూమగంధమాత్రేణ సర్వంభవతి కాంచనం । శబ్దవేధీ రసోహ్యేషా గుళికాం తేన కారయేత్ । తత్సర్వంజాయితే స్వర్ణం శ్రుతే శబ్దేనసంశయః । పాషాణవేధకోహ్యేషా పర్వతానపి తేనవై, వేదయేదగ్నితప్తాని సర్వంభవతి కాంచనం. అని మంథానభైరవుఁడు:—

ఉ. అబ్బలు వేసవిన్ ఘనగుహాంతరసీమల రేవగళ్లు మైఁ
బ్రబ్బెడు నుబ్బ సుబ్బరఁ బాటలు దప్పి మొగంబులెండఁగా
బెబ్బులు లొక్కపెట్ట నతిభీకర భాంకృతు లాచరించె నా
గుబ్బగ గొండ లెండవడఁ గ్రొంకుచుఁ గూఁతలు వెట్టెనో యనన్

క. సుడిగాలి ధూళిఁ జుట్టుచు
వడిగా నందంద తిరిగె వలయంబగుచున్
బుడమియను బరణి తెఱ తిరిఁ
గెడుకరణిం జాలె నట్టి గ్రీష్మమునందున్.

గీ. ఊష్మలత మించ నెంతయుఁ గ్రీష్మశాలి
చండమార్తాండకిరణంపు శాటి మీట
నెండమావులు గదలె నుద్దండ గతుల
మృగకులంబులు గని తృష్ణఁ దగులుకొనఁగ.

క. బడిఁ బఱమి నెండమావుల
నడుమ నపుడ కాలి లోఁ గనంబడు నుద్య
ద్బడబాగ్ని కీలముల గతి
గడుమించెన్ ధాతుపుష్పికానివహంబుల్.

గీ. పడగ పురటుల నప్పుటప్పటికిఁ గొంత
ఫూత్కృతుల పేరి గాడ్పులు పొడముచుండ
బ్రదుకుఁ గనెఁ గాక భోగు లప్పగిదిఁ గాక
యుండెనే నట్టి వెట్టచే నుడికిపడవె?

క. ఆతటి సలిలం బెందును
బాతాళము ద్రవ్వగానఁబడకుండు గరి
ఛీతిల్లు యోగిజనులకు
శీతలకుంభకము గలుగ జీవన మొదవెన్.

సీ. కమ్మవిడెంపు లేఁగారంబు గలమోవి
కండచక్కెరపానకంబు లిచ్చి
చలువతావులు గుల్క కలికిలేఁబల్కుఁగ
ప్రంపుఁ బల్కులను గర్ణములఁ జొనిపి
జీనిపన్నీరు నించిన యట్టి కుచకుంభ
యుగళంబు నక్కున నొత్తియొత్తి
పాటల సుమసౌరభంబులు వెదజల్లు
సొగసుఁబయ్యెదకొంగు సురటివిసరి

రమణు లెంతయుఁ దమతమ రమణులకును
దాపములుపాపి రోకకొంత తపనుఁడపుడు
తనదుపంట్రెండుమూర్తుల నెనసినట్లు
కొండ లవియంగ గండంపు టెండగాయు.

క. ఇటు లవ్వేసవి యెల్లెడఁ
జొటచొట నిప్పుకలు కలుగుచో నక్కాశీ
పుటభేదనంబు వెలువడి
యటు చనుచు మునీంద్రు లవల నవలద్గతులన్.

మ. తమసానిమ్నగ దాఁటి తజ్జల సముద్యద్బాలశైవాల జా
త మపారస్ఫూర్తి తీరభూరుహవిభాఘట్టంబుతోఁ గూడి సం
తమసానీకముఁ బోలె నల్దెసలు నిండంజూచి యోహోమహా
తమసానీరము నిండెఁ జెల్లదని చింతం జాల బల్కింపుచున్.

సీ. నలువంకలకు డిగ్గి పలువంకలకుఁ జాఱు
కొండవంకలు కెలంకులను నిండ
నొండొండఁ దీఁడ్రించు నుండ్రలఁ జండ్రల
బొదిగొన్న పేకితపొదలఁ దూదలఁ
జడలంటఁ బెఱిగినఁ జాలలోయలచాయ
జాళె యల్లిన లీల సందు వెడల
నాఁగినకో... ... ...
వలయంబుఁగొనలోనఁగలయబలసి
వెదురు ములుఁబూర్గు ములు రేఁగు వెలగ వేము
గలివెయుఁ జెలంగ దిగ్గజకర్ణములను
జెవుడుకొన ఝల్లికాధ్వని జీంద్ర మనఁగ
జీమదూఱని యొక వనసీమఁ గాంచి.

ఆ. మ్రాఁను లచట వాఱిమార్గంబు గానక
వెదకివెదకి యల్ల విపినభూమి
పాపటయును బోలెఁ జూపట్టు నొకతప్పు
ద్రోవ వెంటనంటి బోవు చవల.

స్రగ్ధర.

కని రామానీంద్ర చంద్రుల్ ఘనరసవదసృక్స్ఫారణాచుంచుపంచా
ననకోపాటోపచంచన్నఖరకులిశ భిన్నత్రుటత్కుంభిరాట్కుం
భనివేశోన్ముక్త ముక్తాఫల సరవిసరోద్భాసి భిల్లీమతల్లీ
ధనురాస్ఫాలస్ఫురన్నిధ్వనిజనితమృగీధావనంబున్ వనంబున్.

క. కనుఁగొని యోహోహో! యీ
వనమహిమము లేరికైన వర్ణింపఁగా
జను నే, యటంచుఁ బలుకుచుఁ
మునులందఱు నవ్వనాంతమున నంతంతన్.

సీ. తోరణంబులుగ వీథుల నారఁగట్టిన
యుప్పుగండలకు నొండొండ దిరుగు
పులుగుల ఱెక్కగాడ్పులఁ జాల నెగసెడు
పసరంపుఁ బొలకంపు ముసురుకొనఁగ
బసివట్టి నలుగడఁ బఱచిన మెకముల
పచ్చితోళ్ళను బాడ్లఁ ద్రెచ్చిపెట్టుకు
బలుజాగిలంబుల భౌభౌ రవంబులఁ
గొంకి పంకములోన ఘుర్ఘురించి
పరువులిడు సూరపందుల ముటికిగవులు
చేఁప తట్టలఁ గదురుతోఁ జెనసిచుట్టఁ
గూఁతవెట్టిన జనుల వాకొలుపఁజేయు
భయముగొల్పెడు నొకబోయపల్లె గాంచి.

క. చుట్టును బసరపుఁబెమ్మల
తెట్టలు చూచినను మదికి దిగులయ్యెడు హా
కట్టిఁడి దైవం బిచ్చటి
కెట్టు మనలఁ దెచ్చె దాఁటు టెట్లొకొ యనుచున్.

క. చండాలవాటికయు నిటు
లుండునె యీరోఁత గన్న నొక్కటఁ బ్రేవుల్
గుండెలు నిలువక వాంతికి
నొండరిగెడు కర్మఫల మహో యిటు లుండెన్.

క. నెఱి చెదర కిరాతుల ముం
దఱ నైనం బోవవచ్చు దయమాలిన యి
క్కఱకుఁగిరాతుల ముందఱ
వెఱవక చనఁ బోల దిచట వెఱ వెయ్యదియో.

గీ. అనుచుఁ గరములు మొగముల కడ్డమిడుచుఁ
గోసినటువలె మనసున రోసిరోసి
వ్రాసి యుమియుచు సుడియు దుర్గంధమునకు
నాసికలుమూసికొనుచు సన్యాసివరులు.

చ. మిడిమిడియెండ కొట్టునను మేనులు పెట్లుచునుండ నేలపై
నడుగుల దిమ్మఁకుమ్మువలె నంటుకొనన్ వడిఘుర్మతోయముల్
జడిగొనఁ గా జటల్ గడవసంబులు మోవఁగ లేకపోవ న
య్యెడనొకబోయదాయవలె నెక్కడనుండియొ యద్భుతంబుగన్.

క. బడి నేఁగుదెంచి యుఱుమని
పిడుగుంబలెె నిప్పు లురులు బెడిదపుఁజూపుల్
గడలను జడిగొనఁ గడువడిఁ
బొడమెడు తర్జనల నడవిపులుఁగులు బెగడన్.

చ. కటినటియించు నీలుబలుకాసె యు నల్లని మేనుఁ జిమ్మఁజీ
కటి ఘటియింపఁ జేత విలుఁ గైకొని మేఘపుఁబిల్లవోలె న
ట్టిటు శరపంక్తు లడ్డముగ నేయుచు డాయుచు వచ్చివచ్చి య
జ్జటికులసార్వభౌములను సాఁగఁగ నీ కరికట్టి నిల్పుచున్.

క. నిలునిలువుఁడు మీ చేతం
గలసొమ్ముల నెల్ల నిచ్చి కదలుఁడు నాతోఁ
జలపట్టిన మిము నందఱఁ
బలుచట్టులమీఁద నుతికి పారన్ వైతున్.

గీ. అనిన సమ్మానులడిఁకిన నటు కిరాతు
బులుకుపులుకునఁ గనుఁగొని పలుకకున్న
బెదుసుఁజూపిన గాని యేయుడుగ గుడుసు,
బాఁపనపిసాచులకు భీతిదోఁప దనుచు.

సీ. తోలుదొల్తఁ గుప్పె నోలలు గొన్ని పై నేసి
యవినెట్టుపడిపోవ నాడు గఱచి
గన్నెరాకుములుకుల్ గొన్ని సూటిగఁ బన్ని
యవిపైకిఁ దేల నహంకరించి

యీ రేఁడుచిలుకల గోరులంటఁగఁ జెంది
యవియు వమ్మైనచో నదరిపదరి
పారావతమ్ములు పదియైదు నిగిడించి
యదియును దప్పిపో నాగ్రహించి

యిన్ని నాళ్ళకు నాచేత యేటుదప్పె
నౌర ! యీజడదారుల కంపతప్పు
గలదు గాఁబోలు ననుచును గరకు చుఱుకుఁ
జూపు లదరంగ నటువాని చుట్టువారి.

సీ. జడలచుట్ట కుదిర్చి మెడలపై మోచేత
గుప్పుగుప్పున సారె గుమికిగుమికి
కక్షపాలలుచించి రక్షకేలను ముంచి
జడియంగ మొగములఁ జల్లిచల్లి
సలిలంబు గళగళ తలలమీఁదటఁ బోసి
బుఱ్ఱకాయల నెత్తి పొడిచిపొడిచి
కడవసంబుల రెమ్మ పెడమర్లుగాఁజుట్టి
కూనువోనడిపిపుఁ గొట్టికొట్టి

యిట్లు బాధించి శోధించి యెంచు నొక్క-
పచ్చపై కంబుగాన కప్పచ్చిబోయ
నేఁటి తెరవాటు పసలేక దాటిపోయె
ననుచు వెసవారి పిసమాని యవలి కేఁగి.

గీ. వింటికొప్పునఁ జేయూఁది విన్నఁబోయి
యుసుగుసురటంచుఁ గలఁగుచునున్న వాని
చంద మీక్షించి యప్పు డాశాంతమతులు
మునులు పలికిరి చేసాఁచి మనికితమున.

గీ. తాపసుల మమ్ముఁ బసులచందమునఁ గొట్టఁ
జేతు లెట్లాడె నిదియేమి చేటు నీకుఁ
ఘాతకుడఁగాఁగ నెన్నాళ్లు బ్రతికె దీవు
రాతఁ జేసిరె యోరి ! కిరాత నిన్ను.

క. ఇటుమును పు నీవుచేసిన
పటుసాహసములకు నెల్ల ఫలమగు నోయీ !
జటివరుల నిటులఁ గొట్టితి
కటకట ! యిఁకనైన దురితగతి మానవుగా.

క. ప్రాయము జలకల్లోల
ప్రాయము కాయంబు నస్థిరం బిందులకై
రోయక దురితమె తపమని
పాయక చేసెదవు నిందపరఁగఁ బుళిందా.

వ. అనిన నాలుబ్ధకుం డతిశుద్ధస్వభావుల సల్లాపయోగంబున నుల్లంబునం గొంత శాంతి పల్లవింప వారల కిట్లనియె.

గీ. చేలదపసులార యాలిబిడ్డలకుఁగా
గాఁకనావటించ గాన విడిసి

విల్లు నంపకోల లెల్లను గైకొని
యున్న నాకుఁ బాప మెుదవు టెట్లు?

వ. అనిన నత్తాపసాగ్రణు లెట్లైన పీని ననుగ్రహింపవలయు నని మఱియు నిట్లనిరి.

క. ఓరోరి నీవుచేసిన
ఘోరపుఁబాపములు నీవుఁగొడుకులు నాలుం
జేరఁ బడి పంచుకొందురొ
వారికి బని లేక నీక వచ్చునొ చెపుమా.

క. అన విని వారి ముఖాంబో
కనమున జ్ఞానంబు పొడమఁగా శబరుం డో
మునులార! యిత్తెఱం గా
లిని బిడ్డల గొబ్బునం దెలిసి యేనత్తుః.

క. అదె పల్లె దవ్వు లేదిటు
కదలకుఁ డేవచ్చుదనుకఁ గాదని యవలం
గదలిన నాలాగు నెఱుం
గుదు రే కదయంచుఁ బలికి గొబ్బున జనియెః.

మ. చనిమార్గంబున నేణవర్గముల నేచం బోక లక్షించి ప
క్షినికాయంబులఁ గొట్టఁగోరకమదిం జంతాభరం బెంతయుం
ఘనమై యెక్కఁగఁ బక్కణంబునకు వేగంబోయియేచక్కఁ జ
క్కనితాటిటికి నేఁగి ప్రేకమగు కాఁకః వెచ్చగా నూర్చుచుః.

క. విలునమ్ములు నటువైచుచు
నలసత నొక జింకతోలువందునఁ గూర్చుం
డిల్లప్రాయుమఁ దనపాపము
దలపోయుచు నెమ్మనమునఁ దల్లడపడుచున్.

చ. కుదురుగ జంగసాఁచి చనుగుబ్బలు మీటుగఁ బాలుటాకుఁబ
య్యెద పాదలంగ నెన్నుదురొకింత చెమర్పఁగ మేచకాళి నే
ర్పుదొరలఁ బాడి చందనపుగోలున నేనుఁగుఁ గొమ్మురోఁకటన్
బ్రిదిలెడుకొప్పుతో వెదురుబియ్యముగుప్పనిజప్రియుంగనన్.

క. రావే యనిపిలిచిన నది
వేవేగన్ వదలు కొప్పు విప్పును జన్నుం
గ్రేవల వలఁగొను కెంపుం
దావడముల యొప్పఁ జొప్పదవఁ జనుదెంచెన్.

వ. ఇట్లు చనుదెంచినయయ్యంగనం గనుంగొని యక్కిరాతుండు

క. ఓపడఁతి! తానొనర్చిన
పాపంబులు దలఁప నీకుఁ బనిగలదో నా
కేపనియొ కాక చెలిసగ
మైపరఁగునో నాకుఁ దాఁచ కంతయుఁ జెపుమా.

క. అనవిని యచ్చెలి నగుచు
న్విను నాయక! తలఁప నాకు నీదగు పాపం
బునకుఁ బని లేదు నీప్రో
పున నెంతయుఁ గుడిచి కట్టి పొసఁగుట కన్నన్.

చ. తప్పులకు వారికెవ్వరికతంబున నీవెర వప్పుదీసి తె
త్తువో కాని తెత్తువో తెరువుదోఁచుచుఁ దెత్తువో జూదమాడి తె
త్తువో చని తెత్తువో యదియు దోసమొ పుణ్యమొ నాకు నేటికా
ఠవఠవ నీవు దెచ్చినవి డాఁచక వంచఁగఁ బాడి నిచ్చలున్.

క. అనవిని మనస్సు చివుకురు
మనఁ గొడుకులఁ బిలిచి యట్ల యడిగిన వారుం
జనని పలికినటు పల్కిన
విని యచ్చెరు వంది చాల వెడవెడ వగచున్.

గీ. మోసపోయితి నిన్నాళ్ళు నాసఁదగిలి
యాలుబిడ్డలుఁ దానుఁ జుట్టా లనంగ
నెవ్వ రెవ్వారలే యూరికేని త్రోవ
వీరి కేఁబాటుపడుటెల్ల వృథయ యనుచు.

క. దోసమునకుఁ బని లేదట
నాసొమ్ములు వీరికిం దినం బని గలదే ?
రోసితి సంసారముఁ వెగ
గోసితి మొదలంట బంధుగుల తగులెల్లన్.

వ. అని తలంచి యన్నిషాదుండు సన్యస్తసమస్తసంసారుండగుచు నానాసుకృతవాసనావిలసితంబగు ననూనజ్ఞానామృతాపాదనంబున మోదంబు నొందుచుఁ బుత్రమిత్రకళత్రాది సంగమంబు తొఱంగి, క్రమ్మఱ నమ్మునులపాలికిం జని యందండ వందనంబులు గావించి యంజలిపుటఘటితనిటలతటుం

డగుచుఁ దచ్చరణ రేణుసంస్పర్శనంబునం బాటిల్లు వాక్పావ వంబున నో మునీంద్రులారా! సకలకలికర్శనంబగు మీసం దర్శనంబునం గృతార్థుండనైతి; నాజననంబు సఫలంబయ్యె; నాజవంజవభంజన స్వాతంత్రంబగు నొక్కమంత్రంబు నాకు పదేశింపుఁడనుచు సంతసంబునం బునఃపునఃప్రణామంబులా చరించిన, నవ్వాచంయములు న్వనేచరుని సమీచీనధీచాతు ర్యంబునకు నాశ్చర్యంబు నొందుచు మున్ను వీడెన్నితపం బులు సలిపెనో యాటవికుండయ్యు సత్కర్మంబు వాటింపం దలంచె నెంతటి ధన్యుఁడని సంతసించి, సర్వవర్ణసాధారణం బును నఖిలమంత్రఫలదంబును లోకాపారదోషహరహితంబును దేశకాలనియమానుపేతంబును సత్యకామంబును శ్రుత్యభి రామంబును మనుసార్వభౌమంబును నగు రామనామంబు కాని వీనిం బవిత్రుం జేయు వేఱొక యుపాయంబు లేదనియు నేతాదృశులకుఁ బ్రతిలోమంబుగా నుపదేశింపవలయు నని విచారించి యాదండ నొక్కతీర్థకుండంబున నక్కిరాతు సుస్నాతుఁ గావించి సంభావించి.

పంచచామరము.

కిరాత రాఁ దలంపు హత్తి కేవలంబు భక్తిమై
మరామరా యటంచుఁ బల్కు మా యనుగ్రహంబునన్
బరాకు రాదటంచు రామమంత్ర మిచ్చి యంతటన్
ధరాధరాధిభూవిభూతి దర్శనాభిలాషులై.

క. చని రవ్వల నమ్మ్రులును
వనచరుఁడును వారి బుద్ధివదలక మదిలో
ననుదినము కందమూలా
శన మొనరించుచును నితరసంగరహితుఁడై.

సీ. నుదుటజేగురుబొట్టు పదనింకఁ గాదని
తులసిమృత్తిక నూర్ధ్వతిలకమిడియె
సెలసువిల్లువహించు కెలసంబుగాదని
వేణుకుండిక నొందు పాణిఁబూనె
సొగసునున్ననికోర సిగసూటిగాదని
నిడుదపెన్నెరులెల్ల జడలుదాల్చె
*నిండుగాటపునీలి దిండుగాదని కటి,
బలుచని నారచీరలు ధరించె
దినము తమసాతరంగిణీ తీర్థమునను
స్నానమొనరించి యత్యంత శాంతిమెఱయ
మౌను లుపదేశమిచ్చిన మంత్రమెపుడుఁ
దపముసేయుచు నక్కిరాతప్రభుండు.

క. ఈసరణి వాఁడు సకల
వ్యాసంగము మాని మౌనివర్తన నుండన్
వేసటచే వీఁ డెక్కడఁ
గాసింబడె ననుచు వానికలవారెల్లన్.

---

* నీలిదిండు "పొయిదలనీలిదిండ్లొలికె బూడిదముండలబంతి" దశ ౫-౫ (తాళపత్రప్రతి.)

క. చెట్టుల పుట్టల గుట్టల
చుట్టుల నందందు వెదకి సొలయుచు నొకచో
నట్టడవిలోనఁ గదలక
చెట్టుంబలె నున్నవాని చెందముఁ గనుచున్.

క. నట్టడవిఁ జుట్టుకొండుకై
కట్టెదుటన్ మనము నిలువఁ గాఁ జూడఁడు తా
నిట్టిట్టు గాఁపనదయ్యము
పట్టెనొ యీరావినుండి శాపురె! వీనిన్.

క. ఇయ్యఁడవి వీని నే బలు
దయ్యంబులు వేసెనొక్కొ? తెరలకయుండెన్
డయ్యెఁ డొకింతయు మనతోఁ
గుయ్యనఁ డోల్లండు కన్నుఁగొన తెలివంగన్.

సీ. నెమ్మిసించెపుదండ గ్రిమ్మి చుట్టెడుకొప్పు
జడలుదాల్చుట కెట్టు గడలుకొనెనె?
పచ్చికస్తురిబొట్టు పసమీఱు నెన్నొసల్
సుద్దరేకలచుక్క దిద్దఁబడెనె?
తడవిల్లొకప్పుడు విడువనిచేతుల
మోముచూపెడునట్టి ముట్టుగనెనె?
యడవిలోఁగడువడి యుడుఁగని యడుగులు
గదలక యీచాయఁ గుదురుకొనెనె?

యొకట చెడి నీని నెవ్వఁడో యంకకాఁడు
తప్పుసుద్దుల బుద్ధులు తగులుకొలిపి
బోయజాతికి వెలిగాఁగఁ బాయఁజేసి
నాలుబిడ్డలు మనుమలు నలియఁజేసె.

వ. అనివానిం జేరుకొని యందఱు మఱియు నిట్లనిరి.

ఉ. దాయలుగూడి యెవ్వరు వితా నినుమాతలఁగాఁగయుండ ని
మ్మాయలు పన్ని రింతచలమా తలమానిసి వింటవింట నీ
వేయఁగ నేరవో మలల నేమొనలం దిరుగాడ నేరవో
బోయతనంబు వీడఁడిన పోయెఁగదా మగవాసి నమ్మఁగన్.

క. సాము దిగవిడిచి యొడలిటు
సాముగ నట్టడవి నిదుర సహిమాని యయో
జాము దిగఁగాళ్ళ నెవిమిది
జాములు నిటులుండ మనదు జాతికిఁ దగునే.

సీ. కన్నులుదేఱవని గండబేరుండంపు
నిసువుల నెవ్వరునేర్తు రరయ
నేనుంగుతల పొలసెవ్వరు దెత్తురు
పెంచినసింగంపు పిల్లలకును
కవిసినదొడ్డిలోఁ గాఱెనుపెంటుల
దట్టించి యెవ్వారు గట్టఁగలరు
పులులకూనలకు రేపును మాపుఁ దగునట్టి
మేపులెవ్వరు దెచ్చి మేపువారు

ఇంటనీవటు లేకున్న నిట్టిపనులు
కుఱుచబుద్ధి తలచేనొనె? కొలము వారు
చాల నెగ్గింప నామముచాతినుదుట
నుమటుతనమొల్లమాని యిట్లుండఁదగునె.

ఉ. కానకు నేఁగి వింతరుచిగల్గిన పిట్టలుఁ జెట్టు జున్నులున్
దేనెలు చారపప్పులును దెచ్చుఁగదా యికనంచు గూళ్ళలో
గూనలు వోని నీకొడుకుఁ గట్టులు నీచను దెంచుత్రోవఁ జూ
పానఁగ నిల్తురయ్యెడలు హా! మముఁబోంట్లకుఁజూడవచ్చునే.

క. గువ్వకలుకుట్లు మెకముల
క్రొవ్వుల బారుగులును గునకుగును లేయుటయు
న్నివ్వరికూడును నింటం
బువ్వంబునఁ గుడుపకిట్లు పొక్కందగునే.

ఉ. బోయమిటారిగుబ్బెతలు పున్నమవెన్నెల బైట నీవయిం
బాయని బాతి కిన్నరలు మీటికి మీటుచు నీప్రతాపమున్
హా! యని చొక్కిపాడ వినవా కనవా మనవారిఁ బాసి నీ
వీమొహ నొంటినుండఁ దగవే తగవే చనుదెమ్ము వీటికిన్.

సీ. కులుకుగుబ్బలతోనె కురువిందపేరులు
గులియుచుఁ బెనఁగొని గొడ్లిఁజూప
దంతంబుఁగమ్మల తళుకులు పలచని
చెక్కుటద్దంబులఁ జికిలి సేయు

బగడలరతనాలు బవిరెలు పికిలి పూ
దండకొండొండఁ గై దండ యొసఁగఁ
గదలుఁగొప్పునఁజుట్టుఁ జెదరిపారెను మల్లె
మొగ్గలు తెలినిగ్గు మ్రుగ్గులిడఁగ

నడవిడదడవిల్లుఁ గైకొనియుమ్ముఁ దొడిగి
పొంచి మైవంచి నినురెచ్చరించి మంచి
మొకముఁబడనేసి నిచ్చలు మెచ్చుఁజేయు
నట్టి నాయకురాలిఁ బాయంగఁదగునె.

సీ. దుప్పులఁబడనేసి యుప్పుఁగండలు చేసి
చప్పరింపుచునుండుఁ జవులుమఱచి
మదహస్తినదలించి యదిహస్తిరాఁబొంచి
యెదనాటుకొననేయు నేటుఁదుడిచి
పచ్చికస్తురిమేన హెచ్చివాసనలీన
రంగులేయుచునుండు రహిందొలంచి
మింటిమ్రాకులనంటియుంటి మ్రాకులువ్రాకి
జుంటితేనెలుగ్రోలు సొంపుమాని

నారచీరలుగట్టి యన్నంబుదట్టి
గాలిమెసవుచు నాతిపై బాళిలేక
జపము వ్రేళ్లను నెన్నుచు జాతిపిడిచి
బాపలనుగూడియుండుట బాతియగునె?

గీ. తెల్లవారిన గుండగ్గి కోళ్ళలీల
నీళ్ళమునుఁగుచు నోడలెల్లఁ దెల్లఁబాఱి
నిట్టుపాసంబులనుగూడి నెవ్వఁదోడరు
వెడగుబాపన తగులునఁబడితివేల ?

క. ప్రతిచెడ్డ బీదబాపని
గతి నిట్లుండంగఁదగునె ? కటకట మది ! నీ
వెతనెంచవు మనకులమగు
మతమెంచ వోకింతరాతమిలిచిరో ? నిన్నుఁగా.

వ. అని యివ్విధంబున నావ్యాధులెల్ల మహావ్యాధులుంబోలె బాధింపఁ జయ్యన సాధారణాగాధ బోధైకనిధానుండగు శబరనాథుం డిను.

క. కనుఁదెఱచి నవ్వి యేమియుఁ
బనిలేదని ముందుమీారు పలికితి రిపుడే
పని కిటువచ్చితి రిందఱుఁ
జనుఁడెఱుఁగుదు మీాదుమాయ జరగునె ? యింకన్.

గీ. తండ్రి రాముఁడు జనకజ తల్లియెల్ల
బంధులును నాకు నాస్వామిభక్తులెన్న
నింతవాఁడను నాకిందు నెదురుగలదె ?
సకలజగములు నేలుదు సుకరముగను.

క. మీ రెవ్వరు ? మే మెవ్వరు ?
నేరము లెంచక చనుండు నిలువక యెటకే
శ్రీరఘుపతియే నాకు న
కారణ బంధుండు గురుఁడు గణుతింపంగన్.

క. కటకట ! జననంబులు వే
రఁట గుణకర్మాదికంబు లఖిలంబులు వే
రఁట చనియెడుత్రోవలు వే
రఁట యిది యటమటపుఁగూట మనికనవలదా.

క. సతు లెవ్వరు సుతు లెవ్వరు
హితు లెవ్వా రేటివఱద నెందేనొకచో
జతగూడిన కాష్ఠంబుల
గతి నించుక గూడివిచ్చి కదలుదు రవలన్.

క. అనియాశ విరుగనాడిన
విని యందఱుఁ జనిరి తాతవేసినగతి న
వ్వనచరుఁడు నంత నంత
ఘనతరబోధావధాన రంజితుఁడగుచున్.

సీ. సరసిజాకరముల సరసిపద్మాక్షముల్
పరిపక్వముగ నేరుపఱిచి తెచ్చి
పురుషయోగ్యములైన పూసలువరికించి
ముఖములుముఖముల మొనయఁజేసి

గద్య.

ఇది శ్రీరామచంద్రసాంద్ర కరుణాకటాక్షలబ్ధ సిద్ధసారస్వతవిశేష, నిరర్గళ వాగ్వైభవాశేష సరససాహిత్యకళాభోజ, సత్యసంభాషిత ముఖాంభోజ, సకలసామ్రాజ్యధౌరేయ, నిత్యవితీర్ణి ధారారాధేయ,నిరతానారితాన్నసత్రసంతోషితప్రతిదివసపంచాశత్సహస్రభూసుర, బహువారావర్తిత మహాదానవైభవావర్తిత కీర్తిభాసుర, నిజనామాంకితాకలంకవస్తుసమగ్ర బహుళాగ్రహారభూషిత, చోళధారామండలనిఖిలభోగవిభవనిర్జితాఖండల సాధితసముద్రాంతరద్వీప పరనృపాలసంస్తుతప్రతాప, నేపాళభూపాలస్థాపనాచార్య, కర్ణాటరాజపూజనీయధౌరంధర్య,రామసేతు శ్రీరంగవిజయరాఘవపురకుంభకోణాది దివ్యస్థలప్రతిష్ఠాపిత రామభద్రసర్వజనసంభావిత, గాంభీర్యముద్రావినిర్జితసముద్రసదాశ్రితభరణ దీక్షాదక్షదక్షిణసింహాసనాధ్యక్ష, రాజాధిరాజసన్నుతాసాధారణశౌర్య దిగంతప్రసిద్ధతరౌదార్య సుజ్ఞానజనకసతతసంసేవితజనకపోషితవిద్వత్కవియూథ, భువనశోభితగుణసనాథ, బలవత్ప్రతిపంథిగృహీత సామంతమహీకాంత విమోచనశ్లాఘనీయబాహాబల, మూర్తిమాంబాగర్భశుక్తిముక్తాఫల, చినచెవ్వనృపాలపుత్ర, సజ్జనస్తోత్రపాత్ర, రూపరేఖావిజితకుసుమసాయకసకలధర్మసంధాయక,రఘునాథనాయకప్రణీతంబైన వాల్మీకిచరిత్రంబను మహాప్రబంధంబునందు

ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

వాల్మీకి చరిత్రము.

తృతీయాశ్వాసము.

శ్రీ జనక నందనావన
క్షోజప్రవిలిప్తమసృణఘుసృణక్షోద
భ్రాజత బాహాభ్యాంతర
రాజ నయకలాకలాప రఘుకులదీపా !

వ. అవధరింపు మప్పర్వతుం డమ్మునుల కిట్లనియె. నవ్విధంబున నాశబరనాథుండు.

క. బాలునిలీల న్మత్తుని
పోలిక నితరంబు బుద్ధిఁ బొడమక యతఁడు
ద్వేలాత్మానందస్థిర
శీలుండై ఘోరతపము సేయుచు నుండెన్.

క. అతని శిరంబున నీవృతి
హాతపటురవవహ్నిజాల మద్భుతధూమ
ప్రతతులతో నుద్ధతమై
యతర్కితోపప్లవంబు నడరంజేసెన్.

చ. ఉగమున నంబయుంచుఁ జను లుల్లములంగడుఁదల్లడంబులన్
బొగులఁగఁగొన్నిదిక్కులఁ గపోతకపోతసమూహధూమ్రమై
పొగయుచుఁగొన్నిదిక్కులఁబ్రభూతశిఖాచయమంటమింటిపై
నెగయుచు నన్నిలోకములు నేర్చెఁదదీయతపోగ్నిమిక్కిలిన్.

క. గుజగుజలాడుచు వెడలిరి
గజగజ వడఁకుచును మౌని గంధర్వాదుల్
నిజవసతులు తద్ధూమ
ధ్వజకీలవ్రజము లన్నివంకలఁబర్వన్.

క. ఇక్కరణిఁ దత్తపోరణిఁ
బిక్కటిలిన వహ్ని లోకభీకరమగుచున్
గ్రక్కున దివి కెక్కిన మదిఁ
బొక్కి పురందరుఁడు బ్రహ్మపుత్త్రునితోడన్.

ఉ. చిత్తజవైరి ఫాలశిఖిచే జగమెల్లను వెచ్చఁ జూచెనో?
యిత్తెఱగంటి పట్టమున కేనిటు లుండక యుండనివ్వఁడే
నెత్తులువెట్టెనో మఱియు నేకతమో వివరింపు మయ్య! నా
కిత్తెఱఁ గంతయుం గృతరమేశ్వరనందన! బ్రహ్మనందనా.

చ. అన విని నారదుండు మది నారసి 'యిట్లనె నోసురేంద్ర! భూ
మిని దమసానదీతటిసమిద్ధవిశుద్ధగుణప్రసిద్ధుఁడౌ
వనచరుఁ డొక్కరుండు రఘువల్లభుఁగూర్చితపంబు సేయుచుం
డ నతని వేఁడి మిట్లు భువనంబులఁబొక్కఁగఁ జేసె నెంతయున్.

వ. అక్కిరాతవరం డనారతసీతారమణస్మరణప్రభావంబునం జెంది యనిందితాచారుం డగుచుఁ సరవిందభవాదిపదంబు లతితుచ్ఛంబులుగా నెఱింగి యితరేచ్ఛఁ దొఱంగిఁ స్వచ్ఛేతర స్వచ్ఛంద పరమానందభూయంబును, సకలచ్ఛందోభిధేయంబును, మునిభాగధేయంబును, భక్తజనవిధేయంబును, రామనామధేయంబును, నగు నొక్కరూపధేయంబు నిరంతరధ్యేయంబనితలంపుచు నున్నవాఁడతనివలన నీకుభయంబు లేదు పురందరా! అని పిలిచి డొందంబునఁ జేయిడి సుఖంబునునుండు మనిన నొక్కింత ప్రసన్నముఖుం డగుచు శతమఖుం డమ్మునిశేఖరుం గనుంగొని.

సీ. నముచిజంభవిజృంభణము చించి మించిన
కతలు వ్రాసిన భిత్తికలు సెలంగ
సంతానమంజరీసంతానములు గూర్చి
కనుపట్టు పట్టు మేల్కట్టు లమర
గంధర్వభామినీగాంధర్వసంగతి
ఘుమ్మను పసిఁడిటంకులు వొసంగ
కడలలోకములు నిల్కడలు గన్గొన వచ్చు
రమణీయమణిజాలకములు దనర
నిర్మలప్రభ మీఱు సుధర్మయందుఁ
జుట్టు నుచితాసనంబుల సురలు మునులుఁ
గ్రమ్మఁకొని కొల్వ ఘనవైభవమ్ము మెఱయ
నిండుకొలువున నుండి యాఖండలుండు.

ఉ. కన్నులపండువౌ నొక యగారములో రతనాలమేడయో
రన్నను గెంపుటందు నెలతాలమెఱుంగుటరుంగుమీఁదఁ దా
నన్నలకూబరుండును మనోహరలీలల నెత్త మాడితే
పన్నిదమంచుఁబంతములువల్కుచునుండె సురంభఁజూచుచున్.

గీ. ఇందుకొలువుండి యమరవిభుండు నిన్నుఁ
బిలిచి తెమ్మనె రమ్మని పలుక రంభ
రమణుకై దండకొని యొయారంబుమీఱ
జగతి వ్రేల్మిడిగై సేసి సఖులుగొలువ.

సీ. నునుముత్తియపుతీవ పనికుట్టు కనకట్టు
పట్టుచన్కట్టు సంభ్రమముఁజూప
నిండు చందురుకావి నెరికె చే రంగారు
కడవన్నె బంగారు కాసెయొసఁగ
వలిచుట్టి పూదండ వెలిచుట్టు గననొప్పు
కప్పు చిప్పిలు సాముకొప్పు దనర
ఝుళఝుళంఝుళనాద హాళహాళితంబైన
బిరుదు వజ్రపు జల్లిపెండె మమర
మాటికిని మ్రోల జయడిండిమంబు మొరయ
రయము భయమును నయమును ప్రియము నమర
నమరవల్లభు కొలువున కరుగుదెంచె
రంభ సన్నుత నాట్యసంరంభయగుచు.

వ. ఇట్లరుగుదెంచి.

క. అమరీజనకరచాలిత
చమరీవాలానిలాభిచంచల దలక
భ్రమరీ సంయుతుఁడై వి
భ్రమరీతి చెలంగ హరి విరాజిలుచుండన్.

క. కనుఁగొని సమ్ముఖమునకుం
జన కటులే తెంచి వచ్చి సవినయ గతులన్
మును లోచనరుచి వీచిక
ల నీలములు వడసి చుట్టులన్ వైచి తగన్.

క. కరకంకణనిక్వణములు
బెరయఁగఁ దగ మ్రొక్కి లేచి పిఱిఁదికిఁ జని ని
ర్జరవల్లభు ముందఱఁ జం
దురుకావి చెఱంగుకప్పుతో నటునిల్చెన్.

క. నిలిచినఁ గనుఁగొని సురపతి
పలికెం గమలాస్యలాస్య పరిచితి నీకుం
దులలే రెచ్చట నచ్చర
చెలువలలో నిది జగత్ప్రసిద్ధము సుమ్మీ.

క. అటుఁగన ఘనకార్య మ్మొ
క్కటి గలిగిన దిపుడు నీవు గడఁగి మనోభూ
పటుశరలక్షణమగు నీ
కటాక్షవీక్షణము చేత గాఁజేయదగున్.

చ. అన విని రంభ జంభరిపునాననముం గని స్వామి! నన్నుఁ జే
సిన బహుమాన మేమనుచుఁ జెప్పఁగ నవ్వి సమ స్తదిక్పతుల్
విని మది మెచ్చిరయ్య పదివేలువిధంబుల నట్టి నన్ను నీ
సొనరఁగ దిట్టినట్టి యలయూర్వశి గర్వము నొంచిరందఱున్

క. మొన్నటి యుత్సాహము నే
డున్నం దున నీప్రతాపమూఁతగఁ గొనియే
నెన్నంగఁ గార్యములు కను
సన్న నె ఘటియింప లేనె ? జగములు మెచ్చన్.

గీ. అన్న మీరు నాకు మన్నించియిచ్చిన,
బిరుదుఁ బూసియమరులరుకుపడఁగఁ
గేళిలోనఁ జొచ్చియేరాఁగ నూర్వశి
యుర్వశిధిలభావగర్వయగుచు.

క. బిరుదెవ్వరిచ్చిరే యా
దొరకు న్నీకు నిఁక గీర్తిదొరకుంగద ! నా
సరిపాత్రవె నీ కెక్కడి
బిరుదని యెన్నుకొని నన్నుఁ బేర్కొని తిట్టెన్.

గీ. కొలువులో బిరుదు కాసెను నిలిచి లాస్య
కళలఁగల మేలు చూపంగవలయుఁగాక
వాకలదటంచు నెన్నేనివదరుచుండ
శిక్షఁ జేయకయుంట యుపేక్షగాదె ?

చ. భయమఱియాఁడె నెందియు సభన్నినుభంగ మొనర్తు నీపయిన్
దయగల యట్టి యర్థపతి నందనుఁడుం దలవంచ నంచులోఁ
బ్రియపడి యుండ్లనున్న దొరబిడ్డల నాడుదురే? సురేంద్ర! యూ
పయిమఱి యేమి వచ్చునో యుపాయము నేరఁగ రాదు పిమ్మటన్.

గీ. కలవి లేనివి దొరసమ్ముఖమునఁ గల
దటంచు బలుకంగ వచ్చునె ? యమరనాథ !
హారిణియనియెడు తామరసాక్షి సాక్షి
నిలిచియున్నది యదియెల్లఁ దెలిసికొనుచు.

క. లాలించి స్వామిబిరుదులు
పాలించితి రనుచు నపుడు వదరక యుంటిన్
వాళించి విడుతుగర్వము
చాలించి సనంగ దానిసరివారు నగన్.

క. అని యిట్లు రంభ యూర్వశి
దనునాడిన పలుకులెల్లఁ దప్పక యుండన్
మునుకొని చెప్పినదంతయు
విని వెడవెడనవ్వి యమరవిభుఁ డవ్వేళన్.

క. ఔరా ! యూర్వశి గర్వము
బీరము రంభకును మెచ్చి బిరుదిచ్చుటయే
నేరమె విద్యలు దెలియన్
నేరమె తనయూట నేర్చు నేఁ డేర్పరుతున్.

వ అని పలికి యూర్వశి నిచటికిఁ దోడ్కొని రమ్మని వేత్రహస్తులంబనుప వారును జనిఁయొక్క పారిసీలసౌధవీధి కాంతరాళంబగు శ్రమకూటంబున నచ్చరచెలుల కూటంబునకు నొజ్జయై నటనపాటవంబులుగరపు నత్తెఱవం గనుంగొని నేఁడు నిండోలగంబై యాఖండలుండు నృత్త్యప్రసంగంబు సేయుచు నిన్ను బిలువనంపెననిన నమ్మత్తకాశినియు నాననంబు ప్రకాశించ నేఁడు రంభాగర్వభంగంబును నేఁడు మదీయనాట్యవిజృంభణంబును నేర్పడుఁగదాయనుచు మనుగై జేసి యుల్లంబున.

సీ. వలరాజు మదదంతి తలమాళిగయనంగఁ
గలికిచన్నులఁ బట్టుకంచె లలర
రతిచేతిజీనిసురఁటి యనా నిదియనంగఁ
గళుకుబంగరువ్రాఁత కాసెమెఱయ
శృంగారఫణిఫణాభంగిఁ దామెతుచుట్లఁ
గప్పుమీఁజెడుసాము కొప్పుదనర
నంఘ్రిపద్మముచుట్టు నతివలయంబుగా
సీలాలసరపణల్ సీటుసూపఁ
బసిఁడిటీఁగెకునార్చిన పటికవోలెఁ
జిటులుగందంబు నెమ్మేన జిగి దొలంక
నృత్తవేషంబు మిక్కిలి బిత్తరింప
వచ్చె నూర్వశి సకియ లిర్వంకఁగొలువ.

ఉ. వచ్చి జోహారుసేసి నిలువన్ సురనాథుఁడు చూచి రంభతో
మచ్చరమేటికిన్ ? బిరుదుమాటలకుం బనియేమి ? నీకు నీ
పెచ్చులువల్కనేల నినుఁబెంచినతండ్రికిఁ గీర్తిమిక్కిలిం
దెచ్చితి విద్యగల్గుటకుఁ దిట్టుటయే ఫల మింతచాలదే.

క. అని యిటునింద్రుఁడు పలికిన
విని యూర్వశి కేలుమొగిచి వినయంబున నో
ఘనవాహన; యెదురాడం
జన దైనను విన్నవింతు సర్వజ్ఞనిధీ !

క. ఇన్నాళ్ళునన్ను మిక్కిలి
మన్ననఁగావించి చాల మంచిన దీవే
కన్నడుగుసేసి తేమని
విన్నపమొనరింతు నీకు విబుధాధిపతీ !

క. నాకాధిప; యిటురంభన్
నాకుం బ్రతిసేయుటకు మనంబలరెఁ దగున్
లోకమున రెండుగల్గినఁ
గా కరయఁగ నొకటిమేలు గానందగునే.

ఉ. ఏలినవారుమెచ్చి బిరుదిచ్చినవార్తలు విన్నదానవై
తాళితిఁగాక తాబిరుదుఁదాల్చితినంచు వహించెనోక్కొ నా
వేళనె యందఱుంగనఁగ వే బిరుదుల్ తెగఁగోసి దానిచే
వ్రాలఁగనీడిపించికొని వత్తుఁజుమీ యిటకున్ సురోత్తమా.

చుట్టును మిట్టిపడ దీనిఁ గొట్టించకయుంటి నేని హరిపట్టినే
యని దట్టించి కరంబున నురంబుఁ దట్టిదట్టి చెఱంగురంగునీ
లంపుఁ గుచ్చులు విచ్చలవిడిం జెదరి పరవంబదరి పదరింఖన్మ
ణిపుంఖితసింహాముఖబిరుదనూపురంబులు బిట్టు మొరయ
రయంబడర నడుగులు దాఁటింపుచు విద్యావిశేషంబు బాటిం
పుచు నెడనెడం జగడంపుజడదారి దనదారిం జూపువరపి యో
క్కింత ప్రక్కి తెగయం జొక్కినగుచుఁ గ్రుక్కిళ్ళు మ్రింగుచు
మెడనిక్కించి కుంచెసారించు నెపంబున నెచ్చరింప మిగుల
మచ్చరింపుచు సంరంభంబున రంభం గదసి యిట్లనియె.

చ. హాహహూహుఁ డిచ్చినం బిరుదులం దుటపాడితె నీకు రంభ సా
సరిగన దేశి శుద్ధబహుచారుల నాడఁగలావె యంచు వే
సరిగ మెఱుంగుటంచు వగచందురు కావి మెఱుంగురంగుబం
గరునును గొంగుపట్టి సురకాంతల చెంతనె పంతమాడుచున్.

క. పట్టినరంభయుఁ జేయట
దట్టివడిం దగులుదట్టి తళుకుబెళుకు లి
ట్టట్టు మెఱుఁగుల తెఱంగునఁ
జుట్టున్ వలగొనఁగఁ దిరిగి సురపతితోడన్.

ఉ. దేవరయాజ్ఞ కే వెఱచితిన్ సురనాయక ! కొంగువట్టి న
న్నావల నొక్కయింతి నిలయంబునకుం జనఁ జాలునయ్య! లో
చేవడ విప్పుడూర్వశినిఁ జేయని యందఱు నవ్వఁ జేయ నే
కావరమింకె నింక ననుఁ గావుమటంచును బల్కెఁ బల్కఁగన్.

చ. అనవిని యూర్వశీరమణి యానన మింత చెమర్ప వాలుఁగం
గొనలను గెంపుడాల్చి గుడ గుబ్బ మెఱుంగుమిటారి చన్నుల
ల్లనఁజలియింప నూర్పులు దళంబుగ వెండికఁగ్రమ్మనయ్యనం
గుని నునువాడిపువ్వు పరిగోలవిధంబున పల్కఁబల్కఁగన్.

గీ. వేయుగన్నులుగలిగిన వేల్పుఱేఁడు
తరముగననేర కిత్తరి బిరుసులిచ్చె
రంభ వాదాడు నిట్టి సంరంభముననె
జుణుఁగుగనియిచ్చె యూర్వశిసుద్దులెల్ల.

క. నాజనకుఁడు హరితత్కృప
నీజగదండమున వెలయు నింనులనొక పోఁ
దేజరిలు నొక్కదారచేఁ
బూజగొనిన నీసుగర్వమున కెనగలదా.

వ. అనిన రంభ రోషవిజృంభణ సూచనలోచనకోణాంకురిత శోణప్రభామ్రేడిత కర్ణతాటంకరత్నప్రభాడంబర యగుచు నిట్లనియె.

క. హరి మన్ననగలదంచును
గరువంబునఁ బలికె దీవు కనుగానక యీ
హరిమన్నన నాకుంగల
దరయఁగ నీమహిమ లెల్ల నమటులెఱుఁగరా.

క. ఇతఁడింద్రుఁ డితఁడు పేంద్రుం
డితనికి నతనికిని వాసి యెఱుఁగఁగరాదే

చుట్టును మిట్టిపడ దీనిఁ గొట్టించకయుంటినేని హరిపట్టి నేయని దట్టించి కరంబున నురంబుఁ దట్టిదట్టి చెఱంగురంగునీలంపుఁ గుచ్చులు విచ్చలవిడిం జెదరి పరవంబదరి పదరింఖన్మణిపుంఖితసింహాముఖబిరుదనూపురంబులు బిట్టు మొరయ రయంబడర నడుగులు దాఁటింపుచు విద్యావిశేషంబు బాటింపుచు నెడనెడం జగడంపుజడదారి దనదారిం జూపువరపి యొక్కింత ప్రక్క తెగయం జొక్కనగుచుఁ గ్రుక్కిళ్ళు మ్రింగుచు మెడనిక్కించి కుంచెసారించు నెపంబున నెచ్చరింప మిగుల మచ్చరింపుచు సంరంభంబున రంభంగదసి యిట్లనియె.

చ. హరిహయుఁడిచ్చినం బిరుదులంచు టపాడితె నీకురంభ సా
సరిగనదేశి శుద్ధబహుచారుల నాడఁగలావెయంచు వే
సరిగవెఱుంగుటంచు వగచందురుకావి మెఱుంగురంగుబం
గరునును గొంగుపట్టి సురకాంతలచెంత నెపంతమాడుచున్.

క. పట్టినరంభయుఁ జేయట
దట్టివడిం దగులుదట్టి తళుకుబెళుకు లి
ట్టట్టు మెఱుఁగుల తెఱంగునఁ
జుట్టున్ వలగొనఁగఁ దిరిగి సురపతితోడన్.

ఉ. దేవరయాజ్ఞ కేవెఱచితిన్ సురనాయక! కొంగువట్టి న
న్నావల నొక్కయింతి నిలయంబునకుం జనఁ జాలునయ్య! లో
చేవడ విప్రుఁడూర్వశినిఁ జేయని యందఱనవ్వఁ జేయ నే
కావరమింకె నింక ననుఁగావుమటంచును బల్కెఁ బల్కఁగన్.

చ. అనవిని యూర్వశీరమణి యానన మింత చెమర్ప వాలుఁగం
గొనలను గెంపుడాల్నిగుడ గుబ్బమెఱుంగుమిటారి చన్నుల
ల్లనఁజలియింప నూర్పులు దళంబుగ వెండికఁ గ్రమ్మనయ్యనం
గుని నునువాడిపువ్వు పరిగోలవిధంబున పల్కఁబల్కఁగన్.

గీ. వేయుగన్నులుగలిగిన వేల్పుతేఁడు
తరముగననేర కిత్తరి బిరుదులిచ్చె
రంభవాదాకు నిట్టి సంరంభముననె
జుణుఁగుగనియిచ్చె యూర్వశిసుద్దులెల్ల.

క. నాజనకుఁడు హరితత్కృప
నీజగదండమున వెలయు నిందులనొకపోఁ
దేజరిలు నొక్కదొరచేఁ
బూజగొనిన నీదుగర్వమున కెనగలదా.

వ. అనిన రంభ రోషవిజృంభణ సూచనలోచనకోణాంకురిత
శోణప్రభామేడిత కర్ణతాటంకరత్నప్రభాడంబర యగుచు
నిట్లనియె.

క. హరి మన్ననగలదంచును
గరువంబునఁ బలికె దీవు కనుగానక యా
హరిమన్నన నాకుంగల
దరయఁగ నీమహిమ లెల్ల నమటులెఱుఁగరా.

క. ఇతఁడింద్రుఁ డతఁడుపేంద్రుం
డితనికి నతనికిని వాసి యెఱుఁగఁగరాదే

పితృభక్తి నెప్డియేనియు
నతిశయముగఁబలికె దిది యహంకృతియనఁ గే.

సీ. ఆదితాళము ద్వితీయకమంతరక్రీడ
జయమంగళమ్మును జంపెలీల
చాచపుటంబు చచ్చత్పుటంబును షట్పి
తాపుత్రికంబు విద్యాధరంబు
రతిహంసలీల శ్రీరంగంబురంగంబు
కంకాళఖండకా కాధములును
కోకిలప్రియము విలోకితంబు కుడుక్క
డెంకి త్రిభంగి మట్టిగవిజయము
నందినందన జయసింహానందనములు
మొదలుగాఁగలతాళముల్ మొనసినున్న
గూడి కవచట్టముగఁ గొనియాడి తేని
బిరుదులివియిత్తుపికు నేబిరుదటంచు.

ఉ. పేరణి, తండలాస్యమును, పెక్కణి, కుండలి, నాఁజతుర్విధో
దారములైన నాట్యముల యందము నెల్ల నెఱింగియందు నే
పారుచునుండ ముందు విభులాఉననై తగునంగహారముల్
రా రసభావదృష్టులలరఁగ నటియించెదె మాటలేటికిఁ.

వ. అనిన నూర్వశి గర్వసింధుబంధురతరంగాయిత భ్రూభంగయ
గుచు నిట్లనియె.

క. నలినాత్ముఁ డుపేంద్రుండై
బలినడవఁగ స్వర్గమర్త్యపాతాళంబుల్
గొలువఁడె పాదత్రయి నా
యలఘుమహిమ యెవరికైన నలవడఁగలదే.

సీ. సంయుతా సంయుత సంజీవహస్తముల్
పదమూఁడు నొకయిరువదియునాల్గు
త్రింశద్గణంబున నృత్తహస్తంబులు
నైకపక్షంబులు నైదుఘటలు
స్కంధంబులాఱును గంధరల్తొమ్మిది
జానువులేడు పార్శ్వంబులేడు
నుత్తమాంగంబు లేకోనవింశతిదశ
బాహుల్ త్రికుత్సులుఁ బదము లాఱు
స్థాయిదృష్టులెనిమిది సంచారిభావ
దృష్టులిరువది రసదృష్టులెనిమిదియును
బొంకముగఁజూపి వింతకోపులుసెలంగ
నాడఁగలిగినఁ గలహించఁ బాడిసీకు.

ఉ. అప్పుడె యేల యిప్పుడును నాఁగకమానగుగొంగు వట్టెదే?
యిప్పరుహూతుముందఱనె యిందఱుచూడఁగనీవుచూచెదే
జెప్పఁగనేల యేమనినఁ జెల్లదె విద్యలుగల్గువారికిం
దప్పక యాడుచాలునెక తొత్తిమియొక్కటివింతకోపులఁ.

క. ఆడుము నీబిగువులు వో
నాడుము పలుకులకు నేమి యదిగాకున్నన్
బాడుము చదువుము మిన్నక
కూడునె యిటువంటిబిరుదుగొన వేమందున్.

క. అనవిని రంభ విజృంభణ
మొనరంగాఁబలికె నలుక నూర్వశితోనా !
నినువంటి మచ్చెకంటికి
ననువగునే యిట్టులాడి యాడించుకొనన్.

వ. అని యిట్లు వెండియు నొండొరులమీఱుచు సాటికిం బేటికిఁ బాటిల్లు రోసంబున నెడనెడ హాసంబు లడర మణికంకణ ఝుణఝుణరణితంబులు బెరయ రయంబునం గరంబులు ద్రిప్పుచుసూక్ష్మకటాక్షవీక్షణంబులంగప్పుచు నుక్తిప్రత్యుక్తి చమత్కారంబులు మీఱ నహంకారంబున.

క. మానిని యేకాళీతి
స్థానంబులమెఱసి నిలిచి దశమండలముల్
పూని నటియించు మెచ్చెద
మానసమున నీరసంబు మానకయున్నన్.

క. కరణములు నూటయెనిమిది
వరుసంగొను నీకుమెచ్చి వరమిచ్చెద నా
సరిఁగొంతవత్తువని స
త్కరణంబులు గలుగునిపుడ తగసభలోనన్.

గీ. కడఁగి షట్త్రింశదుత్ప్లుతకరణములును
హావణుఁగమకించి యెనుబదియాఱుగగన
భూమిచారులు గలుగు నేర్పులును మెఱసి,
శ్రమమమరనిల్పియున్న నాసాటివత్తు?

గీ. అబలయాంగికవాచికాహార్యసాత్త్వి
కమలనఁగమించు నభినయక్రమములమర
నమరవిభుమ్రోఁది దరువులహొరువుల్ల
సరసముగఁగొను విరసంపుసరణులెల్ల.

ఉ. ఇచ్చట నేల యిద్దఱము నిప్పుడ యేఁగి సభాంతరంబులన్
మెచ్చులు దెత్త మిడ్డు కలమేల్ప్రకటించుచు నింటఁ గెల్చి యా
రచ్చను గెల్వఁగావలయు రట్టడివా దిటువంటి సుద్దులే
నిచ్చినఁగాని యింకఁజలియించునె రంభ యుదంభ యుక్తులన్.

సీ. జడధిభంగముతోఁడి జనియించినట్టిసి
కే భంగమునకు నింకేలతలఁక
జడనిధిశాయికి జనియించినప్పుడే
భంగంబునీకుఁ జొప్పడకయున్నె
దళమెత్తియాడిన తలవంచెదవునీవు
రంభ యిందులకు సంరంభమేల
దళమైనవిద్యయందము చూపకుండినఁ
దలవంపు నీకెపో తలిరుఁబోఁడి

యర్థపతిపట్టిఁ జేపట్టినట్టికతన
నిట్టిగర్వంబు పుట్టెనో యిదిసహజమొ
యర్థవంతునివిద్యయే యతిశయించు
నర్థమూలంపు జగమెల్ల ననఁగవినవె ?

సీ. దారుసంజీవని చారుసంగీత వి
ద్యకునుండ నీగాన మలరఁగలదె ?
కనకాంగి క్రమమె చేకొనియుండ నామ్రోల
నీయభినయమింక నిలువఁగలదె ?
పుంజికస్థలశబ్దముల పుంజిగనుపించు
టకెపూన నీపల్కు ప్రకటమగునె ?
క్రతుశుల్కదేశినిల్కడల కేననిపల్క
నీమాటపరిపాటి నెగడఁగలదె ?

వెండిమొక్కకవిద్య కే వేలువేఱు
రచ్చకెక్కినయచ్చరల్ మచ్చరించి
యుచ్చరించినమాత్ర నీ యొచ్చెమెంచ
హెచ్చియుండంగ నీగర్వ మెంతగలదు.

క. అచ్చరలు నేఁడు క్రొత్తగ
వచ్చిరొ ? నావిద్యఁ గలుగువగలెల్లను వా
రిచ్చల నిచ్చలు మెచ్చరొ ?
మచ్చరమింతేల తేలమాటాడుదు రే.

క. అని యిట్లు రంభయూర్వశి
యును గలహించంగ నింద్రుఁ డోహో ! నిలు రం
భ ! నిలువు మూర్వశి ! యని వా
రిని వారించుచును డగ్గరికిఁ బిల్చి తగన్.

క. చెలులార ! మీదువిద్యా
విలసనములమహిమ నేఁడు వింతగఁ జూడన్
వలెనె కిరీటము వెట్టిన
తలకు న్నుళ్ల ముగఁబోవఁ దగునే యెందున్.

ఉ. మానినులార ! మీనటన మార్గములందుఁ బరస్పరాధిక
న్యూనత లెంచ లేఁడు హరియుం దమసాతటినిష్ఠుఁ డుగ్రతం
బూనితపంబు సల్పెడుఁ దపోధనశేఖరుఁ డొక్కఁడుండు మీ
మీ నిపుణత్వము ద్దెలియ మేకొని యమ్ముని లోను జేసినన్.

సీ. లోచూపుమరలించి లోచనంబులువిచ్చి
సోగమీ మొగము లే చూచుచుండ
మంత్రస్మరణమాని మానంబుడిగద్రోచి
యలరి మీతోడనె పలుకుచుండ
బద్ధాసనము విడి భావస్థిరతఁ బాసి
మరఁగి మీ వెంటనె తిరుగుచుండ
ననశనస్థితి విడించి యనిలపూరణ రోసి
మీరిచ్చుఫలములే మెసవుచుండ

నలమహాముని దోమది యలరుటంప
సోనలనుముంచి తత్తపస్స్ఫూర్తితాప
మెల్లఁబో మెల్లనే యలయించి మీరు
చన్నుఁగొండలపై నుండఁ జన్నవలయు.

క. ఇద్దఱిలోపల నెవ్వతె
దద్దరిలక యతనిథైర్యధనముఁగొనేదు నా
ముద్దియకే యీబిరుదుల
పద్దులుదగు నిదినిజంబు భామినులారా!

చ. అని సురనాథుఁడా చెలులకప్పుడు కల్పకసంభవంబులౌ
ఘనమణిభూషణంబులును గాంచనచంద్రకితాంచలంబులై
కననగుచంద్రకావి నునుగాన్పులుఁగొమ్మని యిచ్చి వేగ బో
మ్మనినకరాబ్జములొగ్గి చియచ్చరనెచ్చెలులిచ్చమెచ్చఁగన్.

సీ. చెఱకువిల్లసదని వెఱకుమా యీకొమ్మ
బొమవింటనలివార్వి మోతుగాని
కాలంబుగాదని కళవళపడకుమీ
కలికిపాటలఁజూచి నిలుతుగాని
మొదఁగందుననుగుంది యెదవశకుండుమీ
సఖమోముచాయనే చనుముఁగాని
గందంపుఁగొండపై బొందు లేదనకుమీ
చెలియూర్పునెత్తావిఁ బొలుతుగాని

మదనమాధవ శశధర మలయపవన
యచుచుగతిఁజూపి శుకపికహంసభృంగ
కేకులకు సతిపల్కులు గీతినడయు
మూఁపుఁగురులును బలభేది చూపిపనుప.

గీ. ఇంతమాత్రంబు మీ రానతిచ్చినపుడె
యొంతయుఁ గుంఠొ? యూమహాని యేమియైన
నేమి నీకృపగల్గిన స్వామి యెట్టి
కార్యమైనను సాధింపఁగలము సుమ్ము.

క. మందమరుదిందుమాధవ
కందర్పాదులను దోడుగా నిడుకొని సం
క్రందన కదలెద మే మిదె
మందాకినిదాఁటి నేఁడె మహీమండలికిన్.

క. అనియనిపించుకొని సురాం
గన లమ్మునినెమ్మనంబు గరఁగించుటకున్
గినుసన్నలనె యుపాయము,
లనువుగ నూహింపుమని ప్రయాణోన్ముఖలై.

సీ. పుంజకస్థలయులంబు సమనోరమహేమ
దారు సంజీవనిచారునేత్ర
కనకాంగి ధాన్యమాలిని వపుష్మతి శుచి
స్మిత సులోచననీల మిత్రకేళి

దేవివిద్యుద్వర్ణ దివ్యతిలోత్తమ
చిత్రసేన ఘృతాచి చిత్రరేఖ
జలజాస్యమేనక శశిరేఖ గోపాలి
ప్రమ్లోచవిశ్వాచి పంచమాంశ
లలితక్రతుశుల్క కర్పూరతిలక హారిణి
మొదలుగాఁగల యచ్చరముదితలెల్ల
నోనరఁ దముగొల్వ రంభయు నూర్వశియును
నందనవనంబునకు నేఁగి యందు నిల్చి.

క. మందారకల్పతరు హరి
చందన సంతానపారిజాతంబుల చేఁ
బొందుగ భూలోకంబున
కుం దగిన సువస్తుతతులుఁ గొనుచున్ వేడ్కన్.

క. నందనము వెడలిపయనఁపు
టందము గలవాదిఫ్రూఁత లలఁది తోడఫులం
గుందనఁపుటంచువగ జిలు
గుం దెలిసాలియలు జాఱుఁగొప్పులు నొప్పన్.

చ. నడచిరి యంత రంభభవనంబున నుండెడుసోమయాజు లె
క్కుడుతమిఁ బాయలేమివడిఁ గూడఁగ రం డిటు వాజపేయులె
క్కడిపయనంబువచ్చె మనకర్మము లీగతినుండె నేఁటికిన్
జడిసెడు పౌండరీకులని సారెకుఁబల్కుచు నెండకల్కుచున్.

క. పెంజెమటజార దోవతి
పింజెలుమాటికిని గాళ్ళఁబెనఁగొనఁ గడుపుల్
గుంజెలు వెట్టఁగ వేలుపు
లంజలఁగూడంగఁజని హాళాహాళిమెఱయన్.

సీ. రత్నకంబళ మతిరాత్రులుగొంచురా
సర్వతోముఖులు వేసరఁగనేల ?
తాళవృతంబు మాపాలిది చయుచులు
జగడంబులాడక చనుఁడుకడకుఁ
గపురంపుఁబెట్టె మీకట్టడయొఱుఁగరా ?
సత్రయాజులకింత చలముగలదె ?
ముత్యాలచౌకట్ల మూటమామోపాట
తెలియదే ? వాజపేయులకు నెపుడు

నాఁడెక్రతువులు రామార్పణముగఁజేయ
కునికి మేపాటువాటిల్లె మనలకనుచు
సొరిగిఁ జనుదెంచుయుజ్వలజూచి నవ్వి
యవ్విబుధకామినులు వారి ననిపి యచట.

క. తగువారి వెంటరమ్మని
గగనంబున నడచి రింద్రుఘనసౌధంబున్
మగుడిమగుడిచూచుచు న
మ్మగువలుమఱి వారినంటి మార్గమునందున్.

ఉ. పట్టుగుడారముల్ చికిలి బంగరుప్రాంతల చిక్కుబీగపుం
బెట్టెలుఁ బచ్చఱాపలకపీఁటలు మేలివకాసుకుట్టుమేల్
కట్టులు గ్రొత్తనెత్తపలకల్ తెరలుం బిక దారిఁ బారువా
బిట్టలగూండ్లుఁ గ్రొమ్మెఱుఁగుబిందెలుఁ గొండఱు తెచ్చిర య్యెడన్.

సీ. దంటనీలంపు చిక్కంటలు దంతంపు
దువ్వెన ల్కుంకుమ పువ్వుఁబఱపు
సకినలమంచముల్ చౌకంపుఁబొంబట్లు
బటువులు రాచిల్క పంజరములు
పరిమళంబుల.యుబ్బ బరిణలు చంద్రకాం
తపుఁగోరలు విరికుందనపుగిండ్లు
నిలువుటద్దములు వీణియలు దండియలును
దాళము ల్వేణువాద్యము లురుములు

నారజంబులు ముఖవీణలానకములు
మద్దెల లుపాంగములు స్వరమండలములు
మొదలుగాఁగల సాధనంబులు ధరించి
కొంద ఱాగిరి వెనువెంటఁగూడి యపుడు.

సీ. భృంగింబ ! చెలిచూపు బెళుకులోనిలువుమీ !
మొక్కలంబుననొంటి మొక్కపోక
చిలుకచిలుకలకొల్కి పలుకులో మెలఁగుమీ !
నీరంబునను జెలి ! బీరువోక

యంచయంచితయాన ! యడుగులోనడువుమీా !
బింకంపునసుమదం బింకిపోక
కోయిలకలకంఠి ! కుత్తుకై యుండుమీా !
మోడితోఁజని మొగమోడిపోక
ననుచు బలములమున్నుగా ననిచి తనకు
వెన్నుఁబలమయి మాధవ విధుసమీరు
లంటినడవంగఁ గదలెఁ బూవింటిజోదు
దండనుద్దండ పుండ్రకోదండుఁ డగుచు.

ఉ. ఇక్కరణిం బురందర పురేందుముఖుల్ చనికాంచిరెంతయుం
జక్కనిచాయ నుల్లసితసారసహంసరథాంగభృంగ స
మ్యక్కలనాద మేదుర నిరంతరతుంగతరంగ ఘోషముల్
దిక్కులనిండఁ బాంధురుచిఁదేరు సురాపగవేడుకల్దగన్.

గీ. కాంచి రంభోర్వశులు మదిఁగౌతుకమున
విష్ణుపదియన నీనది వెలయుఁజూవె
యింమకుల్యల సాఫల్యమొందు మనదు
నందనంబును దీనికి వందనంబు.

వ. అని నమస్కరించి వెండియు నయ్యండజయాన లొండొరు
లం గనుఁగొని.

ఉ. కన్నెవిటారి బేడిసలు కన్నులచెన్ను వహింపజక్కవల్
చన్నులచందమొప్ప జలజాతపరాగము హత్తి ప్రత్తిపూ

వన్నియలీలనొప్పఁ గనులారవిలాసిని వోలె నందమై
యున్నదియున్నదీమణితిలోత్తమచూచితె? యెంతయొప్పెడున్.

క. అభ్రకరిజలములోపల
నభ్రమువుందాను గ్రీడలాడెడుఁగంటే?
విభ్రమమున నిచటే మ
త్తభ్రమరములల్ల గండతలముల నిండన్.

చ. పగడపుఁజాయముక్కులును బాదయుగంబులుఁ బైడిరెక్కలున్
జిగినునుసోగవెన్నెలలఁ జిమ్మెడుమేనులు మించనంచలీ
గగనతరంగిణీవికచకాంచనకంజ వనీగృహంబులన్
సొగసి, రమించుచున్నయవి చూచితె? చారుచకోరలోచనా.

క. అని తన్మహిమముఁ బొగడుచుఁ
జనిచని తమసాతటంబు చాయనె గగనం
బుననుండి దిగి నిర్ఝర
వనిత లవనితలము నవయువవ్యతిగ్రమ్మన్.

సీ. జలదకదంబముల్ చంద్రబింబంబులు
శరభముల్ విద్రుమసముదయములు
శంఖసంఘములు గాంచనలతావలయముల్
చక్రవాకంబులు జలరుహములు
మెఱుఁగుఁదీగియలుఁ గ్రొమ్మించుమానికములు
నావర్తములు సైకతావళులును
కరికరంబులు బాలకమఠముల్ మౌక్తిక
పాళికల్నవ్యప్రవాళములును

గగన జలనిధిలోనుండి కలసిమొక్క
పరియశోరిగెనో యనఁగఁజూపరకుఁదోఁచెఁ
గాంతశరలీల గీర్వాణకాంతలెల్ల
తీవిమెఱయంగ నవనికి డిగ్గునపుడు.

సీ. వియదంబునిధినుండి వెడలివచ్చుననేక
లావణ్యమయమాయ లక్ష్ములనఁగ
బ్రహ్మాండఖనిఁబుట్టి వఱతెంచుజీవక
ళాకలితమణిశలాక లనఁగ
జలదబృందంబులోపల నుండి దిగువకే
తెంచు కారుమెఱుంగుఁదీఁగెలనఁగ
మిన్నేటినుండి భూమికిఁ వ్రాలు గన్నప్రా
యఁపుమేలిపసిఁడి రాయంచలనఁగఁ

జూడఁదగియామరుల్లోకసుదతు లవని
కవతరింపుచుఁ దమనాతటాంచలమున
నిలిచి తమతమసారస్యములునెలంగ
మెలఁగుచుండంగఁ బరిచారకులు గడంగి.

క. అహ్మానితపమొనర్చు వం
నమ్మనకుం గట్టిదూరఁగనందగుబయులన్
గ్రమ్మకొని పొదలువకుళకు
లమ్మల ఘుమ్మను సమస్థలంబున నొకచోన్.

చ. సమముగమిట్టపల్లములు చక్కఁగఁజేయుచుఁ జుట్టి నీరువా
టముఁగని నాల్గువంకల గుడారములెత్తిరి చీనిపట్టు ప
ట్టములు బిగించి కూటములుఁగట్టినరాతులఁగూర్చిముందటం
గొమరగు పైఁడితీవ పనికట్టుల చప్పరముల్ చెలంగఁగన్.

ఉ. అక్కడి చాయరంభయును నాత్మసఖీమణులెల్లఁ గొల్వఁగా
నెక్కసలాడు రాచిలుక నెక్కపుమేలిగుడారునందు సొం
పెక్కవసించె నూర్వశియు నిష్టవయస్యలఁగూడిగందుమీరాన్
టెక్కియపుంగుడారమునవెల్చెఁబభద్రశమముల్ దొలంగఁగన్.

ఉ. అంతట నంశుమంతుఁ డపరాంబుధిఁజేరె శకుంతసంతతుల్
బంతులుగట్టికూళ్ళకెగఁబాఱెఁగ సాగె దిగంతసీమలన్
సంతమసంబుపేరె జలజంబులుదారె రథాంగపంక్తికిన్
గంతులుదీఱె నుత్పలవనంబులనాడఁగఁజేరె భృంగముల్.

సీ. గగనాంబునిధిలోనఁ గనుపించుమౌక్తిక
నికరంబులనఁగఁ దారకలునిక్కెఁ
దారకాంగనలెల్లఁ దమినాడుకుందకం
దుకము చందమునఁ జంద్రుండుదోఁచె
చంద్రుఁగన్గొని పాలసంద్రంబుపైకుబ్బి
నిండెనాఁ బండువెన్నెలలుగాసె
వెన్నెలబైట గర్వించి పంచశరుండు
కలువపూవులను లక్ష్యంబులేసె

గలువతూపులమర్మము గాడ బెదరి
పదరి మెత్తనిరాకుఁ బాన్పులందు
బల్లవులఁ గౌఁగిలించిరి పల్లవోష్ఠు
లలఁతి తెమ్మెర నెమ్మేని యలఁతదీర్ప.

చ. నిలిచిన తేటవెన్నెలలనీడలు చూచుచుగట్టి వెన్నెలల్
జిలుగుమెఱుంగు ముక్కుతుదఁజించి మెసంగుచు దప్పిగప్పినం
బలుచనితియ్యవెన్నెలల పానముసేయుచుఁ బ్రేమడాయుచున్
మొలఁకువమించ నయ్యెడ రమించఁదొడంగెఁ జకోరదంపతుల్

క. ఇమ్మాడ్కి జనానందక
రమ్మగ వెన్నెలలుగాయ రంభోర్వశులున్
గుమ్మెతగుడారములకడ
ఘుమ్మను కపురంపుజగతిఁ గూర్చుండి తగన్.

గీ. దండియలు మీటి రహిగానదంతిచెలఁగ
నింద్రుమీఁదటిపదము లెన్నని వింత
వర్ణములఁ గాడి యుత్పలవాసితంబు
లైన గంధోదములు గ్రోలి హాళిదేలి.

ఉ. చొక్కుచునచ్చటన్ ముదముసొంపునసోలుచునుండి యంతటం
జక్కనిపైడితీవపని చప్పరమంచములన్ వసించి రిం
పెక్కఁగ నూడిగంపు జెలు లివ్వల నవ్వలఁ గంకణధ్వనుల్
పిక్కటిలంగఁ దాళగతి లీలలుహత్తి పదంబు లొత్తగన్.

వ. ఇవ్విధంబున వసంతంబు శుకపిక శిలీముఖ ముఖరశాఖిల దిగంతంబగుచు విజృంభించుచునుండ.

ఉ. చందురు కావిపావడలు జాజి పిఱుందులఁ జింగ్రొక్కఁగా
గందుపిసాళి పాళియలుగట్టి కదంబపుఁ బూఁత తావికిం
జెందిన తేఁటిదాఁటులనఁ జెన్నగు కేలుజడల్ నటింపనా
సుందరు లందఱున్ వనము సొచ్చి చలన్మణినూపురంబుగన్

ఉ. కేరుచు సవ్వధూమణులు కేళివనిన్ విహరించి కొందఱం
జేరుచుఁ గన్నెగేదఁగులఁ జీరుచుఁ బూఁబొదరిండ్లు వేఁడుకన్
దూరుచు రాని నెచ్చెలుల దూరుచుఁ గమ్మనిపువ్వుఁదోఁట్లలోఁ
గూరుచు సారసౌరభముఁ గూరుచు చల్లనిగాడ్పుఁ గోరుచున్

ర గ డ.

నిచ్చ నిచ్చగ నలరుదండలు నిండ నిండ యనుంగుఁ జెలులకు
విచ్చ విచ్చన విడివిరుల్ గురువింద విందొనరించె నలులకుఁ
గలికి కలికిలతలను దుమ్మెద గంతు గంతులు చూఁడుమాటికిఁ
జిలుక చిలుకల కొల్కి పలుకులఁ జిక్కఁ జిక్కలఁ బెట్టనేటికిఁ
గంతు కంతుకము లనఁదగునిది గాదె గాదెకుమిగులుగుత్తువె
చెలియ చెలియల నీకు నేసన జిర జిరఁగదిలి చెంత వత్తువె
చిలువ చిలుప మరందరసముల జెట్టచెట్టల విద్య మెత్తురె,
కన్నె కన్నెర చేయనేటికి గానఁగా నవమల్లి మొగడలు
నన్ను నన్నన నీకుదగునటె నవ్య నవ్వల లేవెపొగడలు
మోదు మోదుగ పువ్వు రెచ్చెను మున్న మున్నర కైకముచ్చిరి

లేసు లేమండఁగ ముదినికిని లేమ లేసుఖు పాట వచ్చిరి
దాడి దాడిమములకుఁ బెట్టెను తరుణి తరుణిను గర్వమెంతన
నీడ నీడలు నిండెఁ బ్రేమము నిక్కునిక్కుడ నిల్లమింతన
కంటె కంటె యొనర్చునిది శుభ కాంతి కాంతికి లతికజాతికి
నంటునంటునఁ బుష్పములు నదినాననానఁగఁ జేసెనాతికిఁ
హాళిహాలి కుచంబులంటెన నాతినాతిశనాన దిట్టను
బాళిబాలిక పువ్వు లేదని పల్కఁ బెల్లను గోపుకట్టెను
కలికి కలికుచ యూపునెమ్మదిఁ గ్రమ్మఁ గ్రమ్మఱ వాము పెట్టను
దళముదళముగ రాతిసరిపోద దంపదంపము నీకు మెట్టను
యిప్పుయిప్పటి కింపునింపెఁడు నింపు నింపునిభాస్యనిల్లమె
యప్ప యప్పుకుపంపు మొగ్గల యూసయూసతి వల్లెఁ బెల్లమె
చామచామనమేని యాచెలి జడముజడను వడంగ వేసెను
రామ రామ మరందఘునసుమ రాజి రాజిల నదియకోసెను
మాదిమాది ఫలంబుశగదిటు మలయములయజగంధి ముందఱ
ననలననలస గతులఁగోసి చనంగనంగన యిపుడు వచ్చెను
మానముమనమున నెపుడు నీచెలి మాటమాటగనిటులు హెచ్చెను
చాలుచాలునగంటి మీరల సరససరసను లాడఁగూడను
మేలుమేలుపడెన్ లతాంతము మీఁదమీఁదటి మెత్తుమాడను
లలన లలనద పుష్పగుచ్ఛపు లామలాముజ్జిగపుగంటిరె
యలికియలికి లతాంగి క్రొవ్విరి నంటునంటు ప్రసంగమింటిరె
వామవామగతిం జెనకి యిరు వంకవంకటు చూపువింతలు

వ. ఇవ్విధంబున వసంతంబు శుకపిక శిలీముఖ ముఖరితాఖిల దిగంతంబగుచు విజృంభించుచుండ.

ఉ. చందురు కావిపావడలు జాజు పిఱుందులఁ జిందు ద్రొక్కఁగా
గందుపిసాళి పాళియలుగట్టి కదంబపుఁ బూఁత తావికిం
జెందిన తేఁటిదాఁటులనఁ జెన్నగు కీలుజడల్ నటింపనా
సుందరు లందఱున్ వనము సొచ్చి చలన్మణినూపురంబుగన్

ఉ. కేరుచు సర్వభామణులు కేళివనిన్ విహరించి కొందఱుం
జేరుచుఁ గన్నెగేదఁగులఁ జీరుచుఁ బూబొదరిండ్లు వేడుకన్
దూరుచు రాని నెచ్చెలుల దూరుచుఁ గమ్మనిపుప్పొళ్లలోఁ
గూరుచు సారసౌరభముఁ గూరుచు చల్లనిగాడ్పుఁ గోరుచున్

ర గ డ.

నిచ్చ నిచ్చగ నలరుదండలు నిండ నిండ యనుంగుఁ జెలులకు
విచ్చ విచ్చన విడివిరుల్ గురువింద విందొనరించె నలులకుఁ
గలికి కలికిలతలను దుమ్మెద గంతు గంతులు చూపుమాటికిఁ
జిలుక చిలుకల కొల్కి పలుకులఁ జిక్కఁ జిక్కులఁ బెట్టనేటికిఁ
గంతు కంతుకము లనఁదగునిది గాదె గాదెనుమిగులుగుత్తువె
చెలియ చెలియల నీకు నేసన జిర జిరఁగదిలి చెంత వత్తురె
చిలువ చిలుప మరందరసముల జెట్టచెట్టల విద్య మెత్తురె,
కన్నె కన్నెర చేయనేటికి గానఁగా నవమల్లి మొగడలు
నన్ను నన్నన నీకుదగునటె నవ్వ నవ్వల లేవెపొగడలు
మోదు మోదుగ పువ్వు రెచ్చెను మున్న మున్నర కైకముచ్చిరి

తేనె తేనుండఁగ ముదనికిని తేనె తేనెఱు పాట వచ్చిరి
దాడి దాడిమములకుఁ బెట్టెను తరుణి తరుణిమ గర్వమెంతన
నిడ నీడలు నిండెఁ బ్రేమము నిక్కనిక్కడ నిల్తమింతన
కంటె కంటె యొసర్చునిడ శుభ కాంతి కాంతికి లతికజాతికి
నంటునంటునఁ బుష్పాదుల నడినాననానఁగఁ జేసెనాతికిఁ
హాళిహాలి కుచంబులంటిన నాతినాతిననాన దిట్టను
బాళిబాలిక పువ్వు లేదని పల్కఁబల్కను గోపుకట్టెను
కలికి కలికుచ యీపునెమ్మదిఁ గ్రమ్మఁగ్రమ్మఱ వానువెట్టను
దళముదళముగ రాతిసరిపోద దంతదంతము నీకు మెట్టను
యిప్పయిప్పటి కింపునింపెఁడు నింను నింపుని భాస్వనిల్తమె
యప్ప యప్పురువంపు మొగ్గల యూసయూసతి వల్లఁ బెల్తమె
చామచామనమేని యాచెలి జడనుజడను వడంగ వేసెను
రామరామ మరందఘనసుమ రాజిరాజిల నదియకోసెను
మాదిమాది ఫలంబుతెగదింపు మలయుమలయజగంధి ముందఱ
ననలననలన గతులఁ గోసి చనంగనంగన యిపుడు వచ్చెను
మానముమనమున నెపుడునీచెలి మాటమాటగనిటులు హెచ్చెను
చాలుచాలునగంటి మీరల సరసనరసను లాడఁగూడను
మేలుమేలుపడెన్ లతాంతము మీఁదమీఁదటి యెత్తుమాడను
లలన లలనద పుష్పగుచ్ఛపు లామలాముజ్జిగముగంటిరె
యలికియలికి లతాంగి క్రొవ్విరి నంటునంటు పొసంగవింటిరె
వామవామగతిం జెనకిరి యురువంకవంకటు చూపువింతలు

యేమయేమనవచ్చు నెచ్చెలి కీరకీరము నియ్యముచ్చట
రాలరాలగరు ల్వాలివిసిగ రాఁగరాఁగత మేమియింతలు
యరసియర సికతాతటస్థలి యందయందఱు వలయుఁజేరఁగ
సరసిసరసిజములును గొనుఁడు వసంతసంతత కేళిమీఱఁగ.

క. అనివనిలో విహరింపుచుఁ
జనిచని చంద్రముఖు లిష్టసఖు లిరుగడలం
గనిమనికొలువఁగ నట య
మ్మునిని యునికికి నేఁగి యతనిముందఱ వేట్కన్.

ఉ. తేనియఁ గ్రొన్న న ల్పసిమి తియ్యని తియ్యని పండ్లుజాలఁగా
గానుకగాఁగనుంచి పదకంజములం బ్రణమిల్లి లేచి యో
మౌనివరేణ్య! పుణ్యమహిమన్ మిముఁగన్గొనఁగల్గెసత్కృపా
నూనకటాక్షవీక్షణము నూఁగఁజేయుము మమ్ము నిత్తఱిన్.

క. అనిపలికి యతఁ డొకింతయుఁ
గనుదెఱవక పలుకకున్నఁ గని యందఱు నె
మ్మనమున నచ్చెరువందుచు
మును పెన్నఁడు గానమిట్టి ముని జగములలోన్.

క. గట్టిగను మూఁగదయ్యము
పట్టినదో కాక చెట్టొ బలురాచట్టో
యిట్టులు చునమిందఱమును
జుట్టుంబిలువఁగ నొకింత చూడకయున్నే.

సీ. హారినీలములతోడ సరిసీటు పచరించు
కప్పుఁ దేరెడు నునుగొప్ప నొప్పు
మీటేరుపడి మంచి కోటేరు వెట్టిన
మురువుచూపట్టెడు ముక్కు టెక్కు
పొలుగారుచుఁ జంద్రు మేలుగానఁగ నొప్పు
మోహానంబగు నగుమోము నోము
వాటమౌ రత్నకవాటమౌ నిదియనఁ
జాల శోభిల్లెడి వక్షంబు డంబు

తళుకుబంగరుముప్పిలి తరఁటువోలె
నున్నయది మేను చూడంగ ము న్నితండు
విటుఁడయి చరించి కొన్నాళ్లు వెనుకఁ దపసి
యయ్యెఁగా కిట్టి యందమెందైనఁ గలదె.

క. కనమే బిరాన నల్వా
రినపచ్చవిమొదలు జేగురించిన జడలుం
బెనువంక మెడలుగల య
మ్మునిజడలున్ సొంపులెడల ముల్లోకములన్.

క. యువతులసంగతులం గల
చవులెఱుఁగఁడు పుట్టుమొదలు సత్యముగా దే
నవలాలఁజూపుదలలన్
దవులనివాఁడుం గలఁడె ధైర్యముతోడన్.

వ. అని యందఱు నన్నివిధంబులం బలుకుచుండ రంభ యిట్లనియె.

క. మద్దెలసద్దున నీతని
నిద్దురమబ్బెల్లఁ బోవ నేర్పు మెఱయ నే
నిద్దముగ దెశిఁ గొనియెద
నొద్దిక గానుండుఁ డనుచు నొనరిచి సఖులన్.

క. బంగరు కాసెయు ముత్తెపు
రంగులఁ జనుకట్టుఁ బూని రంభ మిగుల మై
సింగారము వెలయఁగ ముని
పుంగవు నెదుటన్ మెఱుంగుపోలిక నిలిచెన్.

సీ. నిలిచి యటుకడచి పుష్పాం
జలి చేసి యసంయుతములు సంయుతహస్తం
బులు చూపి పసిఁడి గజ్జెలఁ
జెలఁగెడు చరణములు రవళి సేయుచు వేట్కన్.

క. తరుణీమణియొకర్తు తంబురా మొరయించ
వెలఁదియొక్కతె ముఖవీణె యూఁద
సరసిజాక్షియొకర్తు స్వరమండలము వాఁచ
బోఁటియొక్కతె దండ మీటిపాడ
విమలాంగియొక్కర్తు వీణియ పలికించఁ
గలికియొక్కతె యుపాంగంబు పూనఁ
గిసలయాధర యొకర్తు కిన్నరమీటంగ
లోలలోచన యొకర్తు తాళమొత్త

మఱియుఁ గొందఱు సుదతులు మద్దెలయును
నాదజము మొదలైన వాద్యములువట్టి
శ్రుతులుఘుమ్మని హవణించె నతివదేశి
నృత్తవైఖరిచూపె మునీంద్రునెదుట.

ఆ. ఇటుల మిగుల నేర్పు ఘటియిల్లఁజూపిన
నృత్యగీతవాద్య నిపుణమార్గ
పటిమ చెవిటిమ్రోలఁ బాడినసంకునా
ఫలము లేకపోవ బదరి రంభ.

సీ. ఒకకోపుచాలదే శుకవామదేవుల
కైనను దపము వాయంగఁజేయ
నొకచూపుచాలదే సకలదేవతలను
మోహమహాంబుధి మునుఁగఁజేయ
నొకపాటచాలదే యుర్విలోశైలసం
ఘములు నీరుగఁ గరుఁగంగఁజేయ
నొకమాటచాలదే యుల్లోలకల్లోల
ముగఁ దేనెవంకలు నిగుడఁజేయ
బూనియిటువంటిబిరుదు కోపులును బెళుకుఁ
జూపులును వింతపాటలు సొగసుమాట
లు రహినెన్నిచూపిన మదిగరఁగ దయ్యొ
దయ్య మేమనిపుట్టించె నయ్య వీని.

వ. అని మఱియు ననేక ప్రకారంబులఁ బలుకుచుఁ దమనటన చాతుర్యంబున నతిధైర్యంబునుఁ దన విలాస భావంబున నతిజడభావంబును దేజస్తిమిర సంపర్కంబునుం బోలెనొక్కంతి యలంబొంకు వడకయున్న డెందంబునం గలంగుచు.

గీ. చిన్నబోయి రంభ చెక్కుటఁ జేయిడి
యున్న జూచి యంత నూర్వశియును
నేనొకింత దడవుగానంబు చే మాని
మనసు గరతు ననుచు ననుచు వేడ్క.

చ. సరిగ మెఱుంగుఁ జంటకుబుసంబునఁ జన్గవపిక్కటిల్ల మే
ల్తరమగు కావిపింజియపదంబులఁ జిందులు ద్రొక్క బచ్చక
ప్పురమున హెచ్చుకుంకుమపుఁబూతసుగంధము చోడుముట్టఁగ్రొ
వ్విరిసరులన్ సిరుల్దొలకు వేణిచలింపఁగ వచ్చి యచ్చటన్.

క. మునికట్టెదుర నొయారము
దనరఁగఁ గూర్చుండి యొక్కతరుణీమణిఁగ
న్గొని వీణియఁ దెమ్మని చ
క్కనిపలుకులఁ దేనెలొలుకఁగాఁ బలుకుటయున్.

సీ. తళుకు నీలపు దట్టములువోలె నీడలు
గానంగఁ దగు గుబ్బకాయలమర
రతనాల పూసల రాజిల్లెడు సిరాజి
పగడంపు మెట్టులజిగి దొలంకఁ

భ్రమర రాగ లతాంకురములు ప్రాకినలీల
మెఱుఁగారు తంత్రులు మీటుచూప
ఘుమఘుమ ధ్వని నించు క్రొవ్విన యపరంజి
కళుకుల యనుసుల కొళుకు దనర
జీవ రత్నంపు మేరువు చికిలి కెంపు
బిరడలును గరుడ పచ్చల కరివెజీవి
వ్రాత హొంబట్టు గవిసెనరాణ దనరు
వీణె యొకయింతి నిల్చెను వెలఁది యెకుట.

వ. ఇట్లు తెచ్చిన విపంచికి నమస్కరించి పాణి యుగంబునఁ గైకొని.

సీ. గవిసెన సడలించి కరపంకజద్యుతి
గడలు కోఁజీని పావడలు దుడిచి
బలితంపు మెఱుఁగు గుబ్బలమీఁదఁ దీర్చిఘు
మ్మన నఖంబుల శ్రుతులంటిమీటి
జవ్వాదిఁ బదనిచ్చి సారణు ల్సారించి
సరసత బిరడలు చక్కనొత్తి
మంద్రమధ్యమ తార మహిమమీఱంగఁ ద్రి
స్థానంబులును ముట్టి తాళగతుల
నతులకంకణ ఝుణఝుణత్కృతులు సెలఁగ
మాయురే ! యన రాగముల్ ఠాయములును
గీతములు ప్రబంధములు రక్తిఁగానుపించ
వీణెమీఁటెను నాసిలవేణి యపుడు.

మ. లలనారత్నము గానమాధురికి శైలంబుల్గరంగెన్ మృగం
బులు మేపుల్విడి చూచుచుండె నచల న్మూర్ధాగ్రకర్ణంబులై
చెలఁగెన్ బక్షిగణంబు మోడులుచిగిర్చెన్ మౌనిడెందంబుని
శ్చలభావంబున నంతకంతకుఁగడున్ సంధించెఁగాశ్చర్యమున్.

క. అదిగని యూర్వశి నవ్వుచు
నదిరామది ఈయువంటి దనియెను పలుకుం
బెదరె నుపాయన మొక్కటి
వెనుకవలయు వీనిమదికి విశ్వములోనన్.

శా. ఔరా రాగము బాపురే మొనగు రాయంబుల్ బళీ! స్థాయిసం
చారీ ప్రాపులు లెస్స కంపితము మైచాగోహా మేలమ్మ య
య్యారే మీటుకాలంబు పాడఁదగు నాహా రక్తి యంచున్ సభా
స్తారుల్లేరట మెచ్చ నీజమఁడు మెచ్చున్ నేర్చునే గానమున్.

క. అనిపొక్కిలికి రంభం
గనుఁగొని మనతగవుఁదీర్చెఁగా మునితపమే
ఘనులతపంబులు చెఱుపం
బనిచిన నిఁక జనఁగవలదు పదివేలైనన్.

క. అప్పయుఁజెల్లెలు బలె మన
మెప్పుడు నిఁకఁగూడియుంద మిద్దఱముచు సొం
పొప్పసని వారు పొలియ
మప్పుడె మైత్రివడి సరిగి రమరావతికిన్.

వ. ఇవ్విధంబున రంభోర్వశులు తమ యఖర్వగర్వాంధకారంబు మునిలోకబాంధవు తేజఃప్రభావంబున దూరంబగుటయు నిర్విణ్ణహృదయులై సుపర్వరాజధానికింజనిన యనంతరంబ యనంతశాంతగుణమణిఘనీభూత తపోధనుండగు నాఘనుం డచ్చటికి నాయచ్చరమచ్చెకంటులు వచ్చుట పోవుట లెఱుం గక యభంగధ్యాననిష్ఠాగరిష్ఠుండై చెలంగుచుండ.

సీ. సంచారమాచెంత నించుకంతయు లేమిఁ
జెదలుఁ బ్రుప్పలు నేల మొదలఁదోడఁగ
జెదలుఁబ్రుప్పలతనిఁ బొదుగఁబుట్టలు వెట్టె
బుట్టక్రోవులలోనఁ బుట్టెఁజెట్లు
చెట్లయందే ప్రవేశించి నాల్కలుఁ గ్రోయు
పెనుబాములను దీఁగెలును బెనంగ
దీఁగెలంతంతట దిరిగి గూడులుగట్టె
గూడులలోనఁ బక్షులు సెలంగె
నంతరాంతరములయందు దంతిసింహ
శరభశార్దూలసింహంబు లిరవుకొనియె
బార్థివకళేబరంబు లోపల వెలుంగు
నంతరాత్మయుఁబలె నతఁడందునుండె.

క. అటనప్సరసలు హిమవ
త్కటకవినోదములుచూచి క్రమ్మరి తమసా
తటమునకువచ్చి యచ్చట
నటు నిటుఁ గనుఁగొనుచు వారలందఱుఁదమలోన్.

ఉ. శుష్కవనంబు మున్నిచటఁ జూడఁగ నేఁడిదె వింతవింతలై
పుష్కరిణీరసోర్మి కణపూరిత శీతలవాతపోతకా
విష్కృతపుష్పవిస్ఫురదవేల రసాల మరందకందళీ
పుష్కరనిర్ఝరుల్ మిగులఁ బొల్పువహించె మనోహరంబులై.

సీ. ముందుకోరెందలేకందు మొందును నెందు
నల్లనేరేడు లెన్నియల్లుకొనియె
మున్ను సన్నపుటీఁత ముద్దలీ చెంగట
సురపొన్నగుంపము ల్జొంపమయ్యెఁ
దొల్లియంతటదంతె దొంతరలీ చెంతఁ
దీయమామిడులెన్ని మూయవెరగ
మును ముమ్మరపుఁదుమ్మె మానుగంపులీవంక
బలువేరుపనసలు బలిసెఁజాల

నాఱుఋతువులఁబుష్పంబు లలరుచున్న
వెంతవింతలు మనము నేఁడేదులయ్యె
హిమగిరికిఁబోయి యింతలో నెన్నిపుట్టె
దేశకాలవిశేషము ద్దెలియ వశమె.

సీ. పులుమేపులును మాని పులులవీపులుమెట్టి
గునిసియాడెను లేటికోదమలిచటు
దమిసీలకంఠకంఠముల హారంబుల
బాగుజూపెడుఁ గోడెనాగులీడ

సింగంపుఁగూనలఁ జేపట్టి యాడుచు
నున్నవి యేనుంగు గున్నలింక
ముంగిసల్ మూషికంబులు నొక్కదిక్కునఁ
జెల్లాడుచున్నవి చెంతఁగాంచ
యింతవింతదలంపఁగ శాంతిమంతు
డెవ్వఁడో యొక్కయోగి యీమొకవసించి
తపముసలిపెడుఁ గాఁబోలు నిపుడుగాక
యుండునే యిట్టి మహిమంబు లోనరులు.

వ. అని పొగడుచు మఱియును.

క. ఇక్కడఁగాడే మనలన్
ముక్కపఱిచె నొక్కబోయ ముచు మునుకొని వా
డెక్కడఁబోయెనొ యిపుడన
గ్రక్కునవాకాశవాణి గంభీరముగన్.

క. ఈవల్మీకంబున నదె
శ్రీవల్లభుభక్తసులభు సీతారమణున్
భావింపుచు నున్నాఁడనఁ
గా వారలరాక యెఱిఁగి గ్రక్కున నతఁడున్.

శా. ఆవల్మీకముఁజించికొంచు నుదయాహార్యాంతరాళంబు నం
దావిర్భావమునొందు భాస్కరునిచాయన్ శోణశోణప్రభా
వ్యావల్గత్కిరణంబులోయన జటాప్రాంతంబు శోభిల్లఁగా
వేవేగంజనుదెంచి యమ్మునుల సేవించెన్ బ్రియంబివ్వఁగన్.

క. సేవించి నిలిచి యంజలిఁ
గావించి మునీంద్రులార ! కరుణాంబుధులా
రా ! వినుఁ డీ మీావలనం
బావనభావంబుఁ జెంది మాన్యుఁడనైతిన్.

వ. అనినవిని యమ్మునీంద్రులందఱు నానందంబున.

క. ఈజటలీ కృష్ణాజిన
మీాజపమాలికయు శాంతిమొల్లుగలిగెనో
యీాజగదాంగకు నోహో
శ్రీజానిస్మరణమహిమ సెప్ప న్వశమే.

సీ. ధరనెన్ని పుణ్యతీర్థములైనఁ గలుగ నీ
రామనామము సరిరావు దలఁప
నిర్మలస్థితిమించు నిధులెల్లగలుగ నీ
రామనామము సరిరావు దలఁప
నానావిధములైన దానము ల్గలుగ నీ
రామనామముసరిరావు దలఁప
నతిశయంబుగమహావ్రతములుగలుగ నీ
రామనామము సరిరావు దలఁప
రామనామంబె సారంబు రామభద్ర
రామచంద్ర రఘూద్వహ రామయనుచు
ననయము జపింపవలయు దక్కినవియేల
రామనామంబునకు సరిరావుదలఁప.

వ. ఇదియంతయు రామనామస్మరణంబకాని వేఱొక్కటిగా దెట్టి పాపిష్ఠుండైన నిష్ఠాగరిష్ఠుండగుచు శ్రీరామస్మరణంబుసేయ సకలభోగంబులు గలుగుట నిస్సంశయంబు. వీఁడు ప్రహ్లాద నారద పరాశర వ్యాస పుండరీకాదులలో నొక్కఁడుగాని సామాన్యుండుగాఁడని సన్నుతింపుచు సముచితంబుగా వాని వీడుకొని యథేచ్ఛం జనిరి. వాఁడు నవ్వల్మీకంబునం బుట్టుట కతన వాల్మీకియను నామధేయంబు వహించె నవ్వాల్మీకి మహాముని యు నంతకంత కంతరంగంబున నుప్పొంగు భక్తి విశేషంబున నిరంతర జపశీలుండై యుండ నతని చిత్తశుద్ధికి నలరి రామభద్రుం డొక్కనాఁ డతని యగ్రభాగంబున.

సీ. కోర్కులపంటగల్గుటకు ప్రాలెడుమేఘ
మనఁగ వినీలకాయంబుమెఱయ
బ్రాణతులకాయువుల్ ద్రావు తూలికనాఁగ
వాలిక తూపొక్కకేల నమర
హస్తదైర్ఘ్యముచూపు ననువునఁ గాంచన
ఘనకార్ముకము భుజాగ్రమున వ్రేల
నీలాద్రిమేఖల నిండారునీరెండ
చెలువునబంగారు వలువదనర
మహితకరములజిగిగండమండలమున
దాండవముజూప నుద్దండపుండరీక
పత్రరుచిహిండనంబులఁ బొలువెట్టు
క్రాలుఁగన్నులఁ గృపయొల్కఁగానుపించె.

సీ. పసిడిగింటెంపుదుప్పటికట్టు లోహహో
 కమ్మకస్తూరితిలకమ్ము భళిర
శరచాపములువూను సరవియమ్మమ్మ మా
 ణిక్యకోటీరంబు నీటువాపు
నిగనిగమనుచిన్న నగవులాహా మణి
 మకరకుండలముల మహిమ మేలు
తళుకుగుంకుమపు గందపుబూతయయ్యారె
 హారవల్లికల యొయ్యారమౌర
మించననెంచఁదగులీలఁ గాంచి మంచి
మించిజిగిమించు నెమ్మేని మెలతఁగూడి
చల్లఁజూపులఁ గరుణారసంబుఁ జల్లు
జల్లుచును నిల్చె శ్రీరామచంద్రుఁడెదుట.

గీ. జానకీజానియిట్లు సాక్షాత్కరింప
నత్తపస్వియు నానంద మత్తచిత్త
వృత్తుఁడగుచును నతులుగావించిలేచి,
కరయుగంబు నిటాలభాగమునఁజేర్చి.

సీ. జయదశరథ సుధాజలధిరాకాచంద్ర
 జయతాటకాభిధా చటులబాణ
జయగాధినందన సవనరక్షణదక్ష
 జయసుబాహూత్సాహ శమనబాహ

జయ గౌతమాంగనాశాపవిమోచన
జయకృతానంగ జిచ్చాపభంగ
జయ భూమికన్యకోపయమ లీలాలోల
జయ వాలి నిగ్రహాశ్చర్యశౌర్య

జయ పయోనిధిలంఘన జాంఘికబల
జయ దశాననఖండనచండకాండ
జయ విభీషణపోషణాసక్తచిత్త
జయ యయోధ్యాభిషిక్త శ్రీ జనకజాప్త.

ఉ. శ్రీరఘురామ భానుకులశేఖర మీపదపద్మసేవ మం
దారనగంబు ముంగిట నిధానము తంగెటిజున్ను కొంగుబం
గారము వేల్పుమానికము కైవసమైనధనంబు చేరువౌ
మేరువు కామధేనువు సమీపసుధాంబుధి మాకు నెప్పుడున్.

సీ. కట్టఁగాలువకదా కల్లోలినీభర్త
చెఱకుఁబట్టెముగదా శివునిధనువు
కలువ రేకులజోకగద సప్తసాలముల్
పలుకుటీగియెగదా తలఁప లంక
కందుకంబుగదయ్య దుందుభికాయంబు
కాలఁగీరినబొమ్మగద యహల్య
నూటికంబముగదా సురవైరిదేహంబు
పెట్టుఁజెట్టుంగదా విభీషణుండు

తెరువునకు నడ్డమగా లేఁతతీవఁ ద్రుంచు
కరణిఁ గద కబంధభూజవిఖండనంబు
నీకు నీమహత్త్వంబు వర్ణింపఁ దరమె
ప్రకటగుణసాంద్ర దశరథ రామచంద్ర.

వ. అని సన్నుతించిన సంతసించి రామభద్రుండు నిర్నిద్ర తాత్పర్యంబున నమ్మునివర్యుని మస్తకంబున హస్తస్పర్శనంబు గావించి యోమునికులతిలకా! నీభక్తికి మెచ్చితి. మచ్చరితంబు భవ్యంబగు కావ్యంబుగా నొనరింపుమని యానతిచ్చి చనియె. అంత నవ్వాల్మీకిమహామునియు నాజానకీవల్లభుని భక్తసులభత్వంబుఁ గొనియాడి సుధాబిందుబంధురతరంగరింగణాధార ధౌరంధరవిహారీ మృదులపద సందర్భరసగర్భితార్థ చమత్కార పారాయణంబుగా రామాయణంబు వక్కాణించె నట్టి రామాయణంబు సకలలోక ప్రసిద్ధంబగు చుండుఁగుమరే కదా! ఇంక నేమివినవలతురని యడిగిన నమ్ముని పుంగవులందఱు నప్పర్వతుం బూజించి నీవలననిట్టి పుణ్యకథ వినంగలిగె, కృతార్థులమైతిమని సన్నుతించి వెండియుఁ దత్కథావిశేషంబు ప్రశంసించుచుండిరంత.

క. శ్రీకరమై తగు నవ్వా
ల్మీకి చరిత్రంబు భక్తిమెఱయఁగ నెపుడున్
జేకొని జదివిన వినినన్
జేకురు వారల కభీష్ట చిరశోభనముల్.

—గద్య.—

ఇది శ్రీరామచంద్రసాంద్ర కరుణాకటాక్షలబ్ధ సిద్ధసారస్వతవిశేష, నిరర్గళ వాగ్వైభవాశేష సరససాహిత్యకళాభోజ, సత్యసంభాషిత ముఖాంభోజ, సకలసామ్రాజ్యధౌరేయ, నిత్యవితీర్ణ ధారారాధేయ, నిరతానారితాన్నసత్రసంతోషితప్రతిదివస పంచాశత్సహస్రభూసుర, బహువారావర్తిత మహాదానవైభవావర్తిత కీర్తిభాసుర, నిజనామాంకితాకలంకవస్తుసమగ్ర బహుళాగ్రహారభూషిత, చోళధారామండలనిఖలభోగవిభవనిర్జితాఖండలనాథితసముద్రాంతరద్వీప పరనృపాలసంస్తుతప్రతాప, నేపాళభూపాలస్థాపనాచార్య, కర్ణాటరాజపూజనీయధౌరంధర్య, రామసేతు శ్రీరంగవిజయరాఘవపురకుంభకోణాది దివ్యస్థలప్రతిష్ఠాపిత రామభద్రసర్వజనసంభావిత, గాంభీర్యముద్రావినిర్జితసముద్ర సదాశ్రితభరణ దీక్షాదక్ష దక్షిణసింహాసనాధ్యక్ష, రాజాధిరాజ సన్నుతాసాధారణశౌర్య దిగంతప్రసిద్ధతరౌదార్య సుజ్ఞానజనక సతతసంసేవితజనకపోషితవిద్వత్కవియూథ, భువనశోభితగుణసనాథ, బలవత్రిపంథిగృహీత సామంతమహీకాంత విమోచనశ్లాఘనీయ బాహాబల, మూర్తిమాంబాగర్భశుక్తిముక్తాఫల, చినచెవ్వనృపాలపుత్ర, సజ్జనస్తోత్రపాత్ర, రూపరేఖావిజితకుసుమసాయక సకలధర్మసంధాయక, రఘునాథనాయకప్రణీతంబైన వాల్మీకిచరిత్రంబను మహాప్రబంధంబునందు

తృతీయాశ్వాసము.

ఆంధ్ర విజ్ఞాన సమితి,

విజయనగరము.

అధ్యక్షులు, కోశాధిపతులు :

రావుసాహెబు వేపకొమ్మ జి. సుబ్బయ్యపంతులుగారు,

బి. ఇ. సి. ఇ యమ్. ఐ. ఇ.,

చీఫ్ ఇంజనీయరు, శ్రీ విజయనగరం ఎస్టేటు.

ఉపాధ్యక్షులు :—అడిదము రామారావు పంతులుగారు,

రిటైర్డు సీనియరు తెలుగు పండితులు, శ్రీ మహారాజావారి కాలేజీ.

కార్యదర్శి:—గంటి సూర్యనారాయణశాస్త్రి.

లేఖకుడు:—భళ్ళమూడి నరసింహాశాస్త్రి. బి. టి. పి.

కృతజ్ఞ సమాలోచనసమితి.

మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణ, శాస్త్రరత్నాకర,

శ్రీ తాతా సుబ్బారాయశాస్త్రిగారు.

శ్రీమాన్ పరవస్తు రామానుజస్వామిగారు, యమ్. ఏ.

ప్రిన్సిపాల్ శ్రీ మహారాజావారి సంస్కృతకళాశాల.

శ్రీమాన్ టి. నరసింహాచార్యులుగారు, ఎమ్. ఏ. యల్. టి.

లెక్చరర్ భాషాశాఖ శ్రీ మహారాజావారి కాలేజీ.

డాక్టరు, బుర్రా శేషగిరిరావు పంతులుగారు,

ఎమ్. ఏ., పి. హెచ్. డి.

ఆకుండి వేంకటశాస్త్రిగారు,

పండితులు, శ్రీ మహారాజావారి సంస్కృతకళాశాల,

ఆంధ్రా యూనివర్సిటీ సెనెటు, ఎకడెమిక్కౌన్సిలు, బోర్డాఫ్‌స్టడీస్ సభ్యులు.

నిబంధనలు.

పోషకులు :- సంవత్సరమునకు 10. రూపాయిలు తక్కువగాకుండ నిచ్చువారు యీ సమితికి పోషకులుగ పరిగణింపబడుదురు. సమితినుండి వెలువడిన గ్రంథములన్నియును వినామూల్యముగ పొందగలరు.

చందాదారులు :- సంవత్సరమునకు 4. రూపాయిలు ముందుగా నిచ్చువారు చందాదారులుగ నుండగలరు. సమితివారే తపాలాఖర్చులను భరించి గ్రంథముల నందజేయుదురు.

చందానిచ్చువారు తప్పక రశీదు పొందవలెను. చందా సొమ్ము అధ్యక్షుని పేరిట పంపవలెను. గ్రంథములు వి. పి. గా పంపబడవు.

చందాదారులుగాజేరని యితరులకు తపాలా ఖర్చులుగాక గ్రంథమొక రూపాయికి లభింపగలదు.

విక్రమ వత్సరమున ప్రకటించిన గ్రంథములు.

1. రాధామాధవ సంవాదము :- వెలిదిండ్ల వేంకటపతిమహాకవి. ఇందు రాధామాధవుల సరససంభాషణలు, ప్రేమ, చక్కగ వర్ణింపబడినవి. వెల ౧-౦-౦

2. విస్మృత కళింగాంధ్రకవులు :- శ్రీ అడిదము రామారావుపంతులు గారు. ఇందు 15 గురు విస్మృత కళింగాంధ్రకవుల చరిత్రలు గలవు. వెల ౧-౦-౦

3. వాల్మీకి చరిత్రము :- తంజావూరు రఘునాధభూపాలుడు. ఆదికవి, వాల్మీకిమహాముని చరిత్రమిందు చక్కగ వర్ణింపబడినది. వెల ౧-౦-౦

4. సర్వజ్ఞ చరిత్ర :- శ్రీ వేపకొమ్మ, గురువేంకట సుబ్బార్యా, శ్రీమతి ఆదిలక్ష్మమ్మగార్లు. ఇందు గార్హస్థ్య ధర్మములు, భక్తి, కర్మ, యోగప్రకారములు పంచాక్షరీ మంత్రప్రభావము మున్నగునవి మిక్కిలి చక్కగ నిరూపింపబడినవి. వెల ౧-౦-౦

5. రుక్మవతీ పరిణయము :- రేకపల్లి సోమనాథకవిప్రణీతము. పాండిత్యమునకు, రసగుంభనకు, చమత్కారమునకు శృంగాటకము. వెల ౧-౦-౦

వృషవత్సర ప్రచురణములు.

6. కూర్మనాథకవి కృతులు - ప్రథమభాగము.
(మృత్యుంజయవిలాసము) :- గోగులపాటి కూర్మనాథకవి కృతము. ఇందు పార్వతీ పరిణయకథ యక్షగానముగ వర్ణింపబడినది.

వెల ౧-౦-౦

7. కూర్మనాథకవి కృతులు - ద్వితీయభాగము.
ఇందు లక్ష్మీనారాయణ, సంవాదము (చోరసంవాదము) సుందరీమణి శతకము, సింహాద్రి నారసింహశతకములు గలవు. జాతీయతలు, జాను తెలుగు పదములను, రసోల్బణమునను కూర్మనాథుడు కూర్మావతారమే.

వెల ౧-౦-౦

8. ద్వైతాద్వైత దర్శనములు :- మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణ, శాస్త్రరత్నాకర, శ్రీ తాతా సుబ్బారాయ శాస్త్రిలవారిచే ఆంధ్రీకరింపబడినవి. అద్వైతము, ద్వైతము యిందు సులభశైలిని గలవు.

వెల ౧-౦-౦

9. బాలగోపాలవిలాసము :- ఒడ్డియకవి ప్రణీతము. ఇందు నీలాసుందరీ పరిణయము పద్య రూపముగ నీప్రాచీనకవి రచించెను.

వెల ౧-౦-౦

10. తత్వసంగ్రహ రామాయణము :-(బాలకాండ ప్రథమభాగము) అకుండి వేంకటకవి ప్రణీతము. రామాయణమునందలి తత్వార్థ మిందు విశదీకరింపబడినది.

వెల ౧-౦-౦

11. తత్వసంగ్రహరామాయణము:-(బాలకాండ ద్వితీయభాగము) అకుండి వేంకట కవి.

వెల ౧-౦-౦

అధ్యక్షులు,
ఆంధ్ర విజ్ఞానసమితి,
విజయనగరము.